# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి సారస్వత మాస పత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine*

*from The Telugu Fine Arts Society, Inc.*




పాఠకసభ్యులకు క్రిస్మస్ నూతన సంవత్సర శుభాకాంక్షలతో...

-తెలుగు కళా సమితి కార్యవర్గం, తెలుగు జ్యోతి సంపాదకవర్గం

**With Best Wishes For Christmas & New Year....**

-TFAS Board of Trustees, Telugu Jyothi Editorial Board

[redacted]




PAID
Permit 55
Somerset NJ

[redacted]

DECEMBER 1992

Address Correction Requested

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07507

**Phone: (201) 423-4444**
**Fax: (201) 423-4459**

AUTHORIZED AGENT FOR AIR INDIA
DELTA, LUFTHANSA & SINGAPORE AIRLINES

FRIENDLY & COURTEOUS SERVICE

FULLY COMPUTERIZED

WE SPEAK TELUGU, HINDI, KANNADA & URDU

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL

TICKETS SENT BY FEDERAL EXPRESS FOR NEXT DAY DELIVERY

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call
**Satyam Srikonda CTC**
**Shanthi Srikonda CTC**

Hours
Mon, Thurs, Fridays: 10 am - 7 pm
Tue, Wednesdays: 10 am - 6 pm
Saturday: 10 am - 2 pm

PLEASE CALL (201) 423-4444 ANY TIME FOR EMERGENCIES

AMERICAN EXPRESS **Travel Agency** Representative

Member ASTA American Society of Travel Agents

# ◇విశ్వామిత్రుడు

ఆయన బ్రహ్మ మానసపుత్రుడు.

రాజర్షి అంటారు. క్షేత్ర ధర్మాన్ని ఎరిగిన దిట్ట.

కృశాశ్వుని వద్ద అస్త్రవిద్య నేర్చుకున్నాడు. రామలక్ష్మణులకు విద్యాదానం చేశాడు.

సిద్ధాశ్రమం ఈయనిది.

కుశిక వంశం - కుశనాభుని కుమారుడు గాధి. ఈయన కుమారుడు విశ్వామిత్రుడు. రారాజుగా వేల సంవత్సరాలు ఈ భూమి ఏలాడు.

రాజుగా ససైన్యంగా వేటకెళ్ళి, వశిష్ఠాశ్రమ ప్రాంతం చేరి అకాలంలో ముని పంచభక్ష్య పరమాన్నాలతో ఆతిథ్యం ఇస్తే ఆరగించి ఆశ్చర్యపోయి, అకాలంలో ఇందరికి ఆతిథ్యం ఇలా ఇవ్వడం ఎలా సాధ్యపడిందని ఆలోచించి, కామధేనువుందని తెల్సుకున్నాడు.

కామధేనువు రాజుల దగ్గర ఎక్కువ ఉపయోగపడుతుందని భావించి వశిష్ఠులవార్ని అడిగాడు.

కామధేనువు ఇవ్వడానికి నిరాకరించాడు.

బలవంతంగా తీసుకెళ్ళే ప్రయత్నం చేశాడు.

కామధేనువు మంచి దేవతా సేన పుట్టుకొచ్చి, రాజ సైన్యాన్నంతటినీ బూడిద చేసింది.

వశిష్ఠుని గెలిచేందుకు క్షాత్రం పనికి రాదని గ్రహించి శంకరుని గూర్చి తపస్సు చేశాడు. శంకరుడు ప్రత్యక్షమయ్యాడు. ఆయన మంచి 'నారాయణాస్త్రం, బ్రహ్మాస్త్రం, పాశుపతం, కాలదండం లాంటి మహాస్త్రాలను పొందాడు.

తిరిగి వచ్చి కామధేనువు కోసం వశిష్ఠులవారితో తలపడ్డాడు.

వశిష్ఠులవారు తన దగ్గరున్న బ్రహ్మదండంతో బ్రహ్మాస్త్రాన్ని సైతం గ్రసించాడు (మింగడం).

ఈ పరాభవాన్నుంచి బయటపడడమెలాగని తలపోసి బ్రహ్మఋషి కావాలనుకొని భూమి వాళ్ళు దిక్కులా వాళ్ళు వేల సంవత్సరాలు బ్రహ్మను గూర్చి కఠోర తపస్సు చేశాడు. మొదటి వెయ్యి సంవత్సరాల తపస్సు మేనకవలన — అంటే కామాన్ని జయించలేకపోవడంమూలాన ధారపోశాడు. మరో వెయ్యి సంవత్సరాల తపస్సు రంభను పాషాణం కమ్మని శపించడంతో క్రోధాన్ని జయించలేక ధారపోశాడు. ఇంకో వెయ్యి సంవత్సరాల తపస్సు వశిష్ఠుని శాపం వలన త్రిశంకుడు కడజాతివాడుగా మిగిలిపోతే, అతన్ని స్వర్గానికి పంపే ప్రయత్నంలో విఫలుడై త్రిశంకు స్వర్గాన్ని నిర్మించి — ధారపోశాడు. తన మేనల్లుడు శునశ్శేపుని - అంబరీషుని కోసం కాళికకు బలి కాకుండా కాపాడడం కోసం మరో వెయ్యి సంవత్సరాల తపస్సు ధార పోశాడు.

ఇన్ని ఆటంకాలొచ్చినా బ్రహ్మర్షి కావాలనే కోరిక పోక-

తిరిగి కఠోర తపస్సు చేసి బ్రహ్మ సాక్షాత్కారం పొందగలిగాడు.

వశిష్ఠుని దర్శించి ఆయనచే 'బ్రహ్మర్షి' అని పిలిపించుకోగలిగాడు.

విశ్వామిత్రుడు తమస్సుకు ప్రధానుడైనా, కళ్యాణప్రదుడు.

హరిశ్చంద్ర మహారాజును — సత్యవ్రతుడని ముల్లోకాలకు చాటిందాతడే. అహల్య శాప విమోచనం, సీతారామ కళ్యాణం - ఈయన సమక్షంలోనే జరిగాయి.

— చావా శివకోటి




పశ్చిమ జర్మనీలో తయారైన ఒక వెంట్రుక వాసి పరికరాన్ని అభిప్రాయం నిమిత్తం అన్ని దేశాలకు పంపించి, ఎవరికి తోచినది వారిని రాయమన్నారట. బ్రిటిషర్లు దానికి ఒక నట్టు తయారు చేశారు. అమెరికనులు దానికి ఒక బాక్సు తయారుచేశారు. ఫ్రెంచివారు దాని సౌందర్యం అభివర్ణించారు. జపాన్‌వారు 'మేడ్ ఇన్ జపాన్' అని అలాంటిదే చేసి పంపారట.

ఓ మంత్రిగారు వేదికమీద ఈవిధంగా ఉపన్యసిస్తున్నారు:
'నేడు దేశంలో నిరుద్యోగుల సంఖ్య ఎక్కువగా ఉన్నందువలన, ఆ నిరుద్యోగులందరికీ ఉద్యోగాలు వచ్చేంతవరకు, దేశంలోని అన్ని విద్యాసంస్థలని మూసి వేస్తున్నామని చెప్పడానికి సంతోషిస్తున్నాను.



# తెలుగు జ్యోతి

*************************
సంపుటి: 9 డిసెంబరు 1992 సంచిక: 12
*************************

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
P. O. Box 11104, New Brunswick, NJ 08906.

తెలుగు కళా సమితి



**Board of Trustees 1992 & 1993**

*President*
Dr. Murty P. Bhavaraju
1061 Vail Road
Parsippany, NJ 07054
P: (201) 334-4586
F: (201) 334-9086

*Vice President*
Mrs. Nirmala Kocherlakota
(908) 805-0674

*Secretary*
Dr. K. V. Rao
47-07, Burling St
Flushing, NY 11355
(718) 886-4647

*Treasurer*
Mr. Satyam Srikonda
(201) 423-4444

**Committees**

*Annual Events*
Dr. Sanyasiraju Kalidindi
(908) 985-0577

*Membership Services*
Mr. Venkata N. Meka
(201) 947-0910

*Special Programs*
Dr. K. Srinivasa Rao
(212) 792-6210

*Community Affairs*
Mr. Mahesh Ammanamanchi
(718) 461-5113

*Youth Activities*
Mrs. Kalpana Chamarti
(201) 473-0798

**Editor, Telugu Jyothi**
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
P: (908) 463-0876
F: (908) 463-1221


ఊరేగింపు
(మొగలాయీల చిత్రం)
చిత్రకారుడు:
అనామధేయం

## మామాట

ఈమధ్య మనం చిన్నపిల్లలనుకుంటున్న వాళ్ళంతా పెద్దవాళ్ళై, ఉద్యోగస్థులై గృహస్థాశ్రమం స్వీకరించడానికి తయారవుతున్నారు. దాంతో మరికొన్ని సమస్యలు తలలెత్తుతున్నాయి. మనం మనతో తీసుకొనివచ్చిన పద్ధతులను (కొన్ని వందల యేళ్ళుగా కాచి వడపోసి యుగాలుగా నిలిచినవి) అనుసరించాలా లేక మనకు తెలియని సంస్కృతిననుకరించాలా అనే సందిగ్ధంలో పడుతున్నాం. ఏ పద్ధతైనా సంసారం సుఖప్రదం కావాలనే కదా మనం కోరుకునేది. అయితే ఎవ్వరి ప్రమేయం లేకుండా తమ ఇష్టానుసారం పెళ్ళిళ్ళు చేసుకుంటే, అవతలివారు ఎటువంటి వాళ్ళైనదీ, వాళ్ళభిప్రాయాలు ఎటువంటివో ఆ పెళ్ళయినవారికిరువరికీ తప్ప ఇంకెవరికీ తెలియదు. ముందుగా ఎన్నో సంవత్సరాలు కలిసి జీవించినా, ఎన్నో రకాలుగా మాట్లాడుకున్నా ఆ ఉత్సాహంలో ఆ యిద్దరూ అన్నీ నిజాలే చెప్పుకుంటారని నమ్మకమేమిటి? బేధాభిప్రాయాలు వచ్చినప్పుడు, అవి ఎందుకు వచ్చినవో మనకు తెలియకపోతే సలహా ఏ విధంగా చెప్పి ఆ సంసారం సరిదిద్దగలం? అందుకే విడాకులు ఎక్కువవుతున్నాయి. అదే అందరకూ తెలిసిన వారిలో జంట కుదిరిస్తే ఒకరు కాకపోయినా ఇంకొకరు ఆ జంట తెలిసినవాళ్ళు బేధాభిప్రాయాలను సరిదిద్దగలరనే ఆశ ఉంటుంది. అయితే, పెద్దలు కుదిరించిన వివాహాలలో, తలిదండ్రులు తమ అంతస్థుకు తగినవారినే ఎన్నుకుని తమ స్థాయీ, హోదా తమ పిల్లలకు వెంటనే కలిగిస్తే, తాము పెద్దవాళ్ళయినప్పుడు తమ పిల్లలు తమను సంరక్షిస్తారనే స్వార్థంతో కట్నకానుకలకూ, వేడుకలకూ ప్రాముఖ్యం యిచ్చే సంఘటనలు ఎదురవుతున్నాయి. ఈ విషయాలను ముఖ్యంగా ఆడపిల్లల పెళ్ళి చేస్తున్నప్పుడు ఎదురవుతున్నాయి. అవి యిక్కడి ఆడపిల్లలకు సహించక యితర జాతులవారిని వివాహం చేసుకుంటున్నారు. మగపిల్లలు యిక్కడ పెరిగినా, డబ్బు, హోదాలిచ్చే నకిలీ పరపతికి లొంగివారు కూడా ఈ కట్నకానుకలమీద మోజు ఏర్పరచుకొంటున్నారు. అదేగాక, ఆడపిల్లలుగలవాళ్ళు కూడా వీటికి దోహదం కలిగిస్తున్నారు. వివాహప్రకటనలలో కూడా హోదాకే స్థానం యిస్తున్నారు. అప్పుడే కాలేజీ చదువు ముగించిన యువకులు చాలడంలేదు. బాగా సెటిల్ అయిన ఇంజనీరో, డాక్టరో, లాయరో కావాలనే ప్రకటనలను చూస్తున్నాం. తాము ఈ దేశానికి వచ్చినప్పుడు తమ భార్యలు తాము పడ్డ కష్టాలలో పాలుపంచుకుని, కోరికలను అదుపులోపెట్టకోకుండా ఉండివుంటే తాము ఈ స్థితికి వచ్చివుండగలిగేవారా అని కొంచెం ఆలోచించుకోగలిగితే పిల్లల పెళ్ళివిషయాలు ఒకరీతికి రాగలవు. మీరేమంటారు??

ఇట్లు,
తమ నేస్తం,
కిడాంబి రఘునాథ్

## విషయ సూచిక


1. విశ్వామిత్రుడు.... కథ...చావా శివకోటి....................3
2. మామాట ....................4
3. From the President ....................5
4. పుస్తక సమీక్ష......విజయలక్ష్మి ....................5
5. Question of the Month....K.V.Rao ....................7
6. Forces ..... Poem.... U. Gopala Rao ....................7
7. TFAS Honorees ....................9
8. బావగారు...కథ...తుల్లి రాజగోపాల్ ....................9
9. బంద్...కవిత...ధనికొండ వెంకటేశ్వరి ....................9
10. TFAS Membership List ....................11,12
11. హైదరాబాదు లేఖ......ముదిగొండ శివప్రసాద్ ....................13
12. మమకారం–మరోజన్మ....కథ....సుదర్శన్ రాజ్ ......15,17,19
13. WTC News....................20,21
14. ఇల్లాలి ముచ్చట్లు....పురాణం సీత... ....................23
15. అమెరికాలో మన పిల్లల పెళ్ళిళ్ళు...శ్రీనివాస్..........24,25
16. ప్రగతి – గతి...గేయం.....శ్రీనివాసరావ్ కలశపూడి.......27
17. నళినీ కళ్యాణమంటపం...గేయం...పి.వి.జి....................27
18. చిత్రమోయీ నేస్తమా!....గేయం...కేతరాజు సరోజినీదేవి.....27
19. ప్రాచీన కవితావైభవం....ముదిగొండ శివప్రసాద్ ...........27
20. పెసిమిస్ట్....కథ...పిప్పళ్ళ సూర్యప్రకాశరావు.........29,30,31
21. Heating up.....V. Vemuri....................31
22. ధనుర్మాసవ్రతం....తటవర్తి రాజగోపబాలం....................31
23. పెళ్ళిఫోటోలు...కథ...సీయస్సీ మురళి... ..............32,33
24. దయను చూపవేరా!...పాట....మంత్రవాది శ్రీరామమూర్తి...35
25. Matrimonials ....................37
26. నారాయణుడి కోరిక...ప్రషాడార్కె ....................39
27. కొన్ని చిట్కాలు...శ్రీలక్ష్మి ....................39



EDITORIAL COMMITEE: Dr. Kidambi Raghunath, Dr. Murty P. Bhavaraju, Mr. Rama K. Chalikonda, Dr. K.V. R. Chary, Mr. Venkaiah Dama, Dr. Ben Gupta, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K. V. Rao, Mr. Srinivasa Rao, Dr. P. Venugopala Rao, Mr. Mahesh Saladi, Mr. Laxminarayana Tangirala.

We acknowledge with thanks Mr. Thotakura Raghu, Editor and the Management of Andhra Jyothi weekly and Mr. K.V. Govinda Rao, Editor of Wisdom Magazine for permitting us to publish articles from their magazines.........
TFAS & TJ Committees.

## పుస్తక సమీక్ష:

## సరిక్రొత్తనవల: నన్ను వెళ్ళిపోనీరా

రచన: రామలక్ష్మి, Madras, India

నాలుగైదేళ్ళక్రిందట కె. రామలక్ష్మి మొదటిసారి అమెరికా వచ్చినపుడు నార్త్‌యీస్ట్‌లో నాలుగు వూళ్ళూ చూసారు. చాలామంది తెలుగువాళ్ళను కలుసుకున్నారు. సభల్లో ప్రసంగించారు. తిరిగి మద్రాసు వెళ్ళాక ఆమె వ్రాసిన నవల 'నన్ను వెళ్ళిపోనీరా!'.

కొన్ని దశాబ్దాల క్రిందటే రామలక్ష్మి నవలలు, కథలూ వివిధ పత్రికల్లో వస్తూవుండేవి. గృహలక్ష్మి స్వర్ణకంకణాన్ని అందుకున్న కొద్దిమంది తెలుగు రచయిత్రులలో రామలక్ష్మి ఒకరు. సాధారణ నవలలకన్నా విభిన్నమైనది – 'నన్ను వెళ్ళిపోనీరా'! ప్రాయంలోవున్నవారి అందచందాలు, వారి ప్రణయ–పారవశ్యాల ప్రసక్తి లేకుండా వ్రాసిన నవల యిది. కథ చిన్నది. జీవితానికి దగ్గరైనది. కాని, నవల ఎన్నో ఆలోచనలతో, ఇంకెన్నో స్పందనలతో, మరెన్నో సందేశాలతో నిండింది. కరుణావేశపు పొంగులు, ప్రవాహాలు, కథ పొడుగునా కనపడతాయి. వివిధరంగాల్లో రచయిత్రికున్న అనుభవం నవలలో ప్రతిబింబిస్తుంది.

రామలక్ష్మి వృత్తిరీత్యా జర్నలిస్టు. అమెరికా పర్యటనలో తాను చూసిన ప్రదేశాల వర్ణనలో, వాటి సోయగాలేగాక, వాటి పుట్టుపూర్వోత్తరాలు, ప్రస్తుత పరిస్థితులు కళ్ళకు కట్టినట్లు చిత్రించారు. తన రచనలద్వారా, జవాబులద్వారా వ్యక్తి స్వాతంత్ర్యాన్ని, స్త్రీ శక్తిని ప్రోత్సహించిన రామలక్ష్మి, ఈ నవలలో సుందరమ్మ పాత్రద్వారా ఎంతో కనువిప్పు కలిగించారు. తమతమ నెలవులు తప్పినపుడు స్వతంత్రం ఎలా దెబ్బతింటుందో సూచిం–చారు. చాలినంత చదులులేకపోతే, స్వాభిమానంగల స్త్రీలు కూడా అబలలుగా మిగిలిపోయే పరిస్థితిని హెచ్చరించారు. పూర్వం చదువు దేశకాలపరిస్థితులకు సరిపోతేచాలు. కాని, ప్రపంచం చిన్నదైపోయిన ప్రస్తుతంలో, జగత్కాల పరిస్థితులకు అనువైన చదువు అందరికీ – జాతి, లింగ, వయోబేధాల్లేకుండా – అందరికీ కనీసావశ్యకతగా సూచించారు.

ఊళ్ళో అందరి మంచిచెడ్డలు విచారించి సలహాలిచ్చే శాస్త్రిగారికి తను పోయాక భార్య ఎట్లా బ్రతుకుతుందోనన్న భయంకలిగింది. ఆస్థి భార్యపేర వ్రాసారు. ఆస్థిపాస్తుల బాధ్యతలు బావమరది గణపతికి అప్పజెప్పారు. అంతేగాని, భార్యకు వ్యవహారాలు చక్కదిద్దుకునే మెళకువలుగానీ, పత్రాలు చదువుకుని అర్థంచేసుకోగల చదువుగాని నేర్పలేదు. ఈ కథ తండ్రులకూ, భర్తలకూ పెద్దగుణపాఠం.

బావగారు పోయిన ఏడాది తిరక్కుండా బావమరది పోయాడు. తమ్ముడు పోయాడని తెలిసి, కబురు తనకు చెప్పకుండా మోసగించిన కొడుకునూ, కోడలునూ వదిలి స్వగ్రామానికి తిరిగి వెళ్ళిన సుందరమ్మకు, జ్ఞాప–కాల పుట్టగా మిగిలిన స్వజనంలేని స్వగృహం, ప్రాణం పెట్టే పనిమనిషి నూకాలూ, పంటకాలువా, పైరుగాలి ఓదార్పునివ్వచ్చు. ఆధునిక సౌకర్యాలు బ్రతుకుని సుఖప్రదం చేస్తాయి. అటువంటి సుఖమే కావాలనుకుంటే, సుందరమ్మ న్యూయార్కులోనే వుండిపోయేది. స్వాభిమానం గాయపడితే మనసుకు చావుదెబ్బ తగులుతుంది. జీవచ్ఛవంగా బ్రతుకడం జీవితంకాదు. అందుకే సుందరమ్మ నన్ను వెళ్ళిపోనీరా! అన్నది.

అమెరికాలో వుంటున్న రవీ, రాణి ఎందుకు మారిపోయారో, మిసెస్ మూర్తి ఎందుకు మారలేదో, పఠితుల ఆలోచనకు వదిలిపెడ్తాను.

శ్రీమతి రామలక్ష్మి మా పాతికేళ్ళ స్నేహానికి గుర్తుగా యీ నవలను నాకు అంకితం యివ్వడం నా అదృష్టం. ఈ అమెరికా జీవితంలో వ్యవధి విరామం చాలక ఎప్పుడో రచనావ్యాసంగాన్నించి రిటైరయిన నన్ను యింకా రచయి–త్రిగా గుర్తించడం, నామీద రామలక్ష్మికున్న వాత్సల్యమేగానీ, నా అర్హతలు కావు. అందుకోబోతున్నపుడు ఎంత సంతోషించానో, అందుకున్నాక కూడా అంత సంతోషమూ మిగిలింది నాకు. నాకు గుడ్లవల్లేరంటే చాలా యిష్టం. ఈ నవలలో కథ గుడ్లవల్లేరులో మొదలై, అక్కడే ముగుస్తుంది. చిన్నప్పుడు మా మామయ్యగారు – అడుసుమిల్లి సుబ్బారావుగారింటికి వెళ్ళేదాన్ని సెలవుల్లో. వారి మేడ కాలువకెదురుగా వుండేది. మేడక్రింద రైసుమిల్లు, పైన నివాసం. కిటికీలోంచి కాలువలోని పడవల్ని, యీదుకుంటూ ఆడుకునే పిల్లల్ని చూస్తూ గంటలు గడిపేదాన్ని. మామయ్యపోయాక మేడ అమ్మేసి మావాళ్ళు హైదరాబాదు వెళ్ళారు. రామలక్ష్మి దగ్గర యీ నవలనందు–కున్నరోజు, నాకు పోయిన సామ్రాజ్యం తిరిగి లభించినట్లయింది. రచయిత్రి రామలక్ష్మికిదే నా స్నేహాంజలులు.

–విజయలక్ష్మి Rapid City, SD

(శ్రీమతి విజయలక్ష్మి రామకృష్ణన్ (nee' ఉన్నవ విజయలక్ష్మి) గారు పేరెన్నకగన్న తెలుగు రచయిత్రులలో ఒకరు. మన తె.క.స. యావజ్జీవస–భ్యురాలు. తెకస ఆమెకు అభినందనలను తెలుపుతున్నది.)

**FROM THE PRESIDENT.....** December 1, 1992

Dear Members/Guests:

Thanks to P. Venugopala Rao, our member from Atlanta for suggesting and contributing to the special Telugu Jyothi issue to remember Sri Gurajada Apparao, the Telugu writer, poet and social reformer who was active 100 years ago. I hope all of you had a chance to read the articles and exchanged with friends and family some thoughts on the way it was 100 years back.

It appears 1992 ended too fast, and half of the term of the current Board of Trustees is over. Our cultural activities have been very successful, but we are still unable to define and develop appropriate youth and community activities. We made some attempts, but did not receive adequate member response and feedback. We could happily give up saying there are no issues to be resolved, but that would be burying our heads in the sand. Obviously we are a society which is afraid to talk about the issues at meetings or discuss them in magazines. Any of your thoughts on this subject are welcome. You may send articles discussing our youth and community issues to Telugu Jyothi (the article could be anonymous if you wish).

New members are joining TFAS every month, but some old members are not renewing their membership. Last month, I used the powerful DELETE key on my computer and eliminated a long list of names as they did not renew membership after a few reminders (spending two dollars an issue, we cannot afford to continue sending Telugu Jyothi too long without renewal). If some of your friends complain to you that they suddenly stopped receiving Telugu Jyothi, you know the answer. Please inform them that they simply have to send a check to me, and I will be glad to include them back in the membership list. We are including in this issue the names of TFAS members. Not all members agreed to publish their addresses and telephone numbers, so we thought publishing their names is the best we can do. If you find any mistakes, do not hesitate to call me or send me a note with the correction.

On behalf of TFAS Trustees, I wish you and yours merry christmas and a happy new year.

**Murty P. Bhavaraju**
**President-TFAS**

**Independent Travel Services**

Prabha Maruvada

1111 Independence Court
West Lawn, PA 19609
(215) 670-2668
Fax No: (215) 670-9115

**BURGDORFF**
**REALTORS**

**TRIVENI GURIKAR, CRS, GRI**
SALES ASSOCIATE
NJAR MILLION DOLLAR SALES CLUB 1990
EVENINGS: (201) 335-0118

176 ROUTE 46 ■ DENVILLE, NJ 07834
(201) 625-9300 Fax: (201) 625-8255

**Rajeshwer Rao Kokkirala D.D.S.,**

Cosmetic & General Dentistry

1418 Wythe Place
Bronx, NY 10452

(Near Grand Conc. & 171th Street)

**Tel: (212) 681-8901**
**Tel: Eve: (914) 268-4920**

## రచనకు మీ చందా పంపించారా?




వివరాలకు:
మురళి చందూరి
191 Fairfield Dr.
Claremont, CA 91711
(714) 625-5810

విడిప్రతి: 5 డాలర్లు సం చందా: 50 డాలర్లు

More people count on
Metropolitan in more ways,

Life* - Health*- Disability* - IRA's
Home - Auto - Umbrella - Annuities
Retirement & Tax deferred Investments
Mortgage protection - Education
Survivorship (Estate tax saver)
*** Group plans also available**

For professional and dependable services
call today

**Chetan Wattamwar**
Off: (516) 775-8444 ext 33
(718) 347-0110 ext 33
Beeper: (718) 670-9273

GET MET. IT PAYS.
Metropolitan Life
AFFILIATED COMPANIES
Metropolitan Life Insurance Co. New York, NY
Metropolitan property & Casuality Co., Warwick, RI.

TELUGU CULTURAL CENTER
(A Tax-Exempt and Non-Profit Organization)

PRESENTS

# SANKRANTI సంక్రాంతి

**On Saturday, January 9, 1993**

**3:00 - 3:30 P.M. Registration**
**3:30 - 5:30 P.M. Cultural Program**
**5:30 - 6:30 P.M. Dinner**

**At Conackamack Middle School, Piscataway, New Jersey**

**Program Highlights and Directions will be mailed soon**

**SPECIAL NOTE FOR ARTISTS**

**Limited Opportunities Exist For Local Talent**
**Interested Artists, Please Call (908) 463-8832**
**For Further Information**

*Answer to November 1992 Question of the Month*

*Q: Who invented the ordinary paper clip?*

*A: Johan Vaaler, a teacher from Aurskog, Norway (1899).*

*December 1992 Question of the Month:* *K.V. Rao*

*Q: What is the least destructible part of your body?*

*(Answer in the next month's issue.)*

Forces

Electric, Magnetic and Gravitational
Forces are all alike
Inverse square law
Do they all obey

Like charges repel
Unlike charges attract
Like poles repel
Unlike poles attract

Why aren't there
Like masses to repel
and Unlike masses to attract
That I would like to know
From someone who might know.

--- Dr. U. Gopala Rao
Baltimore, MD.

DUE TO UNFORESEEN CIRCUMSTANCES WE COULD NOT PUBLISH THE 20 QUESTIONS OF THE MONTH FOR DECEMBER, 1992. WE SINCERELY APOLOGIZE FOR THIS INCOVENIENCE AND WE WILL CERTAINLY RESUME IT NEXT MONTH.

క్షమాపణతో చిన్న సవరణ

గత నవంబరునెల తెలుగుజ్యోతిలో కెనడాలో జరిగిన తెలుగుసభల గూర్చి వ్రాస్తూ వచ్చినవారందరికీ ఆహ్లాదం కలిగించిన, న్యూజెర్సీ తెలుగువారు సమర్పించిన స్వర–లహరి కార్యక్రమమును గూర్చి ప్రస్తావించనందుకు క్షంతవ్యులం. అనాలోచితంగా దొర్లిన తప్పు అది. అందులో పాల్గొన్న, కేవిఆర్ చారి, శ్రీదేవి చారి, లక్ష్మి–నారాయణ తంగిరాల, రామ్ పెమ్మరాజు, రామభాస్కర్ నౌడూరి, లక్ష్మణ విష్ణుభొట్ల, శ్రీమత్ చక్రధర్, సుధా చక్రధర్, అనంద్ చింతలపాటి, కృష్ణవేణి చింతలపాటి గారలనభినందిస్తూ, మా పొరపాటుకు క్షమాపణలను కోరుతున్నాము.

–––ఒక తెలుగుప్రాణి

# The Fastest Way For Your Savings To Grow...

# STATE BANK OF INDIA

## Earn highest interest

We pay the highest interest rates allowed by law on money deposited in India. No bank can pay higher rates on Foreign Currency Non-Resident (FCNR) or Non-Resident External (NRE Rupee) accounts.

## Multi-Currency option

FCNR deposits are available in a choice of 4 currencies - US Dollars, British Pounds, Deutsche Marks and Japanese Yen.

## Foreign Currency (Ordinary Non-Repatriable) Deposit Scheme

5-year dollar denominated FCNR deposits repayable in non-repatriable rupees are available with attractive features such as high interest rate and the facility of gifting.

## Fast, efficient service

You are a valued customer at SBI, not an account number on a computer screen. Our employees give you fast, efficient service with up-to-date account information. Deposit your money in India and get personal banking service with all the benefits of modern banking technology. Our computerized services are spreading in India to continually improve our services for you.

## It's easy to bank with SBI

Open and operate your accounts by mail. Or call us toll free to get current interest and exchange rates, account application forms or for information about your personal banking needs.

## Branches where you need them

When you bank with India, it is not good enough to have branches only in Calcutta, Bombay, Delhi and Madras. Your choice is not restricted to these 4 centers. You can choose from a wide choice of branches where you can open accounts.

## You can benefit by banking with SBI

* No income, wealth or gift tax in India
* Low minimum balances; Low service charges for various services
* FCNR and NRE deposits are fully repatriable in dollars

CALL TOLL-FREE 1-800-227-4309
(for deposit schemes)

**STATE BANK OF INDIA** where your money grows fast

**NEW YORK:** 460 PARK AVE. (57th St.) New York, NY 10022
1-800-227-4309/1-212-735-9600
42-08 Main Street, Flushing, NY 11355 - 1-718-445-3900
**CHICAGO:** 19 South LaSalle Street, Suite 200, Chicago, IL 60603 • 1-800-621-1299/1-312-621-1200
**WASHINGTON:** 2001 Pennsylvania Avenue, Suite 625, Washington DC 20006 • 1-202-223-5579
**(CALIFORNIA SUBSIDIARY)**
**LOS ANGELES:** 707 Wilshire Blvd., 19th Floor, Suite 1995, Los Angeles, CA 90017 • 1-213-623-7250
**ARTESIA:** 17127 Pioneer Boulevard, Suite A, Artesia, CA 90701 • 1-213-865-5009

## TFAS Honorees on Deepavali Program, 10/25/92

### Yerraguntla Raghunatha Rao

Born in Barampuram, Ganjam Dt. - Ch.Engr. at BHU,MS & PE in NY worked in Rourkela steel plant till 1971, migrated to US - worked as Environmental Engineer for the City of New York.

His hobbies included writing stories, acting in plays. In 1954 won first prize for "Ooru Nidra Poyindi", 17 stories published till 1969. Published in Andhra Patrika, Andhra Prabha, Jyothi magazines. Won many laurels. "Rachana" editor Yerramsetti Saayi complimented Rao as a "Writer to the writers". Rachakonda included Rao amongst the top 10 writers of the decade. Acted & Directed, "Panjaram, Virajaji, Keerthiseshulu, Nijam, Donga Veeradu, Kanyasulkam, Idemiti etc. Won best director, best actor awards by Madras Film Critics Association, Nellore Film Journalists Association, Kharagpur Pravaasandhra Nataka Kalaa, Hyderabad Andhra Nataka Kalaa and Vijayanagaram Raghava Kalaa Parishaths". Has been TFAS life member participating in several activities along with his family.

### Appajosyula Sathyanarayana

Born in Bapatla, BS, MS & Ph.D., in Computer Sciences - Worked in ECIL, ITI in India. Migrated to US in 1979 and is currently Professor of Computer Science, Stevens Institue of Technology.

Dr. Satyanarayana is an internationally renowned scholar and researcher in network reliability. He has produced several highly significant works in network reliability adn published over 40 research papers in reputed journals. Participated as keynote speaker, invited speaker adn chairperson of numerous professional conferences. He served as a Guest Editor and Associate Editor for a number of technical journals.

He acted in several Telugu social dramas since the age of 16. He was active in CA about 10 years ago and now in NJ. So far he acted/directed aobut 30 plays. Being a life member of TFAS, he participated in many functions along with his family members. The drama equipment TFAS is using is designed, built and donated by him.

## బంద్

రాజకీయపిల్లికి చెలగాటం
బడుగు ఒక్క ప్రాణికి ప్రాణసంకటం
కడుపునిండిన మేళం అది
మొగుడు ఆకలి ఎరుగని ఆలి
ఆరోజూ రోజూలా మామూలు రోజై
కదలి కరగిపోయి తరిగిన ఆవిరి.
రెక్కాడితేగానీ డొక్కనిండని ప్రాణికి
కాలేకడుపులకి ఇది మండే బూడిద మరి.
కడప్రాణాలు అరచేత నిలిపిన ఆలికి
'బంద్ పండుగ' దినదినగండం మరి.

—ధనికొండ వెంకటేశ్వరి
*Hyderabad, AP*

## గీతాసారము

ఏమి జరిగిందో, అది బాగా జరిగింది.
ఏమి జరుగుతోందో, అది బాగా జరుగుతోంది.
ఏమి జరగబోతోందో, అది కూడా బాగానే జరగబోతోంది.
నీది ఏమి పోయింది, ఎందుకు నీవు ఏడుస్తున్నావు ?
నీవు ఏమి తెచ్చావని,
అది పోయిందని బాధ పడుతున్నావు ?
నీవు ఏమి సృష్టించావని
అది నష్ట పోయిందనడానికి ?
నీవు ఏమి తీసుకున్నావో, ఇక్కడ నుంచే తీసుకున్నావు.
నీవు ఏమి యిచ్చావో, ఇక్కడనే యిచ్చావు.
ఈవేళ ఏది నీదో,
అది నిన్న ఎవరిదో మరెవరిదో.
ఎల్లుండి ఎవరిదో మరెవరిదో అయిపోతుంది.
పరివర్తన సంసారం యొక్క నియమం.

సేకరణ: భూపాలం సురేంద్రనాథ గుప్త
Dallas, TX

## బావగారు

"అక్కా, అక్కా ఆయనెవరే?" అడిగింది చిట్టి. "బావగారమ్మ" చెప్పింది చింతామణి. "మరి నిన్న మనింటికి వచ్చిన ఇంకో అతన్ని బావగారని చెప్పావు గదా!" మళ్లీ అడిగింది ఆరేళ్ళ చిట్టి. ఆ మాట విన్న చింతామణికి కొంచెంసేపు ఏం చెప్పాలో తోచలేదు. తరువాత తేరుకుని "అవునమ్మా! ఆయనా బావగారే, ఈయనా బావగారే. మనింటికొచ్చిన అందరూ నీకు బావగార్లే! వెళ్లి ఆడుకో" చెప్పింది చింతామణి.

చిట్టి ఆడుకోడానికి తన ఫ్రెండ్ సీత ఇంటికెళ్ళే సరికి, సీత ఇంట్లో ఎవరితోనో మాట్లాడుతుంది. "సీతా ఎవరే ఆయన?" అడిగింది చిట్టి. "మా బావగారు" చెప్పింది సీత. "ఓహో మీ అక్క వాళ్ళాయనా! మీ అక్క గురించి ఈ బావగారేనా, ఇంకెవరైనా బావగార్లొస్తారా?" చిట్టి. "నాకు ఒక్కర్తే అక్క. ఒకే బావగారు. ఏం అలా అడుగుతున్నావేంటి?" సీత.

"ఓస్ ఇంతేనా! నాకూ ఒక్కర్తే అక్క. కాని చాలామంది బావగార్లున్నారోచ్. రోజూ మా ఇంటికి వస్తూ వుంటారు తెలుసా? అబ్బ మీ బావగారు చాలా అందంగా వున్నారే! సీతా నేను కూడా మీ బావగార్ని బావగారూ అని పిలుస్తానే" చిట్టి. "అబ్బా ఆశ. మా బావగార్ని నువ్వలా పిలవడానికి నేనొప్పుకోను బాబూ. నీకేమమ్మ చాలా మంది బావగార్లున్నారు. నాకున్నది ఈ బావగారొక్కరే. అందుచేత నువ్వలా పిలవడానికి వీల్లేదు" చెప్పింది సీత. చిట్టి నిరాశగా ఇంటికెళ్ళిపోయింది. తరువాత సీత ఇంట్లో కెళ్లి తన అక్క నడిగింది. "అక్కా ఈ బావగారొక్కరేనా మన బావగారూ?" అని. "అవును, ఏం?" అడిగింది సీత అక్క. "మరి చిట్టి వాళ్లక్క గురించి చాలా మంది బావగార్లు వస్తారట గదా! నీ గురించి అలాగే ఎక్కువ మంది బావగార్లు వస్తే ఎంత బావుణ్ణో" అంది సీత కళ్ళు గుండ్రంగా తిప్పుతూ. ఆ మాటల అర్థం గ్రహించిన సీత అక్క కోపంతో సీత రెండు చెంపలూ వాయించి ఈ సారిగాని ఆ చిట్టితో మాట్లాడావంటే వాత పెడతానని హెచ్చరించింది.

తరువాత రోజు చిట్టి హుషారుగా సీత దగ్గరికి వచ్చి "సీతా, సీతా మీ బావగారు నాక్కూడా బావగారే తెలుసా?" అంది. చిట్టితో మాట్లాడకూడదనుకున్న దల్లా ఆ మాట వినేసరికి ఆశ్చర్యంగా "ఎలా?!" అనడిగేసింది సీత. "నిన్న మీ బావగారు మా ఇంటి కొచ్చినప్పుడు మా అక్క చెప్పింది నాకూ బావగారవు తారని" చెప్పి తుర్రుమని ఇంటికి పారిపోయింది చిట్టి. ఈ సంగతి అక్కతో చెప్పడానికి తనింట్లోకి పరిగెట్టింది సీత.

—తుర్లి రాజగోపాల్

### FUTURE TFAS PROGRAMS

Feb. 7, 1993 - Winter Festival, NY
Mar. 6, 1993 - Sangeeta Trimurthi Day, NJ
Mar. 27, 1993 - Srimukha Ugadi Day, NJ

For participation in the above please call Dr. Sanyasiraju Kalidindi, (908) 985-0577.




**• 22 kt. GOLD SETS**

EXCLUSIVELY DESIGNED
With:
- Precious & Semi Precious Stones
- Ear Rings, Rings, Bangles,
- Bracelets, Pendants, etc.
- Both South & North Indian Designs.

**24 kt. GOLD BANGLES,**
**• CHAINS, COINS etc.**
**• PEARLS • CORAL**
**• JADE • GARNET**
**• CRYSTALS etc.**

**• FASHION JEWELRY SETS**
(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

## CORAL & JADE NOVELTY INC.

80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154

## Viswam Financial Services

*Thoga Viswam*

| | | |
|---|---|---|
| 826 Inman Avenue<br>Edison, NJ 08820 | (908) 396-4860<br>(908) 530-9312 | 25 Mechanic Street<br>Red Bank, NJ 07701 |

*Our Financial Services Team* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer ) quality **Professional, Financial, Investment and Insurance** Services.

We are associated with the **Northwestern Mutual Life** and a large number of other *Quality* Insurance Carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

*Life Insurance
*Insured Savings Plan
*Disability Income Plan
*Children's Education Plan
*Health Insurance Plan
*Visitors' Medical Insurance

**INVESTMENT PRODUCTS**

*Money Market Funds
*Stocks & Bonds
*Mutual Funds
*Zero Coupon Bonds
*C.Ds

**RETIREMENT PLANS**

*IRA and Keogh Plans
*Pension Plan
*Profit Sharing Plan
*401(k) Plan
**Annuities**
*Funding Options*
- Securities and CDs

- **You can call us with complete confidence that you are getting the best.**
- **Our mission is to enhance the overall financial well-being of our clients.**

## TFAS Members' List As Of November 15, 1992

| TYPE | LAST NAME, | FIRST |
|---|---|---|
| LIFE | ABKARI | SATYANNARAYANA M. |
| LIFE | ADDAGADA | C. RAO |
| FMLY | AKELLA | KRISHNA |
| LIFE | AKKAPEDDI | KAUSHIK |
| LIFE | AKKAPEDDI | MURALI KRISHNA |
| LIFE | AKKINENI | SUDARSANA RAO |
| LIFE | AKUNURI | RAMAYYA |
| FMLY | ALAPATY | KIRAN KUMAR |
| LIFE | ALURI | VEERABHADRA RAO |
| LIFE | AMBATI | APPAJI |
| LIFE | AMBATI | SUBRAHMANYAM |
| LIFE | AMIRICHETTY | SATHYANARAYANA |
| FMLY | AMMANAMANCHI | MAHESH |
| FMLY | AMMU | VENKATA |
| LIFE | ANALA | ESWARA RAO |
| LIFE | ANDAVOLU | H. RAO |
| LIFE | ANGARA | SRIHARI |
| LIFE | ANNAM | VIDYASAGAR |
| LIFE | APPAJOSYULA | SRINIVASA RAO |
| FMLY | ASHTAKALA | B. |
| LIFE | ATLURI | V.R. RAO |
| LIFE | ATLURU | NARAYANA RAO |
| FMLY | ATREYA | PRABHA |
| LIFE | AVATAPALLI | PRASAD |
| LIFE | AVVA | RAMAKRISHNA |
| LIFE | AYSOLA | RAJA |
| LIFE | AYYAGARI | SURYAPRAKASH |
| LIFE | AYYALA | MURTHY S.R. |
| LIFE | AYYALA | SARMA S.V.S. |
| LIFE | AYYALA | VISWANADHAM |
| LIFE | BABU | D. KRISHNA |
| LIFE | BALIJEPALLI | GANGADHARAM |
| LIFE | BALLEM | RAMAMOHAN RAO |
| FMLY | BALU | SREENIVASAN |
| LIFE | BANDARU | V. RAJA RAO |
| LIFE | BANDLAMUDI | SARASWATI |
| LIFE | BANGARU | BABU R. |
| LIFE | BANGARU | BABU S. |
| LIFE | BATTULA | SAISANKER |
| LIFE | BETHANAPALLI | BOSE |
| FMLY | BHAGAVATHULA | RAO |
| LIFE | BHANDARU | R.K. MURTHY |
| SDNT | BHAVARAJU | BHANU |
| LIFE | BHAVARAJU | MURTY |
| LIFE | BHOGARAJU | KESAVAKRISHNA |
| FMLY | BHUKTA | GAN |
| LIFE | BIKKINA | KRISHNAYYA |
| LIFE | BOBBA | VENKATADRI |
| LIFE | BODDAPATI | MURTHY |
| LIFE | BOMMA REDDY | R. |
| LIFE | BOMMAKANTI | SARAN |
| FMLY | BONDADA | SUBBARAO |
| LIFE | BONTHALA | PANDU |
| LIFE | BOTLAGUDUR | KRISHNA |
| LIFE | BRAHMANDAM | JAGANNADHA RAO |
| LIFE | BUDHARAJU | VISH G. |
| LIFE | BULUSU | SURYANARAYANA |
| LIFE | BULUSU | VENKATESWARA DUTT |
| LIFE | BURRA | NAGENDRUDU |
| LIFE | CATTAMANCHI | UMAPATHY R. |
| FMLY | CHAGANTI | RAJU S. K. |
| FMLY | CHAGUTURU | MUNIRATHNAM |
| FMLY | CHALAM | KAKARLA |
| LIFE | CHALASANI | VIDYADHAR |
| LIFE | CHALIKONDA | DURGAPRASAD |
| LIFE | CHALIKONDA | RAMAKRISHNA |
| LIFE | CHAMARTHI | PRASAD |
| LIFE | CHANDURI | MURALI |
| LIFE | CHARY | K. V. R. |
| LIFE | CHARYULU | K.K.N. |
| LIFE | CHARYULU | VARADA |
| FMLY | CHEKURI | SAINADHA |
| LIFE | CHEMITIGANTI | PUNDARI K. |
| FMLY | CHERUKURI | RAVIKUMAR |
| LIFE | CHERUKURI | S.R. |
| LIFE | CHERUKURI | SATYAM |
| LIFE | CHERUKURI | SUBBARAO |
| LIFE | CHERUVU | SUBRAHMANYAM |
| LIFE | CHIMMIRI | CHENCHURAMAIAH |
| LIFE | CHIMMIRI | PRASAD |
| LIFE | CHINTA | JYOTHI |
| LIFE | CHIRUVOLU | MADHUKAR |
| LIFE | CHITTURI | RATNAM |
| LIFE | CHITTURI | GANDHI |
| FMLY | CHOUDARY | VEERIAH U. |
| LIFE | CULLINANE | ANN |
| LIFE | DAMA | VENKAIAH |
| LIFE | DANDAMUDI | BABU (PRASAD R) |
| LIFE | DASIKA | RAMAKRISHNA RAO |
| LIFE | DAYANIDHI | PERUMAL |
| LIFE | DENDULURI | RAMA RAO |
| LIFE | DESAI | S. RAO |
| FMLY | DEVAGUPTAPU | PADMA RAO |
| FMLY | DEVULAPALLI | SOMASEKHAR |
| FMLY | DEVULAPLLI | GIRIDHAR |
| LIFE | DHADVAI | DILIP |
| LIFE | DHAMA | BHAKTHAVATSALU |
| SDNT | DIKSHITULU | SITARAM |
| LIFE | DINAVAHI | SANKARA N. |
| LIFE | DODLA | NAGESWAR RAO |
| LIFE | DUDDEMPUDI | BABU R. |
| LIFE | DUKKIPATI | SWAMY |
| FMLY | DURBHAKULA | SESHAPHANI |
| LIFE | DUTT | K.E. |
| LIFE | DUVVI | APPALARAJU |
| LIFE | EMANDI | VENKATA RAO |
| FMLY | ERRAMILLI | ASHOK |
| LIFE | ERRAMILLI | SHYAM SUNDER |
| FMLY | GADIRAJU | RAMAKRISHNAM |
| LIFE | GANTI | MURTHY S. |
| LIFE | GANTI | SHANKAR |
| LIFE | GANTI | SURYAPRAKASH |
| LIFE | GANTI | V.S. |
| LIFE | GARLA | CHETTY |
| FMLY | GARLA | SRINIVAS |
| LIFE | GAVINI | MURALI |
| LIFE | GHANDIKOTA | ARYAMA |
| LIFE | GHANTA | JAGDISH BABU |
| LIFE | GOBBURI | RANGA RAO |
| LIFE | GOLI | VENKATESWARA RAO |
| LIFE | GOLLAMUDI | JAYASURYA |
| FMLY | GOLLAPUDI | RAO V. |
| FMLY | GOLLAPUDI | SRINIVAS |
| LIFE | GOLTHI | SIRISHA |
| LIFE | GONTINA | HARIBABU |
| LIFE | GORTI | VENKATA S. |
| LIFE | GOWD | SAGAPURAM |
| LIFE | GRANDHI | BHIMESWAR RAO |
| FMLY | GUDA | KRISHNA MURTY |
| LIFE | GUDAPATI | KRISHNA |
| LIFE | GUDAVALLI | PRASAD R. |
| FMLY | GUDIPATI | MANGARAJU |
| LIFE | GULIVINDALA | VAIKUNTA M. |
| LIFE | GULLAPALLI | KRISHNA |
| LIFE | GUNTA | RADHAKRISHNA MURTHY |
| LIFE | GUPTA | BEN |
| LIFE | GUPTA | RAM P. |
| LIFE | GURIKAR | TRIVENI |
| LIFE | GUTHIKONDA | RAVINDRANATH |
| LIFE | GUTTI | RAO V. |
| LIFE | HARATI | JAGANNATH |
| FMLY | HARKARA | PREMA |
| SDNT | HARNOOR | ANJANA |
| FMLY | HEJEEBU | RAMACHANDRA R. |
| FMLY | IYENGAR | SRINIVAS |
| LIFE | JAKKAMPUDI | SUBBARAYUDU |
| LIFE | JASTI | SATYANARAYANA |
| FMLY | JAVVAJI | ANAND |
| LIFE | JONNADA | RAMAKRISHNA |
| LIFE | JOSYULA | VENKATA |
| LIFE | JULURU | JAIRAM |
| LIFE | K. C | SESHAGIRI RAO |
| LIFE | KALAPATAPU | VENUGOPALA |
| LIFE | KALIDINDI | SANYASI RAJU |
| LIFE | KALLURI | SRINIVASA RAO |
| FMLY | KANCHARLA | VIDYASAGAR REDDY |
| FMLY | KANCHERLAPALLI | HARANATH |
| LIFE | KANUMALLA | VENKATA N. |
| LIFE | KARANAM | VEERABHADRA RAO |
| LIFE | KARIBANDI | R. V. |
| FMLY | KARRA | SUBBA RAO |
| LIFE | KASARABADA | PRABHAKAR |
| LIFE | KATIKANENI | KALADEVI |
| FMLY | KATRAPATI | PRASAD |
| LIFE | KATTA | |
| LIFE | KAUTA | SITARAMAIAH |
| LIFE | KAZA | RAMA RAO |
| LIFE | KHAMBAMPATI | SASTRY S |
| LIFE | KINTALA | CHANDRA M. |
| LIFE | KOCHERLAKOTA | KRISHNA |
| LIFE | KOCHERLAKOTA | PARAMJYOTHI |
| LIFE | KOKKIRALA | RAJESWARA RAO |
| LIFE | KOLAVAKOTA | MADHUSUDHAN RAO |
| LIFE | KOLISETTI | RAJA |
| FMLY | KOLLA | MURTHY |
| LIFE | KOLLI | MURALI MOHANARAO |
| LIFE | KOLLURI | RAM |
| LIFE | KONDAMUDI | SRINIVASA R. |
| LIFE | KONDISETTI | NARAHARI |
| LIFE | KONJETI | JAYA PRAKASH RAO |
| FMLY | KONKAPAKA | SHARMA |
| LIFE | KORAPATI | KRISHNA RAO |
| LIFE | KOTA | SUBU |
| LIFE | KOTAMRAJU | SATYAMURTHY |
| FMLY | KOTHA | MADHAV RAO |
| FMLY | KOTHA | VIJAYA GOPAL |
| LIFE | KOTHAMASU | RAO V. |
| FMLY | KRISHNAMACHARI | N. |
| LIFE | KRISHNAN | NEERAJA |
| LIFE | KUCHACULLA | KUSUMAKER |
| FMLY | KUMAR | C. |
| LIFE | KUMAR | RATHNA |
| LIFE | KUMARAVOLU | SAROJA |
| LIFE | KUNCHAM | CHANDRA |
| LIFE | KUNDA | PURNANANDAM |
| LIFE | KURBALAKOTA | SATYANARAYANA |
| LIFE | KURELLA | ANNAPURNA |
| FMLY | KURMALA | RAO |
| LIFE | LAHA | RANJIT KUMAR |
| LIFE | LAKIREDDY | BALIREDDY |
| LIFE | LANKA | V. KRISHNA RAO |
| FMLY | LANKA | SATYANARAYANA |
| FMLY | LINGA | RAO N. |
| LIFE | MADDUKURI | VENU |
| FMLY | MADDULA | PRASAD |
| LIFE | MADDULA | SURYANARAYANA |
| LIFE | MADDURI | RAMACHANDRA RAO |
| LIFE | MADISETTY | SWAMY N. |
| FMLY | MADUPU | GANGADHAR |
| LIFE | MAHADAS | PAVANI |
| FMLY | MALLA | APPA RAO |
| LIFE | MALLADI | VENKATESWARLU |
| FMLY | MALLAMPALLI | RAVI |
| LIFE | MALLELA | MURTY |
| LIFE | MALLEMPALLI | SRIHARI |
| FMLY | MANCHAMBHATLA | LAXMI NARAYANA |
| LIFE | MANDAVA | NAGESWARA RAO |
| LIFE | MANDURU | LAKSHMAIAH |
| LIFE | MANGIPUDI | VEERABHADRA RAO |
| LIFE | MANIKONDA | MURALI |
| LIFE | MANIKONDA | VENKATA C. |
| LIFE | MANTENA | NARASARAJU |
| FMLY | MANTHA | SATYA |
| LIFE | MARAMRAJ | MANOHARA R. |
| LIFE | MARIPURI | CHALAPATHI |
| LIFE | MARUVADA | R.R. |
| LIFE | MARUVADA | SURYANARAYANA |
| FMLY | MATURI | SUBBA RAO |
| LIFE | MC DONOUGH | CHARLES |
| LIFE | MEDIDI | SUBHAKAR |
| LIFE | MEDURI | SIVARAMA K |
| LIFE | MEDURU | SADASIVAIAH |
| LIFE | MEKA | RAMA RAO |
| LIFE | MEKA | SESHAGIRI RAO |
| LIFE | MEKA | VENKAT N. |
| LIFE | MEKA | VENKATA RAO |
| FMLY | MIRIALA | VIJAY KUMAR |
| LIFE | MODALI | SARMA |
| LIFE | MOHAN | ANAND |
| LIFE | MOHAN | KRISHNA |
| LIFE | MOORTHY | S.S. |
| LIFE | MUDIGONDA | SANJAY |
| LIFE | MUKKAMALA | PRASADA RAO |

LIFE MUKKAVALLI MURTHY
FMLY MUMMALANENI VENKATAPPARAO
LIFE MUNAGALA RAMANA V.
LIFE MURTHY D.R.K.
LIFE MURTHY K.S.
LIFE MURTHY SREENIVASA
LIFE MURTY S.R
LIFE MURUKUTLA RAJAGOPAL
FMLY MUTTANA RAMAKRISHNA REDDI
LIFE NADELLA HARI
LIFE NAGARAJU A.R.
LIFE NAIDU JAYARAM
LIFE NAIDU K.P.
LIFE NALLAMOTHU SATYANARAYANA
LIFE NANDETY K. RAO
LIFE NANDIWADA NAGENDRA
LIFE NANDIWADA PREMANAND
LIFE NANDUR KUMAR
FMLY NANNAPANENI ANKINEEDU P.
LIFE NARRA R. K.
LIFE NARUMANCHI RADHA R. MURTHY
LIFE NATH SULOCHANA
LIFE NELANUTHALA SEKHAR
LIFE NEMANI MURTHY
LIFE NEPPALA SUBBARAYUDU
LIFE NEPPALLI PRASADA RAO
LIFE NIBHANUPUDI KUMARA S.
LIFE NORI DATTATREYUDU
LIFE NUKALAPATI JANARDAN REDDY
LIFE NULI BALAKRISHNA
LIFE NUNNA NAGABHUSHANAM G.
LIFE NUNNA RAM
LIFE NUTHI SRIKRISHNA MURTHY
LIFE ORUGANTI KANTI
LIFE ORUGANTI PRABHU R.
LIFE PAGIDIPATI DEVAIAH
LIFE PALANKI RAMAMOHANA RAO
LIFE PALAPARTY POORNANAND
LIFE PAMIDIMUKKALA JYOTHI
LIFE PAMIDIMUKKALA KRISHNA
SNGL PAMPARI SURYAPRAKASH
SNGL PANDIRI SURYA PRAKASH
FMLY PANDYARAM SIVAPRASAD
LIFE PANUGANTI KOTESWARA RAO
FMLY PANUGANTI MADHU
LIFE PARACHURU DASARADHA
LIFE PARINAM S. RAO
FMLY PARITI NARAYANA MURTHY
LIFE PARUCHURI GOPALAKRISHNA
LIFE PARUCHURI JYOTSNA
LIFE PARUCHURI RAVINDRA
LIFE PASUPULETI MADHUSUDANA RAO
LIFE PASUPULETI PRABHAKAR
LIFE PATIBANDLA SAMBASIVA RAO
LIFE PATURI NARAYANA S.
LIFE PEMMARAJU AMMIRAJU
LIFE PENUGONDA HARAGOPAL
FMLY PENUMARTHI RAVI KUMAR
LIFE PERI KAMALAKAR
LIFE PERICHARLA VARMA
LIFE PINISETTI PRASAD
SDNT PIPPALLA RAO S.
LIFE PIRLAMARLA SEKHAR

LIFE PODILA SUDHAKAR
SDNT POLA UMARAJ
LIFE POLAVARAPU GOPALA KRISHNA
LIFE POLAVARAPU RAGHAVA RAO
LIFE POLAVARAPU SRINIVAS
LIFE POLEPALLE SANKARA RAO
LIFE POLEPALLI DWARAKA N.
LIFE PONAMGI SATYANARAYANA
LIFE PONAMGI SURI BABU
FMLY PONNALURI RAGHAVENDRA
LIFE PONNAPALLI SARMA
LIFE PORURI RUKMINI
FMLY POTHARLANKA GOPINATH
LIFE POTHARLANKA RAO
LIFE POTHURI REDDAPPA NAIDU
LIFE PRABHU RACHAKONDA D.
LIFE PRASAD J. A.
LIFE PRASAD RAGHAVENDRA
FMLY PRATHURI CHANDRASEKHAR
FMLY PRATURU THIRUMALA
LIFE PULIJAAL VENTKATA RAJESH
LIFE PUTCHA ANAND

LIFE RACHAKONDA SUDHAKAR
LIFE RADHAKRISHNA VIJAYA
LIFE RAGHAVAIAH N.V.
LIFE RAGHUNATH KIDAMBI
LIFE RAGUTHU DR. SIMHACHALAM
LIFE RAJU B.L. NARASIMHA
LIFE RAMAKRISHNA K.
LIFE RAMAKRISHNAN VIJAYA
LIFE RAMAMURTHY K. K.
LIFE RAMANADHAM N.K. RAO
LIFE RAMANAIAH RAJA P.V.
FMLY RAMARAO BANDARU
FMLY RAMPRASAD GAYATRI
LIFE RANI SAI
LIFE RAO S. NARASIMHA
FMLY RAO A. NARASIMHA
LIFE RAO K.R.
LIFE RAO MANOHAR
LIFE RAO K.V.
LIFE RAO A.N.V.
LIFE RAO M.D.N.
LIFE RAO T.N.
LIFE RAO MADHAVA
LIFE RAO RAVI V.
FMLY RAO P. VENUGOPALA
LIFE RAO SRINIVASA K.
FMLY RAO M. B.
LIFE RAO N. S.
FMLY RAO D.V.G.L.N.
LIFE RAPARLA TEJASWI
SNGL RAVINOOTALA RAMA RAO
FMLY RAYAPUDI JAYA
FMLY RAYASAM RAJU
LIFE RAYASAM RAM KUMAR
FMLY REBBAPRAGADA RADHAKRIS V.
FMLY REDDIGARI SESHA
LIFE REDDY MURALIDHAR
LIFE REDDY NARANDER D.
LIFE REDDY G. CHENNA
LIFE REDDY P. JANARDHAN

LIFE REDDY ESWAR K.
LIFE REDDY MALLIKARJUNA D.
LIFE REDDY DHIRENDER
LIFE REDDY SUNDER M.
LIFE REDDY DR. B. N.
FMLY RENTALA SITA
FMLY SAJJA ANURADHA
LIFE SALADI MAHESH
SDNT SAMALA KRISHNA
LIFE SAMALA RAMAIAH
LIFE SANAGAVARAPU SRINIVASA RAO
LIFE SANGAVARAM KISTAPPA
FMLY SANGUBHOTLA LATHA
LIFE SANKARAM RALLABANDI
LIFE SANNIDHI PRASADA RAO
LIFE SANNIDHI SUBBA RAO
LIFE SANNUTI P PULLAIAH
LIFE SARAN BOMMAKANTISWAMY
SDNT SARIPALLI KANAKA PRASAD
LIFE SARMA RAVI
LIFE SARMA J.S.M.
LIFE SASTRY DURVASULA V.
LIFE SASTRY VADALI S.
LIFE SASTRY CHINTALAPATI S.
LIFE SASTRY MALLADI
LIFE SASTRY MALLADI
LIFE SATALURI SRINIVAS R.
LIFE SATHYANARAYANA A.
LIFE SATTIRAJU R. R.
FMLY SAYYAPARAJU MADHUSUDANA RAJU
LIFE SEELAMSETTY PRABHAKAR
LIFE SHAH SRILATA RAO
LIFE SHARMA RAM
LIFE SOMAYAJULA CHALAPATHI R.
LIFE SONTY SRIRAM
LIFE SREEPADA MADHU R
LIFE SREEPADA MURTY
LIFE SRIKONDA SATYA
SNGL SRIRAM K.
LIFE SUBBA RAO V.V.
FMLY SUDARSHANRAJ A.
LIFE SUNDARAM RAGHU R.
LIFE SURAMPUDI PRASAD L.
FMLY TADEPALLI SUDHAKAR
FMLY TADEPALLI YESU DAS
FMLY TALLAPRAGADA RAVI S
LIFE TALLAPRAGADA SARMA
FMLY TALLAPRAGADA SITARAM
FMLY TAMMANA KRISHNA BHASKAR
LIFE TANGIRALA LAXMINARAYANA
LIFE TANIKELLA TARAK
LIFE TELUKUNTLA KOTESWAR
LIFE TEMBURNI AJEET
FMLY THAPI DHARMA RAO
LIFE THIRUMALA MOHAN B. D.
LIFE THOGA VISHWAM
LIFE TIPIRNENI TIRUMALA RAO
LIFE TRIPLICANE UMASANKAR
LIFE TUMMALA HARI
LIFE TUMULURI VIDYASAGAR
LIFE UNNAVA RAGHAVENDRA RAO
LIFE UPADHYAYULA CHAINULU
FMLY UPADRASHTA SATHYANARAYANA M.

LIFE UPPALA MURTHY S.
FMLY VADAREVU MUKTESWARARAO
LIFE VADLAMUDI LAKSHMI
LIFE VAJJHALA KAVI RAO
FMLY VAKKALAGADDA VENKATESWAR
LIFE VALIVETI RAJENDRA
LIFE VALLABHANENI YUGANDHARA RAO
LIFE VANAPALLI RAJU
FMLY VANGARA RAMAKRISHNA
LIFE VANGEEPURAM SRINIVAS
LIFE VANGURI KRISHNA S.
LIFE VANKADARA RADHAKRISHNA M.
FMLY VARANASI PUSHKARA RAO
LIFE VARDA SRI SAILAM
LIFE VEDALA RANGANATH
LIFE VEDALA SWAMY RANGACHARYA
FMLY VEDULA SURESH
LIFE VEERAMACHANENI RAO
FMLY VEGESNA S. RAJU
LIFE VEGESNA VENKATARAJU
LIFE VEGESNA KRISHNAMRAJU
LIFE VELAGALETI L. CHARYA
FMLY VELAGAPUDI ANANTHA C.
FMLY VELURY SIMHAM
LIFE VEMPATI KRISHNA
LIFE VEMULA ROHINI KUMAR
FMLY VEMURI V. RAO
LIFE VEMURI SUJATHA
LIFE VEMURI KRISHNA
LIFE VEMURI SESHAGIRI RAO
LIFE VENIGELLA SAMBASIVA RAO
LIFE VENKATESH VINAY
LIFE VENNA NAGAGOPAL
LIFE VINNAKOTA V. RAO
LIFE VINTA JANARDHAN REDDY
LIFE VISHNUBHOTLA MURTHY S.
FMLY VISHWANATHAM RAMESH
FMLY VUMENTHALA BUCHI
LIFE VUPPALA SESHAGIRI RAO
FMLY YADAVALLI S. RAO
LIFE YARLAGADDA PRASADA RAO
SNGL YELAMANCHILI KRISHNA PRASAD
LIFE YELLAPRAGADA SAILAJA
LIFE YENAMANDRA DURGAPRASAD
LIFE YERNENI R. RAO
LIFE YERRAGUNTLA RAGHUNATHA RAO
LIFE YERRAMILLI S. MURTHY

Please let us
Know if we missed
some names.
-President, TFAS.

# హైదరాబాదు లేఖ - డిసెంబరు 1992

కార్తీకమాసం వేడుకలు మొదలైనాయి. శీతాకాలంలో సీతాఫలాలు అరవిచ్చి అచ్చతెలుగు పరిమళాలను గుబాళింపజేస్తున్నాయి. కార్తీకమాసం నక్తాలు (ఉపవాసాలు) కౌముది మహోత్సవం (పూర్ణిమ పండుగ) జరిగాయి. శివాలయాలలో జ్వాలాతోరణాలు వెలిగించారు. శ్రీశైలంలో విపరీతమైన రద్దీ. శృంగేరీ జగద్గురువులు హైదరాబాదులోని నల్లకుంట శంకరమఠంలో వేంచేసి అభిషేకాలు ధార్మికప్రసంగాలు శారదాదేవి పూజలు నిర్వహించారు. దేవీదర్బారు ఇంద్రసభ కైలాసభాగవతపురాణం ఇత్యాదులు జరిగాయి. సార్క్ దేశాల సాంస్కృతికోత్సవాలు ప్రధానంగా జానపదనృత్యాలు జరిగాయి. బందరునుండి లోగడ వచ్చే త్రివేణి త్రైమాసిక పత్రిక హైదరాబాదునుండి రాబోతున్నట్లు శ్రీ భావరాజువారు ప్రకటించటం ముదావహం. తెలుగు విశ్వవిద్యాలయంవారి పక్షాన శ్రీమతి రాణీభవానీదేవి స్మారకోపన్యాస సందర్భంగా "సంగీత సాహిత్యాల్లో భావాభివ్యక్తి" అనే అంశంపై శ్రీ బాలాంత్రపు రజనీకాంతరావుగారు చక్కని ప్రసంగం చేశారు. శ్రీమతి గోవిందరాజుల సీతాదేవిగారి నవల "అపర్ణ" ఆవిష్కరింపబడింది. హిందీగాయని శ్రీమతి ఆశా భోంస్లే నైట్(సంగీత విభావరి) హైదరాబాదు శ్రోతలను అలరింపజేసింది.

దీపావళి పండుగ వచ్చినా జనంలో ఉత్సాహం తగ్గింది. కారణం - అధికధరలు. కిలోమూనె యాభై రూపాయలు, కిలో నెయ్యి వందరూపాయలు ఉంటే దీపాలు వెలిగించడం కష్టమైపోతున్నది. ప్రధాని పి.వి. ఫ్రాన్సు, నేపాల్ పర్యటించి వచ్చారు. రాష్ట్రమంత్రివర్గ విస్తరణ ఏ క్షణంలోనైనా జరుగవచ్చునని తెలుస్తున్నది. మాజీ భారత ఉపరాష్ట్రపతి హిదయతుల్లా, ప్రముఖ రచయిత్రి వేదుల మీనాక్షీదేవి కన్నుమూశారు. పాకిస్తాన్ టెర్రరిస్టు కార్యకలాపాలు దినదినం పెరుగుతున్నాయి. ఆక్రమిత కాశ్మీర్ భూభాగం నుండి సైన్యాన్ని భారత భూభాగం లోపలికి మార్చ్ చేయిస్తున్నారు. అలహాబాదు పేరును, ఫైజాబాదు పేరును ప్రయాగ, సాకేతనగరాలుగా మార్చాలని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. తెలుగు విశ్వవిద్యాలయం నూతన వైస్‌ఛాన్సలర్‌గా ప్రొఫెసర్ పేర్వారం జగన్నాథంగారు నియమింపబడ్డారు. (లోగడ శ్రీ నారాయణరెడ్డిగారు ఈ పోస్టులో ఉండి పదవీవిరమణ చేశారు.) ప్రముఖ హిందీ చలనచిత్రనటుడు ప్రేమనాథ్ (నటి బీనారాయ్ భర్త), కేంద్రసాహిత్య అకాడెమీ అవార్డు విజేత, మహాకవి, కళాప్రపూర్ణ మధునాపంతుల సత్యనారాయణశాస్త్రిగారు రాజమండ్రిలో కన్నుమూశారు. వీరి " దేవీపురాణము " అగ్రశ్రేణికి చెందిన గ్రంథం. పద్మభూషణ్ ఎ.ఆర్. కృష్ణ ( ప్రముఖ రంగస్థలనటులు - ప్రయోక్త) కార్తీకపూర్ణిమనాడు పరమపదించారు. కర్ణాటకలో తరళబాలు జగద్గురు (సీనియర్) స్వామి లింగైక్యం చెందారు. లోగడ నేను సూచించినట్లే ఆంధ్రరాజకీయపరిణామాల ప్రభావం కర్ణాటకపై పడింది ముఖ్యమంత్రి బంగారప్ప పదవినుండి దిగిపోయారు.

కే. విశ్వనాథ్‌గారి దర్శకత్వంలో ఏడిదనాగేశ్వరరావుగారి నిర్మాణంలో చిరంజీవి హీరోగా వచ్చిన 'ఆపద్బాంధవుడు' ఆర్థికంగా దెబ్బతినడం ఆశ్చర్యాన్ని కల్గించింది. విశ్వనాథ్‌గారికి ఇది మరోపరాజయం. తెలుగు చలనచిత్రపరిశ్రమ పరిస్థితి రోజురోజుకూ దిగజారిపోతున్నది. ఇటీవల వస్తున్న సినిమాపేర్లు చూడండి - ' నా మొగుడు నా ఇష్టం', 'హల్లో డార్లింగ్ లేచిపోదామా', 'కొబ్బరి బోండాం', 'అసెంబ్లీ రౌడీ', 'కొత్తపేట రౌడీ', 'గ్యాంగ్ లీడర్', 'గ్యాంగ్ వార్', 'ఆ ఒక్కటీ అడక్కు', ' కిల్లర్', 'అంతం', 'రౌడీ ఇనస్పెక్టర్', 'పక్కింటి మొగుడు - ఎదురింటి పెండ్లాం', 'పెళ్ళాం చెబితే వినాలి', 'పెళ్ళి నీకు శోభనం నాకు', 'పెళ్ళికాని తండ్రి', 'పెళ్ళాం చాటు మొగుడు', 'ముత్యమంత ముద్దు', 'ఏంటి బావా మరీనూ', ఇలా వున్నాయి. ఇక అందులోని డైలాగులు " చినరాయుడిగారిది చాలా పెద్దది ", అంటుంది విజయశాంతి. " నలుపు, దోపు, పిసుకు,కొరుకు, పెట్టు " ఇవన్నీ 'ఆ ఒక్కటీ అడక్కు' లో డైలాగులు. "తెలివైనవాడెవడూ ముందుపని వదిలిపెట్టి వెనకపని చూచుకోడు "- ఈ రత్నాల్లాంటి మాటలూ, పాటలూ వ్రాసి అవార్డులకోసం ఎగబడుతున్నారు. దీనిని ఎవడూ తప్పు అనడానికి సాహసించడం లేదు. కారణం నిర్మాతలకలిమి - రాజకీయబలిమి. రాజకీయరంగంలోలాగే ఫిలిం ఇండస్ట్రీకి కూడా సన్ స్ట్రోక్ తగిలింది. ప్రాంతీయ అధికారి శ్రీ కైలాస్ ప్రసాద్ ఇటీవల హైదరాబాదులో మాట్లాడుతూ 'అశ్లీలాన్ని సహించేదిలేదు' అని హెచ్చరించారు. కాని వీరిమాట సెన్సారుసభ్యులు వింటారా? ఎట్టి వత్తిడికి ప్రలోభాలకు లోనుగాకుండా సెన్సారువారు తమ బాధ్యతలను నిర్వహించగలరా? ఇవన్నీ సందేహాలే. సెన్సారువారు కత్తిరించిన దృశ్యాలే థియేటర్లలో చూపిస్తుంటే ఇదేమిటని అడిగేనాథుడే లేడు. తెలుగుఫిలిం పరిశ్రమ హిమాలయోన్నత శృంగంనుండి డ్రైనేజీ ప్రవాహంలోకి దిగిపోయింది. అందుకు తగ్గట్లే స్టార్ టి.వి. ఇత్యాదులు పోటీగా వచ్చాయి. వచ్చే దశాబ్దంలో తెలుగు చలనచిత్ర పరిశ్రమకు భవిష్యత్తులేదనే చెప్పవచ్చు. అప్పుడే కొందరు థియేటరు యజమానులు థియేటర్లు పడగొట్టి ఫ్లాట్లుగా మారుస్తున్నారు. లేదా కళ్యాణమంటపాలుగా కిరాయికి యిచ్చుకుంటున్నారు. ఇలాంటి చిత్రాలకు సబ్సిడీలు ఇచ్చి ప్రోత్సహించడం ప్రభుత్వం చేస్తున్న పొరపాటు అంటున్నారు శ్రీ పేకేటి శివరాం.

రాష్ట్రంలో సారాయి వ్యతిరేకోద్యమం తీవ్రస్థాయినందుకున్నది. నెల్లూరుజిల్లా దూబగుంట అనే గ్రామంలో పుట్టిన ఈ ఉద్యమం రాష్ట్రమంతా వ్యాపించింది. మహిళలు దీనిలో ప్రముఖ పాత్ర వహించడం విశేషం. ఆ మధ్య పోలీసు స్టేషన్లలో పోలీసుల ద్వారా సారా అమ్మించారు. పరిస్థితి ఆ స్థితికి చేరిన తరువాత ప్రజోద్యమం మొదలైంది. అధికారపార్టీ ఇరుకున పడింది. ఎన్.టి.ఆర్. ఆడబడుచులకు సాయంగా ఉద్యమానికి ముందు నిలిచారు. ఇదంతా పొలిటికల్ స్టంట్ అంటున్నారు కాంగ్రెసు వాళ్ళు. 'సారా ఏమిటి? విస్కీ బ్రాందీలు కూడా నిషేధించాల్సిందే' నంటున్నారు మాజీ పి. సి.సి. అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వి. హనుమంతరావు. పరిస్థితి మొత్తం గందరగోళంగా వుంది.

పుష్పగిరి పీఠాధిపతులు కారు ప్రమాదంవల్ల గాయాలు తగిలి కోలుకుంటున్నారు. స్వామి వివేకానంద 1893 సెప్టెంబరులో చికాగోలో చేసిన చరిత్రాత్మక ప్రసంగం అందరికీ తెలిసిందే. 1993 సెప్టెంబరులో చికాగోలో మళ్ళీ వివేకానంద కేంద్రంవారు ఒక పెద్దకార్యక్రమం నిర్వహింపబోతున్నారు. ఇండియానుండి కొన్నివేలమంది ఆ కార్యక్రమంలో అన్ని రాష్ట్రాలనుండి వచ్చి పాల్గొనవచ్చు. ఈ శతజయంతిని పురస్కరించుకొని ముందుగా 'వివేకానంద భారతదర్శన్' పేరుతో కలకత్తానుండి కన్యాకుమారి వరకు ఒక జ్యోతి ప్రస్తుతం వివిధరాష్ట్రాలలో యాత్ర చేస్తున్నది. జాతీయసమైక్యతకు ఇది దోహదం చేయగలదు. ఇవీ ఈ నెల విశేషాలు. ధనుర్మాసం తిరుప్పావై సమాచారంతో వచ్చేనెల మళ్ళీ జాబు వ్రాస్తాను. అందాకా సెలవు.

- మీ ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్ ఎం.ఏ.,పిహెచ్.డి.,- చారిత్రక నవలాచక్రవర్తి, -నవంబరు 14, 1992.

2-2-647/132B, Central Excise Colony, Hyderabad - 500 013, A.P. INDIA.

This page is donated by the Law Office of

**Elizabeth Anne Lamb**

277 Broadway, Suite 1308, Corner of Chambers St. & Broadway

New York, NY

**Tel: (212) 385-0222, Fax: (212) 766-0077**

# DAMA VENKAIAH ASSOCIATES



## TAXES, INSURANCE & PENSION SERVICES (T.I.P.S)

## EXPERTISE ON ESTATE TAXES

**140-14 Laburnum Avenue**
**Flushing, NY 11355**

(718) 762-7173, (718) 961-3654, (908) 463-1220
Fax: (718) 359-7384

Seminars on Estate Taxes, Insurance & Pension
Call for convenient locations

# A half century of low cost

**20-year dividend histories**
**Whole life, Male age 35, Issues 1921-1970**

| Year: | Ranked first: | NML rank: |
|---|---|---|
| 1941 | Metropolitan | 2 |
| **1942** | **Northwestern Mutual** | 1 |
| **1943** | **Northwestern Mutual** | 1 |
| **1944** | **Northwestern Mutual** | 1 |
| **1945** | **Northwestern Mutual** | 1 |
| 1946 | Mutual Life Assurance, Canada | 2 |
| **1947** | **Northwestern Mutual** | 1 |
| 1948 | Teachers Insurance & Annuity | 2 |
| 1949 | Mutual Life Assurance, Canada | 2 |
| 1950 | Mutual Life Assurance, Canada | 2 |
| 1951 | Mutual Life Assurance, Canada | 2 |
| 1952 | Mutual Life Assurance, Canada | 2 |
| 1953 | Mutual Life Assurance, Canada | 3 |
| 1954 | Great West, Canada (non-par) | 3 |
| 1955 | Manufacturers (non-par) | 4 |
| 1956 | Metropolitan | 2 |
| 1957 | Metropolitan | 2 |
| **1958** | **Northwestern Mutual** | 1 |
| 1959 | Metropolitan | 3 |
| 1960 | Metropolitan | 2 |
| 1961 | Metropolitan | 2 |
| **1962** | **Northwestern Mutual** | 1 |
| **1963** | **Northwestern Mutual** | 1 |
| 1964 | New York Life | 2 |
| 1965 | Mutual of New York | 7 |
| 1966 | Mutual of New York | 7 |
| 1967 | John Hancock | 3 |
| 1968 | John Hancock | 2 |
| 1969 | John Hancock | 2 |
| **1970** | **Northwestern Mutual** | 1 |
| **1971** | **Northwestern Mutual** | 1 |
| **1972** | **Northwestern Mutual** | 1 |
| **1973** | **Northwestern Mutual** | 1 |
| **1974** | **Northwestern Mutual** | 1 |
| **1975** | **Northwestern Mutual** | 1 |
| **1976** | **Northwestern Mutual** | 1 |
| **1977** | **Northwestern Mutual** | 1 |
| **1978** | **Northwestern Mutual** | 1 |
| **1979** | **Northwestern Mutual** | 1 |
| **1980** | **Northwestern Mutual** | 1 |
| **1981** | **Northwestern Mutual** | 1 |
| **1982** | **Northwestern Mutual** | 1 |
| **1983** | **Northwestern Mutual** | 1 |
| **1984** | **Northwestern Mutual** | 1 |
| **1985** | **Northwestern Mutual** | 1 |
| **1986** | **Northwestern Mutual** | 1 |
| **1987** | **Northwestern Mutual** | 1 |
| **1988** | **Northwestern Mutual** | 1 |
| 1989 | State Farm | 2 |
| **1990** | **Northwestern Mutual** | 1 |

**Source: Best's Review, Best's Flitcraft Compend**

With Best's first study using historical 20-year interest-adjusted cost indexes in 1973, Northwestern began an unprecedented 16 consecutive first-place rankings.

But what happened before Best's 20-year actual histories using interest-adjusted cost indexes?

Northwestern Mutual's Actuarial Department, compiled an independent study of policies issued as far back as 1921 — 50 years of 20-year dividend histories. Included were companies ranked among the current top 25 in assets, among them several companies issuing nonparticipating policies. Their research shows 28 first-place rankings by Northwestern in the last 50 years.

Companies ranking first with the lowest 20-year interest-adjusted surrender cost index since 1941 are:

| **Company** | **1st-place rankings** |
|---|---|
| Northwestern Mutual | 28 |
| Metropolitan | 6 |
| Mutual Life Assurance, Canada | 6 |
| John Hancock | 3 |
| Mutual of New York | 2 |
| Great West Life, Canada | 1 |
| New York Life | 1 |
| Teacher's Insurance & Annuity | 1 |
| Manufacturers | 1 |
| State Farm | 1 |

**Northwestern Mutual Life®**

The Quiet Company.® Where actions speak louder than words.

# మమకారం – మరోజన్మ

డా. సుదర్శన్ రాజ్, Edmonton, Canada

"నేను పుట్టాను, లోకం మెచ్చింది
నేను ఏడ్చాను, లోకం నవ్వింది..."

అన్న ఘంటసాలగారు పాడినపాట చిన్న మామయ్య సుబ్బు గదిలో నున్న రేడియోలో వస్తోంది. ఆ క్షణంలోనే నేను పుట్టాను. లోకం మెచ్చిందో లేదో కాని అమ్మ, జానకమ్మ, రఘు తాతయ్య, ఇద్దరు మామయ్యలు చాలా మెచ్చుకున్నారు.

అమ్మకి ఏడవనెల రాగానే పెద్దమామయ్య శ్రీను వచ్చి తాతగారింటికి తీసుకొచ్చేడు. తాతగారుండేది పాలకొల్లుకి దగ్గర పల్లెటూరు. నాన్న, పద్మావతి నానమ్మ ఉండేది కాకినాడ. పల్లెటూళ్ళో ఆస్పత్రి సౌకర్యాలేముంటాయి, తీసుకెళ్ళొద్దు అంటే, ప్రథమకాన్పు, ససేమిరా వీల్లేదంటూ పట్టుపట్టి అమ్మని తాతగారింటికి తీసుకొచ్చేరు.

అస్పత్రిలోకాకుండా ఇంట్లోనే పుట్టాను. పాలకొల్లులోనున్న ఆస్పత్రికి వెళ్ళడానికి అమ్మకి వ్యవధినియ్యలేదు. నేను ఏడ్చాను. అక్కడున్న అమ్మమ్మ, తాతయ్య, మామయ్యలు నవ్వేరు. నన్ను చూస్తే నాకే అసహ్యమేసింది. ఒళ్ళంతా పాచి పట్టినట్లు నానా ఘోరంగా ఉన్నాను. అమ్మమ్మ, ప్రక్కింటి మరో ముసలమ్మగారు, నా బొడ్డు కోసి, శరీరమంతా శుభ్రం చేసి, స్నానం చేయించి, పొత్తిగుడ్డల్లో చుట్టి అమ్మ ప్రక్కనే పడుకోబెట్టారు. బొడ్డుకోయడంతో అమ్మమీద ఏభైవంతుల ఆధారం తగ్గిపోయింది.

బారసాల (బాలసారె)కి కాకినాడ నుంచి నాన్న, పద్మ నాయనమ్మ, విజయవాడనుంచి శాంతమ్మత్తయ్య (నాన్న అక్కయ్య), పాలకొల్లులో నున్న శ్రీనుమామయ్య వచ్చేరు. పేరు ఏం పెట్టాలా అని తర్జన భర్జన.

అమ్మకి, నాన్నకి 'ఫాషనబుల్'గా రెండు, మూడక్షరాలపేరు పెట్టాలని ఉంది. తాతయ్య పోయిన మూడునెల్లకే అమ్మ కడుపునపడ్డానుట – కనుక తాతయ్యపేరు (శేషాచలపతి) పెట్టాలని నాయనమ్మ పట్టుదల. అమ్మకి మగపిల్లవాడు పుడితే వేంకటేశ్వర స్వామి పేరు, ఆడపిల్ల పుడితే అలివేలుమంగతాయారు పేరుపెడతానని జానకమ్మ మొక్కుకుందిట. శాంతమ్మత్తయ్య విజయవాడ కనకదుర్గని దర్శించుకొచ్చిన మర్నాడే అమ్మకి నెలతప్పినట్లు ఉత్తరం వచ్చిందిట – అందువల్ల కనకదుర్గ పేరు – నాజూకుగా కనకదుర్గాప్రసాద్ అని పెట్టాలని ఆమె సలహా. మామయ్యలు అమ్మ తరఫువారు కాబట్టి 'ఛాయిస్' ఏమి లేదు. పేరులో ఏముంది – ఏపేరేమైతే ఏంలే అంటూ రఘుతాత ఏమి పట్టించుకోలేదు. ఏతావాతా అందర్నీ, తృప్తిపరిచే ఉద్దేశ్యంతో " వెంకటాచల కనకదుర్గా ప్రసాద్" అని నామకరణం చేశారు. పెద్దాపురం చాంతాడంత పేరు పెట్టి ఏ ఒక్క పేరుతో పిలిస్తే తక్కినవాళ్ళకి కోపమొస్తుందోనన్న ఉద్దేశ్యంతో – 'బుజ్జి చేతులు, బుజ్జి వేళ్ళు, బుజ్జి పెదాలు' అని మెచ్చుకుంటూ చివరికి నా పేరుని 'బుజ్జి'గా చిరస్థాయి చేశారు.

'కోలిక్' నెప్పులతో ఏడుస్తూండేవాడిని. ఎవరెత్తుకున్నా ఊరుకునేవాడిని కాదు. నాయనమ్మ ఎత్తుకుంటే మాత్రం నెప్పి చేతితో తీసి పారేసినట్లుండేది. ఎంతో హాయిగా వుండేది. ఏడుపు మానేసేవాడిని.

* * * * * * * * * *

ఎవరో తలుపు కొడుతున్న చప్పుడు.

"ఎవరది?" అంటూ శేషాచలపతి తలుపు తీయబోతున్నాడు.

"ఆపద్బాంధవా! శేషాచలవాసా! పరశువాక్కం వెంకటాచలపతీ! తీయవయ్యా తలుపూ " అంటూ ఇంకా తలుపు కొడుతున్నాడు రఘురామయ్య ఛలోక్తిగా. తలుపు తీస్తూనే ఆశ్చర్యపడుతూ " రావయ్యా రఘుకులతిలకా" అంటూ ఆహ్వానించాడు ఆప్యాయంగా చలపతి.

శేషాచలపతి తండ్రి హైకోర్టు లాయరుగా మద్రాసులో దాదాపు 30 సం. లు గా ప్రాక్టీసు చేశాడు. పరశువాక్కంలో ఉండేవారు. అందువల్ల పరశువాక్కం లక్ష్మయ్యగారని 'క్లైంట్సు' అందరూ పిలిచేవారు. ఆనామమే సార్థకమైంది. ఆ వారసత్వంలో వచ్చిన ఇంటిపేరు పరశువాక్కం. అసలు ఇంటిపేరు గంగలో కలిసిపోయింది. చెన్నరాష్ట్రం నుంచి విడిపోయి ఆంధ్రరాష్ట్రం ప్రారంభంమైన సందర్భంలో లక్ష్మయ్యగారి కుటుంబం విశాఖపట్నంకి మారింది. లక్ష్మయ్యగారు ప్రాక్టీసు మానేశారు. శేషాచలపతి చిన్నప్పటినుంచి విశాఖపట్నం లోనే చదివి ఎమ్.ఎ (ఫిలాసఫీ) డిగ్రీ సంపాదించి, ఆంధ్ర విశ్వవిద్యాలయంలో లెక్చరర్‌గా పని చేస్తున్నాడు. రఘురామయ్య తండ్రి స్టేషన్ మాష్టర్‌గా పని చేస్తూ విశాఖపట్నంలో మూడేళ్ళపాటుండి మళ్ళీ మరో ఊరికి బదిలీ అయింది. ఆ మూడేళ్ళలోనూ శేషాచలపతి, రఘు ఇంటర్మీడియట్, బియ్యే మొదటి సంవత్సరంలో క్లాసుమేట్సు. అదీ పరిచయం. ఆ తర్వాత ఇద్దరూ వియ్యంకులయ్యారు. రఘు బి.ఎ. పూర్తిచేసి పాలకొల్లు దగ్గర పల్లెటూళ్ళో పొలాలు చూసుకుంటున్నాడు. కనీసం ఏడాది కోమారు శేషాచలపతిని చూడ్డానికి రావడం, రెండు మూడు రోజులు సరదాగా గడపడం ఒక రివాజు అయిపోయింది. శేషాచలపతి, రఘులు దాదాపు 45 సం. ల వయస్సు. ఐనా ఏరా అంటే ఏరా అనుకునేటంత స్నేహం.

శేషాచలపతికి ఒక అమ్మాయి (శాంత), ఒక కొడుకు రాజారాం. శాంతకి పెళ్ళయి కాపరానికి వెళ్ళింది. రాజారాం ఎమ్.ఎ చదువుతున్నాడు. రఘురామయ్య భార్య జానకి, ఇద్దరు కొడుకులు. ఆఖరుది అమ్మాయి నీరజ. నీరజ బి.ఎ చదువుతోంది. శేషాచలపతికి గుండెపోటు వచ్చి, కొన్నాళ్ళు ఆసుపత్రిలో ఉండి ఇంటికి వచ్చేడని గాలి కబురు చేరగానే వెంటనే బయల్దేరి వచ్చేడు రఘురామయ్య.

"ఏమిట్రా చలం! నీకు ఈమధ్య 'హార్ట్‌ఎటాక్' వచ్చిందనివిన్నాను నిజమేనా? " రఘురామయ్య కుశల ప్రశ్న.

"నిజమే, చచ్చి బ్రతికేనురా" చలంగారి సమాధానం.

"ఛస్తే ఎల్లా బ్రతుకుతావురా! పూర్తిగా పోలేదన్నమాట" ఛలోక్తి విసిరేడు రఘురామయ్య.

"నీకర్థం కాదులేరా రఘూ" అన్నాడు శేషాచలం వాడితో వాదనెందుకులే అన్నధోరణిలో.

"నిజంగా నాకర్థం కాకే అడిగాను, చెప్పు" ప్రాధేయ పడుతున్నాడు రఘు.

"అయితే చెప్తాను విను" అంటూ ప్రారంభించేడు చలపతి.

"అప్పుడే పాఠం చెప్పి క్లాసు బయటికివచ్చేను. వరండాలో నడుస్తూ నా ఆఫీసుకి వెళ్తున్నాను. ఆ సమయంలో గుండెపోటు వచ్చి ధభీమని పడ్డాను. ప్రక్కనే నడుస్తున్న విద్యార్థులు కొందరు వెంటనే 'ఏంబ్యులెన్సు'ని పిల్చి కె.జి.హాస్పిటల్‌కి తీసుకెళ్ళారు. ఎమర్జన్సీ వార్డులో డాక్టర్లు పరీక్ష చేస్తున్నారు. స్పృహ లేదు. గుండె కొట్టుకోవడం లేదు. 'సి.పి.ఆర్' చేస్తూ వెంటనే 'బైపాస్ సర్జరీ'కి సిద్ధం చేస్తున్నారు. విచిత్ర మేమిటంటే డాక్టర్లు పడేపాట్లన్నీ చూస్తూ నా శరీరాన్ని కూడా చూస్తున్నాను ఆ సమయంలో" చాలా ఉత్సాహంగా చెప్తున్నాడు శేషాచలం.

"అదెలాగ సాధ్యం? నువ్వు చచ్చిపోయావు కదా! నిన్ను నువ్వు చూడ్డమేమిటి? " అంటూ ప్రశ్నించేడు రఘు అమాయకంగా.

"అదే గమ్మత్తు. నేను భౌతికంగా చనిపోయిందాకా అటువంటిది సాధ్యమని కలలో కూడా ఊహించలేదు" చలపతి సమాధానం.

"అయితే చెప్పరా విశేషం" ఉత్సాహం ఎక్కువౌతోంది రఘుకి.

"నా భౌతిక దేహం ఆపరేషన్ బల్ల మీద ఉంది. నేను ఆ గదిలోనే ఒక మూల తేలుతూ చూస్తున్నాను.హాఁ

"అంటే నేల మీద నిలుచోలేవన్నమాట" రఘు సందిగ్ధం.

హాఁనేలమీద నిలుచోగలను, గాలిలోను తేలగలను."

"లేదు. పైగా నా శరీరం స్పటిక రూపంలో తేటతెల్లగా (క్రిష్టల్ క్లియర్)గా ఉంది. భలే 'ఫీలింగు'"

# SKYLINE

## INTERNATIONAL TRAVEL CORPORATION

307 East 44th Street, Suite 514
New York, NY 10017

**LOW FARES GUARANTEED TO ANY DESTINATION WORLDWIDE ESPECIALLY T0 THE INDIAN SUBCONTINENT**

For More Information Please Call:
Mr. Vivian Rodrigues, President
Or Mel
Or Nick

Tel: (212) 573-9016
(212) 370-9392
Tlx: (ITT) 4941370
Fax: (212) 573-9012

Member of IATA



## A Message From The Bank Non-Resident Indians Like To Call Their Own....

**Watch Your NRI Deposits In India Grow Fast With Our Highly Competitive Interest Rates!**

EARN:

**Upto 17.92% Per Annum On Your Non-Resident Rupee (NRE) Deposits**
(Yield for a 5-year deposit with reinvestment plan)

**Upto 11.34% Per Annum On Foreign Currency Non-Resident (FCNR) Deposits**
(Yield for a 3-year deposit with reinvestment plan)

Your Deposits Are:

**REPATRIABLE.**
**FREE** of income tax and wealth tax in India.
**FREE** of gift tax for gifts to close relatives.

With our **Personalized Service** we can provide you with details on many more attractive schemes to suit your particular needs. Just contact any of our nearest overseas branches, or one of the 1900 branches in India.

बैंक ऑफ़ इंडिया
(भारत सरकार का उपक्रम)

**Bank of India**
(Government of India Undertaking)

**HEAD OFFICE:** Express Towers, Nariman Point, Bombay 400021, India
**NEW YORK BRANCH:** 277 Park Avenue, New York, NY 10172 • (212) 753-6100
**SAN FRANCISCO AGENCY:** 555 California Street, Suite #4444, San Francisco, CA 94104 • (415) 956-6326
**WEST INDIES BRANCH:** P.O. Box 694, Grand Cayman, Cayman Islands, West Indies

FOR FDIC INSURED LOCAL DEPOSITS & NON-RESIDENT INDIAN DEPOSITS:
PLEASE CALL OUR TOLL-FREE NO: **1-800-232-2828**

"నీ భౌతిక శరీరాన్ని వదిలి బయటికెందుకెళ్ళావు? వెళ్ళిన వాడివి మళ్ళీ వెంఠనే తిరిగి ఎందుకు రాలేకపోయావు?" 'క్రాస్ ఎగ్జామిన్' చేస్తున్నాడు రఘు.

"మరణించేదాకా చావంటే భయం. మరణించింతర్వాత ఎంత హాయిగా వుందో తెలుసా? మంచి గాఢ నిద్ర పట్టినట్లుంటుంది" మళ్ళీ ఈ ఊబిలోకి ఎందుకొచ్చి పడ్డానా అన్నట్లు ముఖం పెట్టాడు చలపతి.

"ఒక మూల చచ్చిపోయానంటున్నావు, మరో ప్రక్కన ఆపరేషన్‌కి డాక్టర్లు సిద్ధ పడుతున్నారంటావేమిటి! చచ్చినవాడిని ఆపరేట్ చేసి బ్రతికించగలరా డాక్టర్లు?" సీరియస్ క్వొశ్చన్ వేశాడు రఘు.

"నిజానికి అసాధ్యం. కానీ ఏమాత్రం వీలున్నా బ్రతికిస్తారు, అది డాక్టర్ల ధర్మం."

"ఆ తర్వాత ఏమైంది?"

"డాక్టర్లని బ్రతుమాలుతున్నాను – నన్ను బ్రతికించడానికి ప్రయత్నించ వద్దని, కాని వాళ్ళు నా మాట వినిపించుకోటం లేదు. వాళ్ళ భుజం తట్టే చెప్దామని భుజం తట్టితే నా చెయ్యి వాళ్ళ శరీరంలోకి వెళ్తోంది కాని వాళ్ళేమి 'ఫీల'వ లేదు. అప్పుడర్థమైంది నేను 'స్పిరిట్' రూపంలో ఉన్నానని. నేను వాళ్ళని చూడగలను కానీ, వాళ్ళు నన్ను చూడలేరని అర్థమైంది. "రఘురామయ్య వళ్ళు చెమటలు పడుతోంది.

"అంటే నువ్వు దెయ్యానివా?" అని ప్రశ్నించేడు భయపడుతూ.

"తెలీని వాళ్ళు అలాగే అనుకుంటారు. ఆత్మరూపంలో ఉన్నాను. ఇంగ్లీషులో 'ఏస్ట్రల్ బాడీ' అంటారు" తాపీగా వివరించేడు చలపతి.

"మరింతకీ మళ్ళీ ఎలా బ్రతికేవు?"

"అదో పెద్ద కథ."

"పర్వాలేదు చెప్పు." నాకు చాలా 'టైం' ఉందిలే. రెండు, మూడు రోజులు తిష్ట వేసి మరీ వెళ్తాలే అన్నాడు రఘు.

ఎక్కడికో వెళ్ళి వచ్చిన పద్మావతమ్మ రఘుని చూస్తూ "ఎప్పుడొచ్చారు అన్నయ్యగారూ" అంటూ పలకరించింది.

"పావుగంటయిందమ్మా. చలపతికి 'హార్ట్ ఎటాక్' వచ్చిందని చెప్తే చూసి పోదామని వచ్చా."

"భగవంతుడు కటాక్షించేడు. బ్రతికి బయట పడ్డారు." కన్నీళ్ళు పెట్టుకుంది పద్మ. చలపతి మళ్ళీ ప్రారంభించేడు. కాఫీ పట్టుకొస్తానంటూ పద్మావతి వంటింట్లోకి వెళ్ళింది.

"డాక్టర్లు బైపాస్ సర్జరీకి ప్రయత్నాలు చేయబోతూ ఏమాత్రం నాడి కాని, గుండె కొట్టుకోవడం కాని సూచనలు లేక పోవడంతో వారి ప్రయత్నాన్ని విరమించుకుని నా మొఖాన్న గుడ్డపరచి 'మోర్గ్'కి పంపబోతూ పద్మకి రాజారాంకి కబురు పంపేరు. ఇంతలోకే బ్రహ్మాండమైన వెలుతురుతో నిండిన ఒక వ్యక్తి వచ్చి నన్ను తీసుకెళ్ళేడు."

"ఎక్కడికి తీసుకెళ్ళేడు?" రఘు వేసిన అడ్డు ప్రశ్న.

"హాయిగా ఉండే వెలుతురి ప్రదేశానికి. చాలా పొడుగైన కాంతి సొరంగం ద్వారా పయనించేం."

"నడిచే వెళ్ళేరా?" రఘు ప్రశ్న.

"అక్కడ నడిచే ఇబ్బంది లేదు. ఫలానా చోటుకి వెళ్ళాలి అంటే, మరు క్షణంలో అక్కడుంటాం. కాని పక్షి ఎగిరి నట్లుగా 'ఫీలింగు'" అన్నాడు చలపతి.

"మరి అక్కడ నీకు తెలుసున్న వాళ్ళెవరినైనా చూచేవా?" రఘులో ఆతృత ఎక్కువౌతోంది.

"ఇక్కడ చనిపోయిన వాళ్ళలో చాలామంది అక్కడే వున్నారు."

"కొంతమందే వున్నారంటున్నావు! మరి తక్కిన వాళ్ళ సంగతేమిటి?" రఘు వేసిన చమత్కారపు ప్రశ్న.

"కొంత మంది మరో జన్మెత్తి భూలోకానికి వచ్చేరు. మరికొందరు ఇంకా పైలోకాలకి వెళ్ళారు."

"మరి అక్కడున్న వాళ్ళెలాగుంటారు?"

"అందరూ వెలుతురి రూపంలో ఉంటారు, కాని దేహాకృతిలో కనిపిస్తారు."

"నిన్నెవరైనా గుర్తించేరా?" అడిగేడు రఘు.

"అందరూ గుర్తించేరు. అప్పుడే ఎలాగొచ్చేవని?" కొందరు ప్రశ్నించేరు.

"అంటే అక్కడ కూడా ద్వేషులున్నారన్నమాట?" భూలోకంలో నున్న 'జెలసీ'ని పురస్కరించుకుని రఘు వేసిన ప్రశ్న.

"అబ్బే, అటువంటి ద్వేషాలు లేవక్కడ. అందరూ ప్రేమ స్వరూపులు. భూలోక ప్రజలకంటే అతి ఉన్నతమైన విజ్ఞానులు." ప్రేమ భావంతోనే చెప్పాడు చలపతి.

"అంటే ప్రేయసీ ప్రేమికులు జంటలుగా తిరుగుతుంటారా!" చిన్ననాటి కాలేజీలో ప్రేమ కలాపాలు జ్ఞాపకం చేసుకుంటూ వేసిన రఘు ప్రశ్న.

"ఒరే రఘూ! నీకెప్పుడూ అవే ఆలోచనలురా! ప్రేమ అంటే ప్రేయసీ ప్రియుల మధ్య ఉండే 'లస్టీ లవ్' కాదురా. ఏ వస్తువుని చూసినా, ఏజంతు జాలాన్ని చూసినా ఏ ఒక్కరు ఇబ్బందిలో ఉన్నా – వారిమీద జాలి, అనురాగం – ఇవన్నీ ప్రేమ కిందే వస్తాయి – అటువంటి ప్రేమ అక్కడుండేది." వివరించేడు చలపతి.

"మరింతకీ మళ్ళీ వెనక్కెలా వచ్చేవో చెప్పలేదు." రఘు ప్రశ్న.

"మరి చెప్పనిస్తేనా నన్ను? రామాయణంలో పిడకల వేటలాగ ప్రతీవాక్యానికి నువ్వో ప్రశ్న వేస్తున్నావు?" అన్నాడు చలపతి.

"అడ్డగించనులే చెప్పు."

"ఆలోకంలో ఉన్న వాళ్ళందరూ వెలుతురుతో గూడిన వేర్వేరు కుటీరాల్లో ఉన్నారు. అందరూ ప్రేమ స్వరూపులే. చక్కటి తోటలు. హాయినిగొలిపే చక్కటి సంగీతం" చెప్పుకుపోతున్నాడు చలపతి.

"ఆ కాంతి మయంలో కాంతలెవరేనా ఉన్నారా?" ప్రాసతో కూడిన రఘు వేసిన ప్రశ్న.

"అక్కడ ఆడా, మగా బేధం లేదు. అందరూ కాంతి రూపంలోనే ఉంటారు, కాని తెలిసిపోతుంది ఎవరైనది."

"యమధర్మరాజుని చూసేవా?" చావుతో యమధర్మరాజుని లంకె వేసిన ప్రశ్న.

"లేదు మొదట్లో వెలుతురిలా వ్యక్తి నన్ను తీసుకెళ్ళాడని చెప్పానే, అతడే మనవాళ్ళు చెప్పే చిత్రగుప్తుడు."

"అంటే నిజంగా యమధర్మరాజు, చిత్రగుప్తుడు ఉన్నారన్నమాట!" ఆశ్చర్యపడుతూ అడిగేడు రఘు.

"ఆ వున్నారు. కాని మనవాళ్ళు సృష్టించిన భయంకర రూపంలో లేరు. వారు కూడా శాంతి స్వరూపులు. గమ్యస్థానం చేరగానే 'చిత్రగుప్తుడు' చిఠా తిరగేయడం ప్రారంభించేడు. నేను పుట్టిన సమయం నుంచి చనిపోయినదాకా చేసిన మంచి పనులు, చెడ్డ పనులు 'కంప్యూటరు స్పీడు'లో తిరగేశాడు. నేను ఎమ్.ఎ చదవకముందు బడిపంతులుగా పనిచేసిన ఏడాది లెఖ్ఖలు 'టూషన్' చెప్పేవాడిని. అప్పుడు ఒక బీద విద్యార్థికి ఊరుకే పాఠం చెప్పడంపోయి తక్కిన వాళ్ళ దగ్గర తీసుకున్నట్లే 'ఫీజు' గుంజానుట. ఆ అబ్బాయి మనసు చాలా నొచ్చించేనుట. అది పాపం క్రింద జమకట్టేడు. ఒకనాడు మూడేళ్ళ పిల్ల తీర్థంలో తప్పి పోయి ఏడుస్తుంటే దగ్గరికెళ్ళి, మీ అమ్మ కొట్లో ఏదో కొనడానికి వెళ్ళింది, పది నిమిషాల్లో తల్లి కూడా పిల్లని వెతుక్కుంటూ వచ్చింది. ఆ సంఘటన నేను అంతగా పట్టించుకోలేదు. కాని 'చిత్రగుప్తుడు' ఆ సంఘటనకి చాలా మార్కులు 'పుణ్యం' క్రింద జమకట్టేడు. ఇలా చిన్న చిన్న వ్యవహారాలు కూడా లెఖ్ఖకట్టి చివరకి – 'నీకు పాపం కన్న పుణ్యమే ఎక్కువ లభించింది. కాబట్టి నీకు ఆలోచించుకుందుకు కొంత గడువు ఇస్తున్నాను. ఇక్కడ ఈ 'ఏస్ట్రల్ లోకంలో' వుంటావా? లేక నీ దేహంలోకి వెళ్తావా?" అని అడిగేడు.

"ఇక్కడే ఉండిపోతా"నన్నాను.

"మళ్ళీ మరోసారి ఆలోచించు. నీ భార్య పద్మావతి తాను సర్వం పోగొట్టుకున్నానని లబోదిబో ఏడుస్తోంది. ఇంకా చదువు పూర్తికాని కొడుకు రాజారాం 'తన సంగతేమిటని' నీకోసం బాధపడుతున్నాడు" అని మరో 'ఛాన్సు' ఇచ్చేడు 'చిత్రగుప్తుడు'.

"నేను లేకపోతే పద్మ ఎలా జీవితం గడపగలదు? రాజారాం చదువు పూర్తయి, వాడినో ఇంటివాడిని చేసేదాకానైనా ఉండకపోతిని" ఇటువంటి ఆలోచనలు జ్ఞాపకమొచ్చాయి. నా అహంకారము, బాంధవ్యాలు మళ్ళీ నన్ను వెనక్కి లాగేయి. నా శరీరంలోకి వెళ్ళి పోతానన్నాను.

# When you journey home, discover the India you've never seen.



India beckons you home with the promise of reunions and remembered places. It is a chance to visit the scenes of stories passed down through the generations. And trace the steps of your forefathers through the ancient monuments and temples of your heritage.

India takes you on an adventure through history and tradition, culture and custom. A journey that reaches from the heights of the Himalayas to the beaches of Goa. From modern Bombay to the sands of Rajasthan. A journey from past to present that enriches your future.







**india**

**Experience the adventure**

☐ **Yes! Please send me information on the India I've never seen before.**

Name ____________________

Address ____________________

City ____________ State ______ Zip ______

Mail to: Government of India Tourist Office
30 Rockefeller Plaza, 15 North Mezzanine
Dept. MH, New York, NY 10112

Or call: New York 212-586-4901
Los Angeles 213-380-8855

అలా అన్నానో లేదో 'మోర్గ్'కి తీసుకెళ్ళే 'స్ట్రెచర్' మీద తెలివి వచ్చింది. డాక్టర్లంతా ఆశ్చర్యపోయారు.

"చచ్చి బ్రతకడమంటే ఇదేన్నమాట!" అప్పటిదాకా నోరు తెరుచుకుని వింటున్న రఘు ప్రశ్నించేడు.

"అన్నమాటే!" అన్నాడు చలపతి.

"ఏమిటి అన్నమాట అంటున్నారు?" కాఫీ కప్పులందిస్తూ అడిగింది పద్మ.

"నా 'హార్ట్ ఎటాక్' విషయం చెప్తున్నాలే" అన్నాడు చలపతి.

"కాస్త పుణ్యానికే ఇంత ప్రాముఖ్యత ఉందన్నమాట" డౌట్ ఎక్స్‌ప్రెస్ చేశాడు రఘు.

"అవును. ఆ సంఘటన నాలో ఎంతో మార్పు తెచ్చింది. ఏమాత్రం వీలున్నా ఇతరులకి సాయం చేయడం నేర్చుకున్నాను. మనుషుల వేషాలు చూసి ఎక్కువ తక్కువ భావాలు ఏర్పరుచుకోవడం మానుకున్నాను. మానవులందరూ ఒకే ఆత్మ స్వరూపులు వివిధ దేహాలలో ఉన్నారని అర్థం చేసుకున్నాను. మరణం అంటే భయం పోయింది. మృత్యువు శరీరానికి తప్ప ఆత్మకి కాదని అర్థమయింది. మనశరీరాలన్నీ కాంతి కిరణాలతో చేయబడ్డాయని బోధపడింది." ఇంకా చెప్పబోతున్నాడు చలపతి.

"మరయితే ఇలా స్థూలకాయంలో ఎలాగున్నాము?" మరో ప్రశ్న.

"సినిమా హాల్లో తెరమీద పడేవి కాంతి కిరణాలే కదా? మనం బొమ్మలెలాగ చూస్తున్నాము?" ఎదురు ప్రశ్న వేశాడు చలపతి.

"అది సినిమా. దానికి దీనికి లంకె పెడతావేమి?" నువ్వు సమాధానం చెప్పలేవులే అన్నట్లుగా.

"విశ్వం అంతా కాంతిమయం. కాంతి కిరణాల తరంగాలు (vibrations) కొంత పద్ధతిలో కుదింపబడ్డం మూలాన మనుషులు, చెట్లు, మృగాలు, కొండలు ఇలాగ వివిధ రూపాలు దాల్చాయి."

"ఇదంతా నాకు అయోమయంగా ఉంది" ఇదంతా 'నాన్‌సెన్స్' అన్న ఉద్దేశ్యంలో రఘు.

"అవున్రా, ఎవరైనా తమంతట తాము అనుభవిస్తే తప్ప అర్థం చేసుకోడం కష్టం."

* * * * * * * * * * *

హార్ట్ ఎటాక్ జరిగిన 10సం. ల తరవాత రాజారాంకి పెళ్ళి చేశాడు శేషాచలం. చిన్ననాటి స్నేహితులు వియ్యంకులయ్యారు. రఘు కూతురు నీరజ, శేషాచలపతి కోడలయింది. కానీ కట్నం లేకుండా పెళ్ళి జరిగింది. అదే హార్ట్ ఎటాక్ ముందయితేనా గుంజి గుంజి కట్నం తీసుకుని వుండేవాడు. నీరజ మంచి గుణవంతురాలు. బి.యే పాసయింది. కోడల్ని అమ్మా, నీరజ తల్లీ అనే సంబోధించే వాడు శేషాచలపతి.

నీరజ కాపరానికొచ్చి దాదాపు 8సం.ల తర్వాత రాజారాంకి వారసులుండరేమోనని, తన వంశం తనకొడుకుతోటే అంత మవుతుందో అనే సంశయం మనస్సులో పీకుతుండేవి శేషాచలానికి. కొడుకుని, కోడల్ని తీర్థయాత్రలకి పంపేడు. ఎంతోమంది డాక్టర్లని సంప్రదించేరు. నీరజలో ఏమి లోపం కనపడలేదు. "దేనికేనా నోచుకుని ఉండాలి! మన పూర్వజన్మ సుకృతం" అని సముదాయించుకునే వారు శేషాచలం, పద్మావతులు.

* * * * * * * * * * *

నాకు 5 నెలల వయస్సు వచ్చింది. అందర్నీ గుర్తు పట్టే శక్తి వచ్చింది. ఒకనాడు పద్మావతినాయనమ్మ నన్ను కాళ్ళవేసుకుని ముద్దువాడుతోంది. నేను 'ఊ' అంటే తనూ 'ఊ' అంటోంది. నేను నవ్వితే తానూ నవ్వుతోంది. కంటి రెప్పలు వాల్చకుండా అదే పనిగా చూస్తున్నాను.

"ఏమిట్రా బుజ్జీ అలా చూస్తున్నావు!" అంటోంది నాయనమ్మ.

"నేను బుజ్జినా! నీ పని చెప్తానుండన్నట్లుగా ఉన్నట్లుండి చుయ్యని పిచికారీ కొట్టాను. కొంచెం విసుక్కుంది, కాని "పిచ్చి నాగన్న వాడికేం తెలుసు" అని సముదాయించుకుని, నన్ను శుభ్రం చేసి, తను చీరమార్చుకుని వచ్చి మళ్ళీ నన్ను ఒళ్ళో వేసుకుంది. కొంతసేపటికి నాకు తెలియకుండానే నిద్రపోయాను. ఉయ్యాలలో పడుకోబెట్టి నాయనమ్మ ఏదో పనిచేసుకుంటోంది.

చావంటే భయం లేదు శేషాచలపతికి. కాని కుటుంబం మీద మమకారం పోలేదు. కొడుకు ఐ.ఏ. యస్ పాసయి తూర్పు గోదావరి జిల్లాకి కలక్టరయ్యాడు. కాకినాడలో పెద్ద బంగళా, నౌకర్లు, చాకర్లు ఎంతో బాగుంది. మూడేళ్ళ క్రిందట రిటైర్ అయి రాజారాం దగ్గరే వుంటున్నాడు చలపతి భార్యతోబాటు. రామా, కృష్ణా అంటూ జపం చేసుకోడం, ఫిలాసఫీ పుస్తకాలు చదువుకోడం, వీలున్నప్పుడు సంఘ సేవ కార్యక్రమాల్లో పాల్గోవడం పరిపాటయిపోయింది.

రోజులాగే ఒకనాడు కాసేపు నడచి వద్దామని బయల్దేరాడు. రెండు మైళ్ళు నడచి వెనక్కి తిరిగి వస్తూ రోడ్డు మళుపులో రోడ్డుకి ప్రక్కగా నడుస్తున్నా, ఒక మాయదారి లారీ టైరు పగిలి అనుకోకుండా వచ్చి థపీమని గుద్దింది. సడన్ బ్రేకు వేశాడు లారీ డ్రైవరు. కానీ లాభం లేక పోయింది. ఆ అదురికి శేషాచలం పది గజాల దూరంలో పడ్డాడు. బాహ్యంగా దేహానికి కేమీగాయాలు కనపడలేదు. కాని శేషాచలం మన లోకం విడిచేడు.

* * * * * * * * * * *

ఉయ్యాలలో పడుకున్న నేను 'కెవ్వు' మన్నాను.

"అయ్యో పాపం ఏదో కల వచ్చినట్లుంది బుజ్జికి, దడుసుకున్నాడు." అంటూ నాయనమ్మ హృదయానికి అద్దుకుంది. ఎంత హాయిగా ఉందో చెప్పలేను.

కొంచెం సేపట్లో ఏడుపు మానేశాను. నాకు ఎన్నో ఆలోచనలు... కాని మాటల్లో చెప్పే శక్తి ఇంకా రాలేదు.

నా క్రిత జన్మలో కోడలే ప్రస్తుతం మా అమ్మ అయింది. నా భార్య మీద ఇంకా మమకారం పోలేదు. అందుకే నాయనమ్మ ఒళ్ళో వుంటే హాయిగా ఉండేది. నాకు మాటలు వచ్చి నాయనమ్మే నా పెళ్ళాం అంటే "తప్పు వెధవా, అలా మాట్లాడకూడదు" అని అమ్మో, నాన్నో చంప పగిలేటట్లు కొట్టేవారే. పేరు పెట్టడానికి తాతయ్యనే ఈ జన్మలో నీకు మనవడి నయ్యేనంటే ప్రేమగా చూసే నాయనమ్మ కూడా నమ్మదు.

ఒక్కొక్కసారి అనుకోకుండా మనస్సు ఎవరిమీదో లగ్నమవుతుంది. దానికి ప్రత్యేక కారణమంటూ కనపడదు. మోహం, అనురాగం మగవారి సొత్తే కాదు. స్త్రీలకి కూడా వర్తిస్తుంది. ఎటొచ్చి సంఘ నియమాలని బట్టి, పరిస్థితులని బట్టి, సిగ్గు మూలంగా వారు బాహ్యంగా వారి ఉద్దేశాలని తెలియ పర్చడానికి వెనకాడతారు. ఈ జన్మలె జరిగే ప్రతీ విషయం మన పూర్వ జన్మ భాంధవ్యాలు, వ్యామోహాలు అర్థంకాక వ్యక్తులను "ఫలానావారి అబ్బాయి దాసీదానితో తిరుగుతున్నాడనో, లేక ఫలానా ఆయన పెళ్ళాం దర్జీవాడితో లేచిపోయిందనో" అని నానా మాటలు ఆడిపోసుకుంటారు.

చావు శరీరానికి తప్ప ఆత్మకికాదని, శరీరం వదలిన తర్వాత మన పూర్వ జన్మ శుకృతం వల్ల తల్లిదండ్రులనెంచు కోవచ్చనని, అనుభవించినవారికే తప్ప వేరే వాళ్ళకర్థం కాదు. కొన్నాళ్ళకి నాయనమ్మ పోయి, ఎక్కడో పుట్టి మళ్ళీ ఈ జన్మలో నా భార్య అవుతుందంటే అతిశయోక్తి కాదేమో!

కొన్ని నెలల తర్వాత పరిసరాల ప్రభావం వల్ల క్రమక్రమేణా పూర్వ జన్మ సంగతులు మర్చిపోయాను. మళ్ళీ ప్రస్తుతపు జన్మ, నాన్న, అమ్మ, నాయనమ్మ, అంతా కొత్త భాంధవ్యాలు. ఇదే జీవిత వలయం. మమకారాలే మరో జన్మకి కారణం.

Never tell of a man if you do not know it for a certainty; and if you know it for a certainty, then ask yourself, "Why should I tell it?"

Tell a man something is bad, and he's not at all sure he wants to give it up. Describe it as stupid, and he knows it's better part of caution to listen.

You'll break the worry habit the day you decide you can meet and master the worst that can happen to you.

-Collected by: K. Prabhakar

# THE WORLD TELUGU CONVENTION
## & 9TH TANA CONFERENCE




**July 1st to 5th 1993**
at **Nassau Coliseum**, Long Island, NY
*Co-Sponsored by:*
*World Telugu Federation*
*Hosted by:*
*Telugu Association of North America*




మా తెలుగు తల్లికి మల్లెపూదండ
మా కన్నతల్లికి మంగళారతులు
కడుపులో బంగారు, కనుచూపులో కరుణ
చిరునవ్వులో సిరులు దొరలించు మాతల్లి
రుద్రమ్మ భుజశక్తి, మల్లమ్మ పతిభక్తి
తిమ్మరుసు ధీయుక్తి, కృష్ణరాయల కీర్తి
మా చెవుల రింగుమని మారుమ్రోగేదాక
నీ పాటలే పాడుతాం నీ ఆటలే ఆడుతాం
జై తెలుగు తల్లీ, జై తెలుగు తల్లీ!

The above list of WTC '93 managers is incmplete. For monthly updates read TANA PATRIKA. If you do not receive TANA PATRIKA , please write for FREE subscritption to :
TANA, PO Box 1827, Troy, MI 48098

## Committee Chairpersons

**PRESIDENT & CONVENOR**
Satyanarayana Nallamothu, MD
3478 Lone Pine Rd, West Bloomfield, Mi 48323
Tel. & Fax. (313)851-0211
**COORDINATOR & CHAIRMAN OF STEERING COMMITTEE**
Gaddam Dasaratharam Reddy, MD
P.O. Box 441, Syosset, NY, 11791
Tel. (516) 364-3088
**Co-Coordinator & Finance**
Radhakrishna Murthy, MD
Tel. (516) 979-7171
**Co-Chairs, Finance**
Mohan Rao Badhey, MD
Tel. (516) 496-8677
Vrudhula Rayudu
(310) 924-7776
Kocherlakota Krishna, MD
(908) 937-0404
**Co-Coordinator and Commerce**
Kidambi Raghunath
Tel. (908) 463-0876
**REGIONAL VICE PRESIDENT**
Krishna M Vempaty
(718) 380-3834
**CULTURAL**
Swamy Dukkipati, MD
Tel. (718) 429-9679
Ramakrishna Chalikonda
Tel. (908) 937-6991
**RECEPTION**
Janaki Rao
Tel. (516) 734-0125
**CATERING**
Nirmala M. Shastry
Tel. (516) 499-9096
Vijaya Dukkipati
(718) 429-9629
**ARTS & CRAFTS**
Krishna Vemuri
Tel. (908) 249-8468
Bhavaraju Murthy
Tel. (201) 778-8266
**POETS & WRITERS**
Padma Sodum, MD
Tel. (516) 496-7687
**VENUE & PUBLICITY**
Prasad Chalasani, MD
Tel. (516) 922-1639
**SOUVENIR**
Nehru E Cherukupalli
Tel. (516) 938-8727
VN. Prakash
Tel. (718) 507-1222
**TRANSPORTATION**
Sivannarayana Paturi, MD
Tel. (516) 437-1280
**CONTINUING MEDICAL EDUCATION**
Dattatreya Nori, MD
Tel. (914) 723-6526
Lingam Suryanarayana, Vice Chancellor, University for Health Sciences, Vijayawada, AP
**SOCIAL PROGRAMS**
Subhadra Nori, MD
Tel. (914) 723-6526
**VEDIC Joint Chair**
Sastry Kambhampati
Tel. (908) 396-3941
**COMMERCIAL EXHIBITS**
Krishna Polavarapu
Tel. (516) 627-8847
VN Prakash
Tel. (516) 293-2208
**SCIENTIFIC AFFAIRS**
P.S. Rao
Tel. (914) 624-8393
**AWARDS**
Raghava Rao Polavarapu, MD
Tel. (516) 621-0346
**BUSINESS PROJECTS**
Prasad Chalasani, MD
Tel. (516) 621-0346

## FEW HIGHLIGHTS

WTC '93 / TANA proudly presents the glory of Telugus and their vision for the new century.
We set our sights on the fast changing world and the new century. We call upon every Telugu person to make WTC '93 the most innovative, productive and enjoyable.

**• A Business seminar: on July 1st, '93 This exclusive business seminar will be held at Marriott Hotel. Sponsored by Long Island Business groups, AP business organisations, Local University and United Nations Development organisation.**
*** Small business trade show**
*** Establish international business forum for participants**
*** Establish sister territory relationship between AP and Long Island, NY.**

- Andhra Vaibhavam exhibit & Film
- Andhra Vaggeyakarula Mahasabhalu.
- International Telugu Youth Conference. honoring the most accomplished youth in academics and other
- International Telugu Poets Conference. *Bhuvana Vijayam for 4 days.*
- International Telugu Writer's, Journalists & such Conferences.
- Meeting of all alumni of Colleges & Universities of Andhra Pradesh.
- Honoring the distinguished Telugus in the world.
- 3 day CME Seminar. Co-sponsored by University of Health Sciences, A.P.
- Woman's Forum - Co-sponsored by Akhila Bharata Mahila Mandali. Woman's role in the changing world. Honoring the women leaders in various fields.
- Exciting Cultural programs
- Intern'l Vedic/Sanskrit Scholars Conference.

## VENUE & ACCOMODATIONS

- Nassau Coliseum is the primary location.

*•The biggest convention facility in metro New York with capacity of over 18,000. In addition to the main arena (auditorium) there is a 64,000 Sq. Ft exhibit hall and dining area. Parking facility for 8,000 cars.*

- Hofstra University, next door.
- Long Island University, CW post campus
- Adelphi University

*All above have excellent meeting rooms and dormitories*

MARRIOTT hotel is the flagship luxury hotel next to the coliseum. Many luxury Hotels and budget hotels are in the area. Transportation is available from all the above facilities to the coliseum and from Laguardia and John F. Kennedy Airports.



## SOUVENIR

1. The souvenir will contain articles on all aspects of Telugu all over the world. Articles on culture, literature, art, religion sociology, science, medicine other areas. Short stories or poems depicting the immigrant Telugus will also be considered. Good quality photographs.
2. Articles on the past, present and future of immigrant Telugus in general.
3. All Telugu associations are requested to send information or an article detailing the history of their association.

**.Deadline for receipt of all material is January 31, 1993.**

Mail to: Nehru E. Cherukupalli
89 Stephen St, Levittown, NY 17756


**Please support through advertising**

| | | |
|---|---|---|
| FULL PAGE Gold | Rs. 15,000 | $1,000 |
| FULL PAGE Silver | Rs. 12,000 | $ 750 |
| FULL PAGE Regular | Rs. 10,000 | $ 500 |
| HALF PAGE Regular | Rs. 6000 | $ 300 |

**Double fold gold, Double fold Silver, back page, inside of front & back covers** & special interest please call: VN Prakash at (718) 507-1222 , or Kidambi Prasad at (313) 851-0211


## WTC '93 Donation & Registration Form
### July 1st to July 5th, 1993

Last Name________________ First Name________________ MI_____ | Food Preference: Veg / Non Veg

Spouse's Name________ ________________ MI_____ | Veg / Non Veg

Address______________________________

City:________________ State:________ Zip :________

Phone (Day)________________ Fax.________________

Phone (Evening)______________________________

Children's Name (s) : Age Sex *(please circle one)* | Food Preference

________ ________ ( Male/Female) | Veg / Non Veg

________ ________ (Male/Female) | Veg / Non Veg

________ ________ (Male/Female) | Veg / Non Veg

________ (Male/Female) | Veg / Non Veg

**Donations:**

| | | | | |
|---|---|---|---|---|
| ( ) Co-Sponsor | $10,000 and above | | | |
| ( ) Grand Benefactor | $ 5,000 | to | 9,999 | |
| ( ) Benefactor | $ 3,000 | to | 4,999 | |
| ( ) Grand Patron | $ 2,000 | to | 2,999 | |
| ( ) Patron | $ 1,000 | to | 1,999 | |
| ( ) Donor | $ 500 | to | 999 | |

****** All donors are honored guests requiring no registration. Special banquest in honor of all donors on July 1st evening***

**Registration**

| | Before Jan 31,93 | Jan 31,93 To April 30, 93 | At time of Convention |
|---|---|---|---|
| **Family** | $250 | $275 | $325 |
| **Single Members** | $125 | $150 | $175 |
| **Students** | $ 80 | $ 80 | $ 80 |

*Special rates for guests from India*

| | | | |
|---|---|---|---|
| **Family** | $100 | $125 | $125 |
| **Single** | $ 50 | $ 50 | $ 60 |

***Registration includes:***
Convention activities , souvenir and Food.

Please send your **tax deductible contributions** and registration forms to:
**TANA-WTC '93.** Meka Venkatanarayana, Treasurer, PO Box 6, Leonia, NJ, 07605, USA, Tel# (201) 947-0910
If anyone is unable to pay the registration fee please call/write to: TANA PO Box 1827, Troy, MI 48098


RESERVE THE SPACE

## COMMERCIAL STALLS

***Can you beat the business at WTC '93?***

Gold & Diamond Jewelry: ~~$3,000~~
(Special Stalls) Call for PRICE
Non Jewelry: $1,500
Charity / Non Profit: $500

**Information and special needs:**
Krishna Polavarapu (516) 627-8847
Kata V.R. (504) 888-0901
Subba Rao Dama (718) 526-5467


## EXCITING CULTURAL PROGRAMS

**Our Heritage....Your Talent**

*** Dances * Ballet ***
**Melos * Dramas * Music * Operas**

**Do you want to stage a drama? a dance show? sing?**

Note: • group performances preferred
• All catagories have competition
• Drama limited to 45 minutes
• Drama exclusively prepared for WTC '93

More Information next issue.Contact:
Ramakrishna Chalikonda (908) 937-6991
Mahesh Saladi (516) 328-6411

## ART EXHIBIT

Creative art, Photography, paintings.
Reserve your space.
*call* Krishna Vemuri (908) 249-8468

## TANA YOUTH COMMITTEE

Needs chairpersons & Volunteers for WTC 93 Conference. If you are interested, call Ram RaoRes: (201) 691-6959, Work: (908) 850-2980

Activities to Join

1. Panel Discussions/Debate Forums (Dating, Marriage, Choosing a College, Getting Jobs, Racial Discrimination, Drugs/Alcohol Abuse etc.)
2. Cultural Talent Contest (Indian Dances/Songs)
3. Fashion Show (Model outfits of various states of India)
4. Indian Variety Talent Show (On Main Stage)
5. Game Shows (Dating Game, Indian History Quiz, Pictionary etc.)
6. Sport Activities

## WTC Science and Technolgy Committee

1. recognizes all Asian Americans of Telugu origin who came before 1960 and plans to honor them at WTC. Please send a brief resume for inclusion in the souvenir/pamphlet.
2. invites academic/research oriented biomedical, basic scientists, engineers, business, law and pharmaceutical professionals who can train summer students (6 wks. Jul-Aug, 93) to register with us.

Please call Dr. P.S. Rao (914) 624-8393 for further inforamation.

WTC'93/9th TANA Conference is organized in cooperation with TFAS and many other Telugu organizations.

CALL RAO AND UDESHI ASSOCIATES

FOR

LIFE INSURANCE

HEALTH INSURANCE

CHILDREN EDUCATION

DISABILITY INSURANCE

MORTGAGE INSURANCE

CALL RAO AT (908)-238-4458

UDESHI AT (908)-297-5908

## FIND OUT WHAT YOU SHOULD KNOW ABOUT MONEY MANAGERS. INCLUDING WHETHER YOU NEED ONE.

Investment decisions have become more complex and more people are looking to improve the return on their investments by seeking the expertise of professional money managers.

But how do you know if you need one? How do you choose the right one? And then how do you monitor their performance?

These questions and many more are answered in Shearson Lehman Brothers' special report on professional portfolio management.

Since 1973, our Consulting Services Division has advised thousands of investors. And referred over $50 billion of their assets to professional portfolio managers.

So if you have a portfolio of $50,000 to $50 million, call for our valuable new report.

SHEARSON LEHMAN BROTHERS

AMERICAN EXPRESS

**CALL: 1 (800) 457-5646**

FOR OUR SPECIAL REPORT ON MONEY MANAGERS

Member SIPC ©1990 Shearson Lehman Brothers Inc

పేపర్లలో ప్రకటనలు చూడడం, చదవడం మా యింట్లో గొప్ప సరదా - అందులో ఏది బావుంటే దాని గురించి మాట్లాడేసుకోవడం కూడా మాకలవాటు.

ఓ బూట్ల కంపెనీవాడు యీ యావత్ప్రపంచం మా పాదాల దగ్గిర వుంది అనే స్లోగన్ వేశాడు. మీ పాదాల దగ్గిర అంటే బావుంటుంది కదా అన్నాన్నేను. జోళ్ళు మావి, పాదాలు మీవి కనుక మా జోళ్ళు వాడితే ప్రపంచం మీ పాదాల దగ్గిర వుంటుందని వాడి చమత్కారం. ఇందులో జోక్ ఏవిటంటే జోళ్ళు తొడుక్కోకపోయినా యీ ప్రపంచం మీ పాదాల వెంటే వస్తుంది. మంచి జోళ్ళు తొడుక్కుని నడుస్తూ వుంటే మబ్బుల మీంచి, సబ్బు బుడగల మీంచి, నీటి తరగల మీంచి నడుస్తున్నట్టుగా వుంటుంది. స్పాంజి రబ్బరు జోళ్ళు వేసుకుని నడుస్తుంటే ఏ రంభా, వూర్వశి, మేనక, తిలోత్తమల మీంచి నడుస్తున్నంత ఖులాసాగా వుంటుంది.

ఎన్నిమార్లు చూసినా ఎంతో సంతోషంగా, గొప్పగా వుండేది హార్లిక్స్ వాళ్ళ అడ్వరైజుమెంటు - కన్న కలలు ఫలించాయి. తల్లీ కొడుకుల సమాగం - ఆ తల్లి మనందరికీ తల్లిలాగ అనిపిస్తుంది. ఆ కొడుకు యూనిఫాంలో గాంభీర్యం, తల్లిని చూడగానే మొహంలో మెరిసే చిరునవ్వు, చేతిలో సూటుకేస్ ఎన్నిసార్లు చూసినా మళ్ళీ మళ్ళీ చూడాలనిపిస్తుంది. తమ దగ్గర లేకపోయినా యిన్నేళ్ళూ కొడుకుని హార్లిక్స్ ఆదుకుందని ఐడియా. ఇంత మంచి అడ్వరైజ్‌మెంట్ ఎప్పుడోగాని రాదు.

ఏనుగుల బొమ్మ ఎప్పుడు చూసినా ముచ్చటగా వుంటుంది. అడివిలో ఏనుగుల గుంపుని జెమినీ టీ వాళ్ళు చూపిస్తారు. చక్కని తాజా టీ, మంచి హుషారునిస్తుంది. టీ తాగాక ఏనుగెక్కినంత సంబరంగా వుంటుందేమో - ఏనుగు బొమ్మలు మాకు చాలా యిష్టం. ఏనుగమ్మా ఏనుగు ... ఏనుగు మీద రాముడు ఎంతో చక్కని దేవుడు — దేవుడమ్మా దేవుడు ... ఏనుగుని మొసలి పట్టుకుంటే దాన్నే గజేంద్రమోక్షం అన్నారు కదా! లావొక్కింతయు లేదు అన్నాడు గజేంద్రుడు. గాని మొసలికి 'లా' తో పనేవిటి?

మీరు గృహ నిర్బంధంలో వున్నారు (యు ఆర్ అండర్ హౌస్ అరెస్ట్) మా టీ.వీ. కొంటే అంటాడు సియర్స్ ఎల్కాట్ టి.వి. వాడు. సవుండు స్పష్టంగా, బొమ్మ నిర్దుష్టంగా వుండడం చేత మీరు టి.వి. ఎదురుగా హవుస్ అరెస్ట్‌లో వున్నట్లు వుండిపోతారని చమత్కారం. అడ్వరైజ్‌మెంట్లకు, చమత్కారానికి బోల్డు సమ్మంధం వుంది. ఒక కిటికీ, అందులోంచి సోఫాలో కూర్చున్న ముచ్చటైన ఫామిలీ (ఒక పాప, ఒక బాబూను). టి.వి.లను అమ్మేవాడు ప్రోగ్రాముల గురించి కాక తమ టీ.వి.లో ఆ ప్రదర్శనలు ఎంత బావుంటాయో మాత్రమే చెప్తాడు. ఎంత ఖరీదైన టీ.వీ. మీరు కొనుక్కున్నా ప్రోగ్రాములు బాగుండాలనే రూలు లేదు కదా!

వెండితో చేసిన విగ్రహానికి బంగారు పూత పూసిన 'దూకుతున్న సింహం' బొమ్మ రాజస్థాన్‌కి చెందినది చూపిస్తూ, ఒక సఫారీ సూట్ తొడుక్కున్న చక్కని

# ఇల్లాలి ముచ్చట్లు



యువకుడ్ని చూపిస్తారు గ్వాలియర్ సూటింగ్స్‌వారు. ఈ ప్రకటనలో దూకుతున్న సింహం శిల్పంలా వుంటారని మనల్ని సైలెంట్‌గా రెచ్చకొడుతుంది బట్టల కంపెనీ. వ్యాపారం చేసేవారికి స్థానిక సాంస్కృతిక రూపాలతో సన్నిహిత పరిచయం వుండాలి.

క్రికెట్ ఆటగాళ్ళు అడ్వరైజ్‌మెంట్లకు బాగా పనికివస్తారు. కపిల్‌దేవ్ యాక్షన్‌లో వున్న బొమ్మను శక్తికి సంకేతంగా, దానికి యింధనం 'బూస్ట్' పానీయంగా యిచ్చిన ప్రకటన దృష్టి నాకర్షిస్తుంది. కపిల్‌దేవ్‌ని అంతా అభిమానిస్తారు కదా!

ప్రతి స్త్రీ కంటుంది ఒక అందమైన కల అని

## కాలక్షేపం

అంటాడు గార్డెన్ చీరల కంపెనీవాడు. అందమైన చీర అందమైన కలలాటిది. కలని చీరగా మార్చి చుట్టుకోవడం ఎంత గొప్ప చమత్కారం?

పందుంపుల్ల, గానుగపుల్ల, వేప పుల్ల, కచిక, బొగ్గు మానేసి యిప్పుడంతా బ్రష్షులు, టంగ్ క్లీనర్లే వాడుతున్నారు. పళ్ళపొడులు కూడా అనేక రకాలున్నాయి. ఒక కంపెనీవాడు దుర్గంధ నాశిని మాది అంటాడు. మీ శ్వాసలో దుర్గంధం వుంటే మీ ప్రేయసైనా మిమ్మల్ని దగ్గరకు రానీయదు అని బెదిరిస్తాడు, భయపెడతాడు. మరొక కంపెనీవాడు మన కుటుంబానికి వాడి టూత్‌పేస్ట్ రక్షణ కవచాన్నిస్తుందంటాడు. మొత్తానికి టూత్ పేస్ట్ ట్యూబ్ కన్నం మరింత చిన్నది చేస్తే టూత్‌పేస్ట్ ఎక్కువ కాలం వస్తుంది కాని యీ మార్పు సేల్స్ మీద పడుతుంది. ఏ టూత్‌పేస్ట్ కంపెనీవాడు కొంచెం పేస్టుతో మీ నోరు బాగుపడుతుందని చెప్పడు. పళ్ళు తోముకునే అలవాటు మీద కోటాను కోట్ల వ్యాపారం జరుగుతోంది.

మావారి జంటిల్మన్ ఫ్రండొకాయన యీ టానిక్కులు, బేబీ ఫుడ్స్ అన్నీ బోగస్. వీటిల్లో మొక్కజొన్న పిండి, గోధుమ పిండి యిలాటివే తప్ప యింకేమీ వుండవు. అడ్వరైజుమెంటు విపరీతంగా చేసి వీటి ఇమేజిని పెంచి బియ్యప్పిండినే లాటిన్ పేరుతో అమ్ముతారంటాడాయన. మనకి డాక్టర్లు రాసే మందుల విషయంలో కూడా అనవసరమైనవి ఎక్కువ, అవసరమైనవి తక్కువట. బీద ప్రజలకు హాని, ప్రయివేటు కంపెనీలకు మంచి చేయడానికే గదా గవర్మెంట్లు జన్మయెత్తింది!

టి.వి.లు రకరకాలుగా ఏడిపిస్తాయి తీరా కొన్నాక. సన్నటివాళ్ళు లావుగాను, అడ్డమైనవాళ్ళు నిలువుగాను యిలా బొమ్మలు వికారాలుపోతూ వుంటాయి. సాలిడార్ టి.వి. వాడు మాది 'క్లాస్-వరల్డ్ క్లాస్' అంటాడు. ఎప్పుడు ఫెయిలవదు అంటాడు. ఇది చాలా వినయ భూషణంగా వుంది. ఏదైనా క్లాసుగుంటుంది అంటే తెలుగువాడు పడిపోతాడు. క్లాస్ అంటే గొప్పతనం కదా! జాన్సన్ అండ్ జాన్సన్‌వాళ్ళు పాపాయిల సంరక్షణ కోసం సోపులు, పవుడర్లు, లోషన్స్, నూనెలు ఎన్నో చేసి అమ్ముతారు. వీళ్ళ ప్రకటనల్లో తల్లీ-పిల్లా ఒకర్ని మించి ఒకరు అందంగా వుంటారు. దృష్టి తల్లి మీంచి పిల్ల మీదికి, పిల్ల మీంచి తల్లి మీదకి - తిప్పుకోలేము. పైగా ఎంతో చక్కటి గేయం చూడండి ...

ఏడవకు ఏడవకు నా చిట్టి తండ్రీ,  
ఎందుకేడుస్తావు రత్నాల రాసీ  
భయమెందుకమ్మా బంగారు కొండా,  
మీ అమ్మ వుందిరా నిన్ను కాచే అండ -

వీళ్ళంటారు తల్లుల తరవాత పాపాయికేం కావాలో మాకే తప్ప యింకెవరికి తెలుసూ - అంటారు.

నైబర్స్ ఎన్వీ (ఇరుగు పొరుగువారికి అసూయ కలిగించేది) ఓనర్స్ ప్రైడ్ (యీ టి.వి. కలిగిన యజమానికి సంతోషంతో కూడిన గర్వకారణం) అంటారు 'ఒనిడా' ప్రకటనకర్తలు. చాలాకాలం ఒక ఆకుపచ్చ పాములాటి కోరలతో మనిషి తల వున్న సర్పంలాటిది వచ్చి టీ.వీ.ని బద్దలుకొట్టి యింగ్లీషులో ఏమేమో చెప్పి వెళ్ళిపోతుంది. మళ్ళీ టి.వి. యథాప్రకారం మామూలుగా అవుతుంది. ఈ ఒనిడా టి.వి. అడ్వరైజ్‌మెంటు నాకేమీ అర్థం అయేది కాదు. ఇలా ఎందుకు వేస్తున్నారా అంటే వాళ్ళ గ్రీకు పురాణాలలోనో, దేన్లోనో యిటువంటి కథ వుండి వుంటుంది. కంపెనీవారు 'జెలసీ'ని ప్రచార సాధనంగా ఎంచుకోవడం ఆశ్చర్యం వేసింది. నిజానికి ఎవరు యేది కొనుక్కున్నా కొనుక్కున్నవారికి సంతోషంగాను పొరుగువారికి జలసీ కలిగించేదిగానూ వుండి తీరుతుంది. నరుడి దృష్టికి నల్లరాయైనా పగులుతుంది అన్నారిందుకే. దిష్టి తగిలితే పిల్లలు పాలుతాగరు, తిండి తినరు, చిక్కిపోతారు. అల్లాగే వస్తువులు కూడా. దిష్టి బొమ్మలు పెట్టేది యిందుకే. ఈ అడ్వరైజుమెంటుని మెచ్చుకోడానికి చాలాకాలం పట్టింది. మాకు టీ.వీ.లో బాగా నచ్చిన అడ్వరైజుమెంటు 'పాన్-పరాగ్'. అందులో ఆడపెళ్ళివారిని మగపెళ్ళివారు ఓ సంగతి మర్చిపోయామని సస్పెన్స్‌లో పెట్టి బరాత్‌కి పాన్‌పరాగ్ కావాలంటారు. అప్పుడు ఒకటి రెండు ప్యాకెట్లతో సబ్‌కు ఖిలావుగే అంటుందో అమ్మాయి. అప్పుడు జోబీలోంచి ఓ దండ తీస్తాడు మెరిసే కళ్ళతో, నవ్వు ముఖంతో. ఎన్నిమార్లు చూసినా నాకు బలే సరదాగా వుంటుంది యీ ప్రకటన.

కాల్గేటువాళ్ళ దాంట్లో పాపాయి మూతి తిప్పడం, వీకోవానిషింగ్ క్రీమ్ ప్రకటనలో 'యే కిస్కీ బేటీ హై' అన్నది మరపురానివి. అడ్వరైజుమెంట్లలో నవరసాల్ని జొప్పించవచ్చు. కొన్ని నవ్విస్తాయి, కొన్ని ఆలోచింపచేస్తాయి; కొన్నిటిని సరదాగా చూస్తాము. అసలు ప్రోగ్రాముల కంటె యీ 'ట్రిమీలే' చాలామటుకు మంచి కాలక్షేపం.

—పురాణం సీత

---

గత 25 సంవత్సరాలుగా ధారావాహికంగా ఆంధ్రజ్యోతిలో పురాణం సీత గారి 'ఇల్లాలి ముచ్చట్లు' తెలుగు పాఠకలోకానికి పరిచితమే. ఈ సందర్భమును పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్‌లో పలుచోట్ల సభలనేర్పాటుచేస్తూ, సమకాలిక జీవిత విధానాల్ని, మారుతున్న సాంఘికవ్యవస్థను, పరిస్థితులను, కుటుంబ వ్యవహారాలను సునిశితమైన హాస్యాన్ని మిళాయించి ప్రస్తావించిన 'ఇల్లాలి ముచ్చట్ల' సంపుటాలను ప్రచురించడానికి కూడా సన్నాహాల గురించి శ్రీ పురాణం సుబ్రహ్మణ్యశర్మ గారు వివరిస్తూ ఉత్తరం వ్రాశారు. ద్రవ్యరూపేణా సహాయం చేయాలనుకొనేవారు కిడాంబి రఘునాథ్ (908) 463-0876 గారిని సంప్రదించండి.

# 3. అమెరికాలో మన పిల్లల పెళ్ళిళ్ళు

'శ్రీనివాస్', Rockland

పాతిక సంవత్సరాలక్రితం పెద్ద చదువులకోసం, జ్ఞానాభివృద్ధికోసం ఈ దేశం వచ్చిన మన పడిన అగచాట్లకన్నా ఇప్పుడు పిల్లల పెళ్ళిళ్ళ కోసం పడే తాపత్రయాలే ఎక్కువ అనిపిస్తోంది. కారణం, ప్రతి పేరెంటూ డాక్టరు కాకపోతే ఫర్గెట్ అంటాడు! ఇక్కడ పెళ్ళిళ్ళ పేరయ్యలుగానీ, పెద్దింటి పైడక్కలెవ్వరూలేరు. మీదుమిక్కిలి మన పిల్లలకు మేనరికాలు, ఊళ్ళో తెలుగు స్నేహితుల పిల్లలందరూ వృత్తి ఫ్రెండ్స్ ( కజిన్స్) కాని బాయ్ ఫ్రెండ్స్‌కారట. ముక్కూ మొహం తెలియనివాడు కొన్నాళ్ళు కలిసి మెలిసి తిరుగుతే కానీ బాయ్‌ఫ్రెండ్ కాడట. అదీగాక మొదటిచూపులోనే 'క్లిక్' అవ్వాలట. ఆ క్లిక్‌లూ అవీ మనకాలంలో లేవు. వినలేదుకూడా! మరిప్పుడేంచెయ్యాలి? అందుకని ఇంతదాకా 90 శాతం తెలుగులు ఇండియావెళ్ళి అల్లుళ్ళో, కోడల్నో (ఓ డాక్టరు) తెచ్చుకోవడం పరిపాటయిపోయింది. ప్రస్తుతానికి వాళ్ళ పాట్లు మనకు తెలియవు గనుక (ముందు తెలుస్తుందిలెండి) అంతా బాగానే వుంది. కాలం మారిపోతూంది. ఈ 21వ శతాబ్దంలో పిల్లలతో ఇలాంటి పప్పులు ముందు వుడికేలా లేవు! మా పార్ట్నర్స్‌ను మేమే చూసుకుంటాం అనే రోజులు గబగబా వచ్చేస్తున్నాయి. కనుక మనం ఇప్పట్నించే జాగ్రత్తపడి ఆలోచించడం మంచిది. కనుకే ప్రతి పేరెంటూ ఈ పని పసిగట్టి అందర్నీ మగా-- ఆడా డాక్టర్స్ అవ్వాలని కోరుకోవడంలో తప్పేమీలేదు. కారణం ముందు భవిష్యత్తు బ్రహ్మాండంగా వుంటుంది కనుకా – ఉద్యోగం కోసం కానీ, పెళ్ళికోసం కానీ బాధపడనక్కరలేదు కనుకా! కానీ తెచ్చుకున్న డబ్బు సగం అప్పులు తీర్చడంకోసం, మిగతాది అనుభవించడాన్కి టైం లేకపోవడం!( Remember!! They have to work hard, sometimes under extremeties) ఇవన్నీ నిజాలు!!! అయినా ఎంతో mental satisfaction, superiority complex, అదీ కాకుండా కాన్ఫరెన్సులలో స్టేజి ఎక్కి శాలువలు కప్పించుకునే అవకాశం, అర్హత(?)నిచ్చే వృత్తి యిది. కనుక ప్రతి తల్లీ,తండ్రీ తమ యింటి చుట్టూ MD ప్లేట్లు, Mercedes కార్లు కోరుకోవడంలో తప్పులేదు, ఎందుకంటే అది మానవస్వభావం, మానవసహజం కనుక! అయితే యిక్కడే వస్తోంది పెద్ద చిక్కు! మనమందరం మరమనుషులం కాక మానవులం కనుక అందరూ డాక్టర్లు ఎలా అవుతారు? మరి మిగతావాళ్ళ గతేం కావాలి? ఈ మధ్య జరిగిన తానా యువజనసభలలో పాల్గొన్న యువజనులంతా 95% డాక్టర్లే!!! St. Louis లోనూ, ప్రతి చిన్న వూళ్ళోనూ ఉన్న munchkins అందరూ డాక్టర్లయి కూర్చుంటే వీళ్లకు పెళ్ళిళ్ళెలాగని మరో బెంగ! అదీగాక భవిష్యత్తులో జరుగబోయే మన తెలుగు సంఘకార్యకలాపాలలో అందరూ సూట్లు వేసుకునే డాక్టర్లే అవుతే, మరి పనిచేసే ' అలగా జనం' ఎక్కడనుంచి రాగలరోనని మరో బెంగ!! ప్రతి పిల్లకూ డాక్టరు మొగుడే కావాలా? (ఎందుకిలా వ్రాస్తున్నానంటే, ఈ మధ్య లూయీవిల్‌నుండి ఒకావిడ కంప్యూటర్‌లో ఎలిజిబుల్ తెలుగు డాక్టర్ల లిస్టులో మా డాక్టరమ్మాయికి మీ అబ్బాయి ఒక్కడే మ్యాచ్ అయ్యాడు...మా అమ్మాయి డాక్టరును తప్ప మరెవరినీ చేసుకోదు కనుక అన్నది. నేనేమో, మా అబ్బాయి డాక్టర్ను మినహాయించి మరెవర్నయినా సరేనంటాడని తప్పించుకోన్నాను.) లేక, 'సాదాజనం' పనికి వస్తారా?

ఈ దేశంలో ప్రస్తుతం మన పిల్లల పెళ్ళిళ్ళకోసంమని మనవారిని-మూడుగురకాలుగా విభజించవచ్చు! సూపర్ హైక్లాస్ (డాక్టర్లు, ఇండస్ట్రీ ఓనర్లు), హైక్లాస్ (లాయర్లు, బిజినెస్), సాదాజనం ( సైంటిస్టులు,ఇంజనీర్లు). అయితే మిగతా సూపర్ సాదాజనం (అక్కౌంటెంట్లు, పొలిటికల్ సైన్సుమేజర్స్ వగైరాలు) వాళ్లు ఏంచేస్తున్నట్టు!! మగపిల్లలూ, ఆడపిల్లలూ మనదేశం వెళ్ళి డాక్టర్లను పెళ్ళిచేసుకుని ఎంచక్కా వచ్చేస్తున్నారు! గొప్పగా బ్రతుకేస్తున్నారు!! అలా అని అనుకుంటున్నారు. కానీ ఆ రోజులూ చాలావరకు పోతున్నాయి. డాక్టర్లు కాని ఆడపిల్లలు చాలామంది అటాగ్నీలయి కూర్చొంటున్నారు. వాళ్లను చూస్తే ఈ సాదాజనానికి భయం! క్రొత్త సరుకును చూసినట్టు. అందుకని ఈ రెండేళ్ళనుండీ ఎన్నో matchmakers, singles meets, matrimonial services - mushrooms లా పెద్దపట్టణాలలో వెలిసాయి. కానీ వీట్లో కూడా, 95% capitalists - how to make money అని తప్ప how to make a match అన్న సదభిప్రాయం వున్నట్లు కన్పడదు. ఎందుకంటే some of them seem ot plant 'their' few people around- ఇదీకాక, తెలుగు జ్యోతి, తానా పత్రిక, ఇండియా టుడే, చివరికి Pittsburgh Templeలో కూడా ఇలాంటి అడ్వర్టయిజ్‌మెంట్లు కన్పిస్తాయి. అయినా ఈ ప్రాబ్లెమ్స్ యిలాగే ఉన్నాయి. దీనికితోడు మన పిల్లలు నా టైప్ కాదు. చూడంగానే క్లిక్ కాలేదంటారు. వీళ్ళ క్లిక్‌లు, టైప్‌లు మా రోజుల్లో ఎవరూ చెప్పలేదు. అన్ని సినిమాలు చూసినా, మాకు తట్టలేదు. పైగా నేను మా ఆవిడ్ని చూడకుండానే పెళ్ళిచేసుకున్న రోజులవి, మన పి. వి. గారిలాగా. ఇవన్నీ మా వాళ్ళకు హాస్యాస్పదంగా ఉంటుంది. మనకే లక్షణంగా బ్రతుకుతున్నాం. ఇప్పుడేముంది. మన పిల్లలు ఇంకా మనతరం వాళ్ళే. వాళ్ళ పిల్లల్తో వాళ్ళకుంటుంది ముసళ్ళ పండుగ. ఈ నేటివ్ నాగరికతలో అంటే డైవర్సులు లేదా పెళ్ళికాకుండా కలసి ఉండడం .. ఇవన్నీ మనదాకా పెద్దగా రాలే! వాళ్ళు పెళ్ళన్నా, డైవర్స్ అన్నా బహుల్లక్షకారణాలు చెప్పగలరు. ఉదాహరణకి – వెనుక నడుస్తావ్ ఎప్పుడూ! – వంటలు మా అమ్మలా చేయలేవు, నా అండర్వేర్స్ you hate to wash, నీ డబ్బంతా మీవాళ్ళకే పంపించేస్తున్నావ్, నా డబ్బంతా నీవే తినేస్తున్నావ్ అని చిలిపి చిలిపి కజ్జాలని పెద్దవిగాచేసే రోజులు ముందొస్తున్నాయ్! ఇదంతా వృత్తినే వ్రాయడంలేదు. అనుభవంమీదే చెప్తున్నాను. మా 50 ఏళ్ళ కాథీ ( పదేళ్ళపాటుగా 60ఏళ్ళ ఎగ్జిక్యూటివ్‌తో కలసి నివసిస్తున్నారు) చెప్పే సూక్తులే యివన్నీ. పెళ్ళెప్పుడంటే ఈ భాగవతం మొదలుపెడ్తాడట. ముందు తెల్లవాళ్ళు, తరువాత తెలుగువాళ్ళు అంతా ఒకటే అవుతారు పెళ్ళిదగ్గరకొస్తే – కారణాలు మాత్రం వేరుకావచ్చు.

ఇన్ని సమస్యలున్నా మరేం బెంగపెట్టుకోకండి! ఎవరు ఎవరికి వ్రాసిపెట్టారో ఆ భగవంతుడికి తెల్సు. వాళ్ళకు నచ్చినవాళ్ళను వాళ్ళను క్లిక్ అయినవాళ్ళను తెస్తే, చూచి దీవించడంతప్ప మనం చెయ్యగలిందేమీలేదు. వాళ్ళే ఏరికోరి (తెల్ల, నల్ల, లాటిన్, ఇండియా సరుకు ఏదయితేనేం) తెచ్చుకున్నారు కనుక, సరిపెట్టుకుంటారు. లేదా వాళ్ళ పాట్లు వాళ్ళే పడుతారు – ఎందుకు తెచ్చుకున్నానురా భగవంతుడా, మా వాళ్ళ మాటలు వినకుండా అని ఓ పదిసార్లు అనుకున్నా). ఎందుకు చెప్తున్నానంటే మనం ఇందులో యిరుక్కుంటే రెంటికీ చెడ్డ రేవళ్ళమవుతాం. అనుభవంమీద చెప్తున్నాను ఇదికూడా!

ఈ మధ్య పదేళ్ళక్రితం మా మిత్రుడొకాయన వాళ్ళ హైస్కూల్ గ్రాడ్యుయేట్ అమ్మాయిని ఓ గుంటూరు డాక్టరుకు కట్టి యిక్కడకు తెచ్చుకున్న ఆ డాక్టరబ్బాయికి – ఈ అమ్మాయి తెల్ల, తెలుగు ఫ్రెండ్స్ హగ్‌లూ, వీకెండ్ పార్టీలు, వింతే గాకుండా వికారాలు కల్గించి, ఆ అమ్మాయిని నానామాటలు అని, చదువు ఆపించేసి వేరేచోటుకు పోయి – పాపం ఆ తల్లితండ్రుల్ని ముప్పతిప్పలు పెట్టాడు! పాపం, నిజానికి ఎవరి తప్పూలేదు యిందులో. ఇక్కడి జీవితవిధానం ఇది. అక్కడి బ్రతుకు అది. అన్నింటికీ అనుమానాలూ, అపవాదులూనూ! ఇంకో సంఘటన. పోనీలే అని ఒకాయన పిల్లనే ఇండియాలో ఓ డబ్బున్న డాక్టరుకు సుఖపడుతుందికదా అని కట్టబెట్టి ఆంధ్రా పంపిస్తే – పెళ్ళయిన రెండోరోజునుండే సినిమాలోలా మీ నాన్న ఇంతోటి గొప్ప అమెరికాలో-

వుండి మాకేం! డబ్బు—లాంఛనాలు చెయ్యలేదనీ, వెంటనే గ్రీన్ కార్డు రాలేదనీ, వచ్చిన అమెరికా స్నేహితులు అంతా హత్తుకోవడాలు ఏం బాగు—లేదని తిట్టడమేకాకుండా కొట్టడంకూడానట. ఈ బాధలు భరించలేక ఆ పిల్ల తల్లిదండ్రులు యిక్కడకు తీసుకవస్తే....మనం మాత్రం తక్కువేంటి! అడ్డమైన గుసగుసలూను! కావాల్సింది అర్థంచేసుకుని, మానవత్వం చూపే మనుష్యులే కరువైనారా అనిపిస్తుంది. అందుకే ఒక్కొక్కప్పుడు ఈ దేశం పద్ధతే బాగుండేమోననిపిస్తుంది. ఈ బాధలన్నీ పడ్డంకన్నా, ఇక్కడిలా స్వేచ్ఛగా, ఒకరి వాంఛలను మరొకరు అర్థం చేసుకుని అదే కంపాటబులిటీ క్లిక్ అయిన వాళ్ళనే పెళ్ళిచేసుకుంటే ఆ బాధలన్నీ వాళ్ళే ఇద్దరూ కలిసి అనుభవిస్తారు. మన జోక్యం తక్కువకూడానూ. నిజానికి అప్పుడు మనం మంచివాళ్ళం, పనికివచ్చే వాళ్ళం కూడా – బేబీసిట్టింగ్ కూ, వాళ్ళ కయ్యాలకు న్యాయకర్తలుగా......

ఇంకోటి – ఈ 21వ శతాబ్దంలో పిల్లలకి టైముకు తినడం, నిద్ర—పోవడం వుండకపోవచ్చు. హిందీ వీడియోలు, పైగా వాళ్ళ పెళ్ళిళ్ళకు మనతాపత్రయాలు— పురోహితుడ్ని వాళ్ళు ఒప్పుకుంటారా లేదా అని, మరి వాళ్ళకేమో, కేక్ కారిపోకుండా ఉంటుందా లేదా అనే ఆతృత, డాన్సులకు టైముంటుందో లేదోనని, డిజె సరిగ్గా వేస్తాడాలేదాననీ మరో ఆతృత!! మన capitalists తప్పకుండా, computer compatibility, matching, computer palm/astrology readings, ఏర్పాటుచేస్తారు. కనుక ఈ క్రొత్త మార్గాలతో వాళ్ళ మేట్స్‌ను వాళ్ళే చూసుకోగలరు. కనుక, మన పిల్లల పెళ్ళిళ్ళకోసం, మనం 21వ సెంచరీలో పెద్దగా బాధపడడం అనవసరం. ఆ మార్గం వాళ్ళే చూసుకుంటారు. మనం ఓ డైరెక్షన్, దృక్పథం చూపిస్తే చాలు! వాళ్ళను దీవించి, అక్షింతలు వెయ్యడం (లేదా వేయించుకోవడం) అలవాటు చేసుకోవడం మంచిది. పైన భగవంతుడు ఉన్నాడు.

( ఈ వ్యాసంలోని అంశాలు, అభిప్రాయాలు అన్ని రచయిత స్వంతంవి.... సంపాదకులు)





## వృద్ధులకు ఆహ్వానం

బాధ్యతలు తీరి, విశ్రాంతి తీసుకోదలచిన వృద్ధులకు, వృద్ధదంపతులకు అంతర్జాతీయ ప్రమాణాలతో అన్ని వసతులు, హంగులతో, సకల వైద్యసదుపాయాలతో ఏర్పాటుచేసిన పునర్నవం లో ప్రవేశానికి ఆహ్వానిస్తున్నాం.

| వసతులు | డిపాజిట్టు | నెలసరి |
|---|---|---|
| Dormitory | ల 500 | ల 50 |
| Semi-Private | ల 750 | ల 75 |
| Single Room | ల1000 | ల100 |

వివరములకు:

పునర్నవం, పిన్నమనేని పాలీ క్లినిక్, సిద్ధార్థనగర్, విజయవాడ – 520010, AP, India, Phone: 474150, 470100.



**INVESTMENT SERVICES**

## DISCOUNT COMMISSIONS ON STOCKS AND BONDS



**VAIKUNTA MURTY GULIVINDALA**
**VICE PRESIDENT**
**WESTMINSTER SECURITIES CORPORATION**
**MEMBER**
**NEW YORK STOCK EXCHANGE, INC. & SIPC**
**19 Rector Street 11th floor**
**New York, NY 10006**
**1(800) 553-6428**
**1(212) 480-2503**
**Fax: (212) 480-2549**

**SERVICES INCLUDE:**

* Stocks and Bonds
* Bonds for Children
* Mutual Funds
* Treasuries and Tax Exempt Bonds
* IRA and Pension Plans
* Portfolio Management

* Accounts insured up to 10 million dollars.
* Commissions less than Schwab and Fidelity.
* The growth of your money is our primary interest.

* Clearing agent: Pershing/DLJ Securities

NRI Services

# "I couldn't go to an Ivy League School. But I want to make sure my children do!"



## Introducing ANZ Grindlays **Children's Graduate Plan**

As a parent, it's your dream to send your children to the best School. But you know how expensive education in an Ivy League School is - a professional course in management, medicine, engineering or law can cost you upward of $ 40,000 a year.

### Tax benefits and rapid growth

Now ANZ Grindlays Bank can make your dream a reality. With Children's Graduate Plan. A unique savings plan which offers the added advantage of tax exemption.

The plan works under the provisions of the Uniform Gifts to Minors Act (UGMA). You can gift up to $ 10,000 each year per parent, to each of your minor children. Your gift to your child is free from US Gift Tax. When combined with the high returns of an FCNR deposit, the growth opportunity created is a benefit available only to NRIs.

### Choose your own savings program

Depending on your income, you can decide on how much you want to save every year. Your deposit will be placed under the FCNR program of RBI. This way, your savings earn very high returns, plus, you also save on taxes.

This excellent opportunity comes to you from ANZ Grindlays Bank, India's first and largest foreign bank, offering a range of products and services tailor-made for NRIs.

Discover ANZ Grindlays Children's Graduate Plan. And let your NRI status work to your children's advantage.

---

*These deposits are offered under the Foreign Currency Non Resident Deposit Plan of the Reserve Bank of India, and are subject to the rules and regulations governing these deposits.*

*The deposits are not insured by FDIC or any other deposit insurance corporation in the USA.*

**Talk to Mr. Anil Chaturvedi, Vice President and Senior Representative or Mr. Suresh Kumar, Asst. Vice President and Representative, before you decide on your next savings plan.**

# CALL 1-800-6767-NRI

For more information, mail this coupon.

"I want to make sure I can afford to send my children to an Ivy League School. Please rush my free ANZ Grindlays Children's Graduate Plan Information Package."

(Please fill in capital letters)

Name: ______________________

Address: ______________________

City: __________ State: __________ Zip: __________

Telephone (Day): __________ (Home): __________

Please mail to: Mr. Anil Chaturvedi, Vice President & Senior Representative (Americas), ANZ Grindlays Bank, 120 Wall Street, New York, NY-10005, USA. Tel.: (212) 820-9800/1-800-6767-NRI

**ANZ Grindlays Bank**
Non Resident Indian Services

120, Wall Street, New York, NY – 10005, USA. Tel.: (212) 820-9800/9107 9112/9132/9133/9134/1-800-6767-NRI.

Ogilvy & Mather Direct 3362

## ప్రగతి - గతి

కరువులేని
కాలిపోని
ప్లాస్టిక్ ఇళ్ళల్లో
ఆకలి
ఆలోచనలేని
నిశ్చల జీవంతో
కలుషిత ప్రకృతి
కృత్రిమ వాతావరణంతో
కలువని గూళ్ళల్లో
మనసును బంధించి
మనిషిని దాస్యానికందించి
ప్రగతి శరవేగంలో
జడులై
శ్రమలో విశ్రమించి
మరలో మరలై
మసిలే
మనిషీ!
పచ్చని వసంతం
నెచ్చెలి మందహాసం
వెచ్చని సూర్యుడు
చక్కని చంద్రుడు
భూతకాలంలో
ఆదిమానవుడు
సృష్టించిన
అభూతకల్పన కాదు
నిన్నటి మానవుడు
కష్టించిన ప్రగతి
చేజార్చిన అమృతకలశం.

డా. శ్రీనివాసరావ్ కలశపూడి
*Bronx, NY*

## నళినీ కళ్యాణ మంటపం

పి.వి.జి.

ఆదికూర్మపు స్థిరమగు వెన్నువాని
ఆదిశేషుని బహుబాహు నిశ్చంత నిలచి
అష్టదిగ్గజ నిశిత దృక్కుల నిదానమంది
నవగ్రహ లగ్నభావ ప్రభావ మెరిగి
సప్తవింశతి తారాపరివేష్టితమయి
అష్టదిక్పాలకులె పాలకులై స్థైర్యమొసగ
అలరి వెలరారు విశ్వప్రతిరూపమనగ
వెలసె వెలుగుల నళినీ కళ్యాణ మంటపం.

భువినట్లుంట జరిగెడు పెండ్లి పంటలెల్ల
దివిన వసించు దేవగంధర్వకిన్నరయక్షులెల్ల
చూసి ముచ్చటపడి యిచ్చిన పుష్పమాల
వేలాడె పెళ్లి మంటపప్రాకార దారువులమంది
వరుస గుచ్చిన ధవళ కాంతుల పారిజాతమాల.
సృష్టిచేసిన స్రష్ట సరస్వతీ భర్త బ్రహ్మ
నేర్పిన నాల్గువేదముల స్వరమున కంఠమెత్తి
గానము చేసెడు దివ్యహంసలె నాల్గు నిలబడె
కళ్యాణ మంటప చతుర్కోణముల యందు.

సూర్యచంద్రులు తమకళ్లు వాలనట్లు
వేలకళ్లను తోరణము కట్టి దించినట్లు
కాంతికణికల విద్యుత్తులు జ్యోతులై వెలిగె
విశ్వమును స్ఫురించు వివాహమంటపమునందు.

విరించి కూరిమి కూర్చిన మిత్రద్వయంబు
వరించి ఒండొరుల చేరిన వధూవరులు
సురుల దీవనల చేకొన్న మాన్య దంపతులు
పురవరుల మన్ననల మరగొన్న ముత్యాలజంట

నళిని తనహృదయతస్కరునితో కలసి
గగనవీధుల విహరింప వాహ్యాళిబోవ
నళినసంభవుడిచ్చిన పుష్పక విమానమనగ
తేజోవిరాశి కళ్యాణ మంటపము వెలిగె.

---

పై గేయాన్ని రచయిత తన ప్రథమపుత్రిక నళిని వివాహసందర్భములో వ్రాసినది.

## చిత్రమోయీ నేస్తమా!

పూలవెనుక చెట్లనడుమ
చూచి నవ్వే రెండుకళ్ళు
గుండెలోకి గుచ్చి చీల్చి
నెత్తుటి పారాణి పీల్చి
గుండెలోతు కొలిచి కొలిచి
బాసటగా నిలిచి నిలిచి
వేసటయని తలచి తలచి
కనులుమూసె నలసి సొలసి
ఎటుల లేపవలె నిన్ను
పిలిచిన తెరువవు కన్ను
విరిగిపడెనుకదా మిన్ను
మిగిలినదేమిటి మన్ను
నీతోరాలేను నేను
కాళ్ళకు సంకెళ్ళు చూడు
అశ్రుకణం జారిపోయె
ముత్యంగా మారిపోయె
ఒక్కరోజు గడచిపోయె
పక్షమేమి మాసమేమి
ఏళ్ళు పూళ్ళు గడచిపోయె
ఎటకుపోయె నా దుఃఖం?
నేనేనా ఆ నేను
చిత్రమోయి నేస్తమా
మదిలోపలి నీ చిత్రం
మెలమెల్లగ మాసిపోయె
ఇంతేనా యీ బంధం
ఎందుకింత ఆరాటం?
నాదినాది నా వారని
చేటు పోరాటం
చిత్రమోయి నేస్తమా...!
విచిత్రమోయి నేస్తమా...!!

— డా. కేతరాజు సరోజనీదేవి
*Hyderabad, AP*

ప్రాచీనకవితా వైభవం

గాథాసప్తశతి

## కృష్ణపక్షం

"నీ ముఖం ముందు చంద్రుడు
నిలువజాలడని ఎంచి
విధాత విరిచేస్తున్నాడు
విధుబింబాన్ని కొంచెం కొంచెం"

గాథాసప్తశతి: 3–9 ప్రాకృతకవి: రాహసత్తి

తెలుగు అనువాదం: ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్

శుక్లపక్షంలో చంద్రుడు పెరిగి కృష్ణపక్షంలో క్రమక్రమంగా తరిగిపోతూవుంటాడు. అది ప్రకృతిసహజం. ఐతే కవి దానిని మరోలా చమత్కరించాడు. ఆమె చంద్రముఖి. ఈ ముఖసౌందర్యం ముందు చంద్రుడు వెలవెలబోతున్నాడు. అందుకని తాను సృష్టించిన చంద్రుడు అవమానంపాలుకాకుండా రోజురోజూ కొంచెం కొంచెం విరిచేస్తున్నాడట బ్రహ్మ!

# LAKSHMI VADAPALLI, M.L

Board Certified in Internal Medicine

* SPECIALIZING IN DIABETES *

New Patients Always Welcomed

Accept Co-Med, Medicare, Pru-Care, Healthways

**(908) 821-0873**

**1950 Highway 27**
**North Brunswick, NJ 08902**

Call for Hours and Appointment
Weekend and Evening Hours Available

# SUNIL V. KOPPAR

(Certified Public Accountant)
(New York & New Jersey)

* Accounting Services for New & Established Business
* Tax Services - Planning, Return Preparation for Businesses & Individuals, Representation in Tax Audits
* Financial Statement Preparation & Certification
* Computer Accounting System - Installation, Training & Support
* Top Notch Experience, Quality Service, Competitive Rates

**Please Call: (908) 679-0479**

# Sari Emporium & Sona Jewellers

A Unique Sari, Fabric, Gold &
Gold Ornament Store

16 Marconi Avenue
1341 Corner of Oak Tree Road
Iselin, NJ 08830
(908) 283-4768

Exit 131 off Garden State Parkway - Left at light - First left - Right at the light - Two blocks and make a left and find the store in the shopping center.

# T. RAPOOR, M.D.

Diplomate American Board of Pediatrics

**PEDIATRICS & ADOLESCENT MEDICINE**

(908) 238-6982
By Appointment

Parlin Center
777 Washington Rd.
Parlin, NJ 08859



# పెసిమిస్ట్

పిప్పళ్ళ సూర్యప్రకాశరావు

బీచ్‌లో వున్న వాళ్ళంతా నవ్వుతున్నారు.

తుళ్ళుతూ తిరుగుతున్నారు.

ఎక్కడ చూసినా నవ్వులే!

నవ్వు.... హూఁ నవ్వు.... విట్టూర్చాడు మాధవ్.

అదొక్కటే తక్కువ తన బ్రతుక్కి.

జీవితంలో ఏం చూసి నవ్వుకోవాలి తను.

తనను చూసి తాను నవ్వుకోవాలంతే.

అందుకే నవ్వంటే 'ఎలర్జీ' తనకు.

నవ్వేవాళ్ళన్నా 'ఎలర్జీ' యే!

అక్కడ కూర్చోవడం యిబ్బందిగానే వుంది.

ఎవ్వరూ లేనిచోట దూరంగా సముద్రాన్ని చూస్తూ కూర్చున్నాడు-

అల్లకల్లోలంగా వుంది సముద్రం!

మనసూ అలానే వుంది!

ఇంటర్వ్యూకి వచ్చే ముందురోజు జరిగిన సంఘటన యింకా మనసులో మెల్లుతూనే వుంది.

పక్కింటి సుబేల్ స్కూటర్ మీద పెళ్ళాన్ని తిప్పుతూ, కార్లో పిల్లల్ని తిప్పుతుంటాడు.

అది చూసినరోజూ బేబి పేచీ. మనం కారు కొనుక్కుందామని.

పోనీ నాన్నను కీ యిచ్చే కారైనా కొనమని సలహా.

కీ యిచ్చే కారు!

"అవునమ్మా. మీ నాన్న ఎలాగూ ఈ జన్మలో నిజమైన కారు కొనలేడు" అని బాధపడ్డాడు.

"చిన్నపిల్లకేం తెల్సు"ని బేబిని లోపలికి తీసుకెళ్ళింది సుశీల.

చిన్నపిల్లకు తెల్సినా తెలియకపోయినా తన పరిస్థితి తనకు బాగా తెల్సు.

ఎందుకో జీవితమంటేనే రోత పుడుతోంది! బ్రతుకెంతో భారంగా వుంది! ఇంజనీరింగ్ చదువుతున్నప్పుడు పొగరుగా వుండేది. ఇంజనీరు అయినతర్వాత దిగులుగా వుంది!

తనతో 'భాగ్యనగరం' జేసమాడింది! "ఉద్యోగమిస్తే ఏమిస్తావ్?" అంది.

కావల్సిస్తే పిల్లనిస్తానుగాని పేలిచ్చి ఉద్యోగాన్ని వేలంపాట పాడనన్నాడు సుశీల తండ్రి!

నోటు చూపెడితేగాని నోటమాట రానట్టలేని ఆఫీసులున్న నేటి రోజుల్లో—

రికమెండేషన్ లేందే కదలం పొమ్మని కాగితాలు కలాలు సమ్మెచేస్తున్న నేటి రోజుల్లో—

జాతీయం చేసిన బ్యాంకుల్లోని డబ్బంతా భారతదేశంలోని పట్టభద్రులందంటే కాబో లనుకుంటే, నానాతిప్పలుపెట్టి అప్పివ్వడానిక్కి కొంత ముట్టచెప్పమన్నారు కాబట్టి-

తనకు జన్మనిచ్చిన 'ఆంధ్ర ప్రదేశ్' పొట్టపట్టుకుని పరరాష్ట్రానికి పరుగులెత్తమంది కాబట్టి—

'అమ్మ అన్నం పెట్టనూ పెట్టదు అడుక్కుతినా నివ్వద'న్నట్టు కాకుండా యింగ్లీషుకోనే అపుడు చదువు చెప్పారు కాబట్టి—

కాగితపు ప్రింటు కొరత రోజుల్లో 'వాంటెడ్ కాలమ్స్' వట్టి ఫార్మాలిటీ అని తనకు తెల్సినా—

పడిన అన్ని పోస్టులకు రాష్ట్రాలతో నిమిత్తం లేకుండా అప్లై చేశాడు తను.

అనుకోకుండా 'బొకారా'లో ఉద్యోగం వచ్చిందొక ప్రవేటు కంపెనీలో!

నెల తిరక్కుండానే సుశీలతో పెళ్ళైపోయింది!

ఆ పెళ్ళిలో థ్రిల్ లేదు!

సినిమాల్లో నవల్లోలా తన వలపు మలుపులు తిరగలేదు.

సుశీల ఎదురింటి ప్రేమించిన పిల్లే!

ఇద్దరికీ యిరుకైన జీవితంలో మరో యిద్దరొచ్చి యిరికారు. బేబీ, బాబు. ఉద్యోగానికి ఎదుగూ - బొదుగూ లేకపోయినా పిల్లలెదుగుతున్నారు.

ప్రమోషననేది తనకోసం పుట్టలేదు! (అఫ్‌కోర్స్ పైనున్న పదిమందికి పాయిజన్ యిస్తే చెప్పలేం!)

ఆంధ్రాకు అన్నివందలమైళ్ళు దూరంగా వెళ్ళినా జీతం మాత్రం అరొందరే! ఉద్యోగం మారాలని, పెద్ద జీతం తేవాలని చేస్తున్న ప్రయత్నాలన్నీ వృధా అవుతున్నవి.

తన బాచ్‌వాళ్ళ పెద్దపెద్ద పొజిషన్స్‌లో వుండుంటారు!

అందులో ఆంధ్రలో!

అదృష్టమనేది వుండాలి మనిషికి.

'ఛీ ఛీ పాడు బ్రతుకు' అనుకున్నాడు మాధవ్.

వీపు ఛెళ్ళుమంది!

ఉలిక్కిపడ్డాడు! వెనక్కు తిరిగాడు.

ఒక జంట!

కొంపతీసి రాంగ్‌నెంబరేమోనని ఆతృత యిద్దర్లోనూ వుంది! ముఖ్యంగా ఆమెలో!

"ఒరేయ్ జగం! నువ్వా!"

"ఒరేయ్ మధూ, నీ విక్కడ!"

మాధవ్ జగదీష్ యిద్దరూ అరిచినంత పనిచేశారు.

"ఒరేయ్! నీ వెక్కడో యిండస్ట్రీ పెట్టావన్నారు కాని యిక్కడని నాకు తెలియదురా."

"అవునురా యిక్కడే. అదిసరేగాని హఠాత్తుగా యిలా వూడిపడ్డావేం?" అని సుమతిని పరిచయంచేస్తూ—

"సుమీ! వీడే మాధవరావు. నీతో కాపురం చేయకముందు వీడితోనే కాపురం చేసాను వరంగల్ ఇంజనీరింగ్ హాస్టల్లో. వెధవ! అపుడు బక్కగా వుండేవాడు. యిపుడెలా దుక్కలా వున్నాడో!"

"ఒరేయ్! నీకు బొకారాలో నీళ్ళు బాగా పడినట్టున్నాయి. ఏరా మాధవా! నీవు వుత్తరాలు రాయొద్దూ? పెళ్ళాం పిల్లలు యెక్కడ?...." అని ఫుల్‌స్టాప్ లేకుండా మాట్లాడుతున్న మిత్రుణ్ణి చూసి నీ ధనలు మారలేదనుకున్నాడు మాధవ్.

గడాగడా వాగుతున్న మొగుణ్ణి, మొగుడి స్నేహితుణ్ణి చూస్తూ కొత్త బెరుగ్గానే నిల్చుంది సుమతి.

"రావోయ్! అలా నిలబడ్డావేం?" అని పెళ్ళాన్ని రెక్కట్టుకుని లాగాడు జగదీష్.

"మీ మాధవే కదా! సరిగ్గా చూశారా? లేకపోతే నేను తిట్లు కాయాల్సి వస్తుంది" అంది సుమతి.

"అదేంటమ్మా" అన్నాడు మాధవ్.

"అది అంతేనండి అన్నయ్యగారూ! 'ఆనంద్'లో రాజేష్‌ఖన్నాలాగ అందర్నీ అనవసరంగా పలకరించడం, చిరునవ్వు నవ్వి వీపు చరచడం యీయనకున్న శత కోటి దురలవాటుల్లో అదొకటి!

అవతలి ఘటం నవ్వితే ఫరవాలేదు నవ్వక "మీ రెవరండీ?" అన్నారంటే.... యింతేసంగతులు" అంది సుమతి కొత్తనేది బొత్తిగా లేకుండా.

"చూడమ్మాయ్! చిరునవ్వు నీవు చిందిస్తే తరిగేదు లేదు కాని ఒరిగేది లేకపోలేదు" అన్నాడు నాటకఫక్కీలో జగదీష్.

"అయ్యా కవిగారూ! మీ కవిత్వం కట్టిపెట్టండి! కట్నమిచ్చి కొనుక్కున్నాను కాబట్టి నాకెలాగూ తప్పదు మీ బోరు. పాపం ఆయన్ను కూడా ....." అని చేతులు జోడించింది సుమతి పతిదేవుడికి.

"ఓ భక్తశిఖామణీ! యింట్లో మొట్టికాయలు మొట్టినా బహిరంగంగా నీవు చూపుతున్న భక్తికి మెచ్చాం. ఏమి కావలెనో కోరుకొమ్ము ......"

"ఏమీలేదు కాస్సేపు మీ నోటికి తాళం వేయండి స్వామీ!"

భార్యాభర్తలిద్దర్నీ చూస్తుంటే ముచ్చటేసింది మాధవ్‌కు. వీళ్ళిద్దరికీ చీకూ చింత లేనట్టుంది. ఎందుకుంటుంది? ప్రవేటు బిజినెస్!

"ఏమమ్మా నీకూ కవిత్వంతో బోరు కొడుతున్నాడా? ఆ రోజుల్లో నన్నూ తెగ చంపేవాడు."

"చంపడమా? ఖాసీ! నాకంటే మా పోస్ట్‌మాన్ యీయన కవిత్వమంటే సడిచచ్చిపోతాడు.

ఓ రోజున దసరాకు అయిదు రూపాయలు చందా యివ్వబోతుంటే సాష్టాంగపడి "అమ్మా! చందా వద్దు గిందా వద్దు. అయ్యగార్ని ఆ గేయాలు కథలు రాయొద్దనమ్మా. తిరిగి, తేలేక తలప్రాణం తోకకొస్తుంది" అన్నాడు.

"వినండి. ఎపుడో ఒకపుడు నా కథ అచ్చవక మానదు. అపుడు సుమీ! నువ్వే నీ ఫ్రెండ్సుతో నా మొగుడు రాసిన కథ చదివావుటే అని అందర్నీ చంపక మానవు."

ఒరేయ్ మధూ! నీవుకూడా ఫలానా కథ రాసిన వెధవ నా రూంమేట్ అని గొప్పలు చెప్పుకునే రోజు రాకపోదు...." అన్నాడు జగదీష్ కాలరెగరేసి.

"ఏమండీ మీ సోసుకోలు కబుర్లేనా? ఆయన సంగతి ఆలోచించరేం? ఆయన యెక్కడ దిగారో యేమిటో? యెందుకొచ్చారో? భోంచేసారో లేదో?" అంది సుమతి.

"మర్చిపోయాన్రా మధూ! యిలా తగలడ్డావేం? చెప్పవేం?"

"నువ్వు నన్ను చెప్పనిస్తేనా? ఇక్కడేదో 'ప్రభాత్ ఫాబ్రికేషన్స్'లో ఇంజనీరు పోస్టుకి అప్లైచేశాను. ఇంటర్వ్యూకి పిల్చారు........"

"రిజల్ట్ ప్లీజ్....క్విక్...." కంగారు పెట్టాడు జగదీష్.

"మామూలే. నేను ఇంజనీర్ని కాబట్టి ప్రశ్నలు జపాన్ వరిసాగు పద్ధతి దగ్గర్నుంచి నయాగరా జలపాతం ఎత్తువరకూ వెళ్ళాయి. అఫ్‌కోర్స్ భారతదేశపు గొడవ వాళ్ళకు అక్కర్లేదేమో! టి. ఏ. యిచ్చి వెళ్ళమన్నారు. తర్వాత తెలుపుతామన్నారు. నాకు నమ్మకంలేదు వస్తుందని. అదంతా ఫార్సు." అని పెదవి చప్పరించాడు మాధవ్.

"దోన్ట్ వర్రీ బ్రదర్! ఇంకా ఏమిటో

అనుకున్నాను. అందుకేనా శోకమూర్తిలా కూర్చున్నావు. నిన్ను నేను దూరంగా చాలా సేపు గమనించాను."

చుట్టు ప్రక్కల అంత ఆనందంపర్చుకుంటే ఒక్కడే అలా కూర్చునేవాడు.... నా మధుగాడే అనుకున్నాను. అది సరే గాని లగేజెక్కడ?"

"పెట్టె ఒక్కటే. యూనివర్సిటీ హాస్టల్లో వుంది మా కజిన్ దగ్గిర."

"నో - నో. అది మా యింట్లోనే వుండాలి. పద తీసుకొద్దాం. సుమీ! నేను యూనివర్సిటీకి వెళ్ళి యీ వెధవగాడి గాడిద బరువు మోసుకొస్తాను. నువ్వు నడుస్తుండు."

"ఒరేయ్! ఎక్కరా" అని స్కూటరు స్టార్ట్ చేశాడు జగదీష్.

* * *

భోజనాలు అయినతర్వాత స్నేహితులిద్దరు డాబామీద పడకలేసారు.

ఎదురుగా సముద్రం సన్నగా హోరు పెడుతుంది. దూరంగా ఓడలలోని లైట్లు మిణుకు మిణుకు మంటున్నాయి.

'నేనూ పెద్దపట్టణాల జాబితాలో చేరిపోయాను సుమా!' అన్నట్లు వింత కాంతులతో చుట్టూ వెలిగిపోతూంది విశాఖపట్టణం!

ముభావంగా ముడుచుకుని పడుకున్నాడు మాధవ్.

"ఏరా మౌనమునీ! మాట్లాడవేంరా? యిన్నాళ్ళ తర్వాత కల్సుకున్నాం కదా. కొంపతీసి వీడెక్కడ తగిలాడ్రా బోరేశ్వ్రావు అనుకుంటున్నావా? ఏమిటాలోచిస్తున్నావు?"

"కాదురా. చదువుకున్నప్పుడు కన్న కలలకీ వాస్తవానికీ యెంత తేడాయో ఆలోచిస్తున్నాను. జీవితంలో నేనేమి సాధించానో నా కర్థం కావడంలేదు" అని నిట్టూర్చాడు మాధవ్.

"ఏదేమిట్రా! ఒక్కసారిగా అలా అనేశావు. నీ వొచ్చింది ఇంజనీర్ పోస్టు ఇంటర్వ్యూకా లేక పెసిమిస్ట్ పోస్ట్‌కా? అసలు వచ్చినప్పట్నుంచి చూస్తున్నాను. నీకేమొచ్చిందిరా?"

"లేదురా ఒకోసారి నా కలా అనిపిస్తుంది. మనసంతా వెలితిగా వుంటుంది. నా గురించి నేను తలచుకుంటుంటే."

"ఒరేయ్ మధూ! ఒకటి చెప్పనా. ఎపుడో ఒకపుడు అసంతృప్తి అనేది ప్రతివాడికి తళుక్కుమనకపోదు. దాన్ని మొదట్లోనే తుంచేయాలి. లేకపోతే మనసంతా ఆక్రమించి మనిషి జీవితాన్ని నరకం చేస్తుంది. నిలువునా దహించివేస్తుంది.

"సంతృప్తి అనేది లేకపోతే జీవితంలో ఎంత ఎత్తుకు వెళ్ళినా సుఖం, సంతోషమనేవి అందవు!"

"అంటే నీ ఉద్దేశం యిప్పుడున్న దానితో సంతోషపడి గోళ్ళు గిల్లుకుంటూ కూర్చోమంటావా?"

"అని నే ననను. దొరికిన అవకాశాల్ని పట్టుకొని పైకి పాకడానికి ప్రయత్నించు. ప్రయత్నాలు ఫలించకపోతే ఉన్నచోటే తృప్తిని వెదుక్కో.

జీవితం పూలబాటని నేననను. కాని కావాలని ముళ్ళను మాత్రం దార్లో పరుచుకోవద్దంటున్నాను.

మనలో బలహీనత ఒకటుంది. మనకు లేనివేమిటో లెక్క కడతాం. కాని వున్నవాటిని జమకట్టుకోం!

సగం నీళ్ళున్న గ్లాసుని చూసి నిరాశావాది అంటాడు, గ్లాసు సగం ఖాళీ అని. అదే ఆశావాది అంటాడు గ్లాసు సగం నిండిందని!

అదంతా చూసేవాడిలోనే తేడా! నా దృష్టిలో నీవు చాలా అదృష్టవంతుడివి బ్రదర్. ప్రేమించి పెళ్ళిచేసుకున్న పెళ్లాం. ముద్దుగా యిద్దరు పిల్లలు. ఆరొందల ఉద్యోగం.

నీవు చెల్లే నాణానివి. ఎక్కడికి వెళ్లినా చెల్లిపోతున్నావు. చెల్లనిది నాలాగ వూళ్ళోనే వుండిపోతుంది!

అయినా నీలో నైరాశ్యం యింతగా యెందుకు జీర్ణించుకుందో అర్థంగావడం లేదు."

కొంచెంసేపు యెవ్వరూ మాట్లాడలేదు.

"ఆదికాదురా జగదీష్...... ఒరేయ్ జగం... విన్నేరా!........" సమాధానం లేదు.

"నిద్రపోయుంటాడు, మాట్లాడుతూ మాట్లాడుతూ నిద్రపోతాడు" అని కొంచెం పైకే అన్నాడు మాధవ్.

"అవునండి. మా ఆయనకు నా పిలుపు కంటె ఆవిడగారి పిలుపంటేనే త్వరగా పలుకుతారు" అంది అప్పుడే పైకి వచ్చిన మమత.

"ఎవరండావిడ?"

"ఇంకెవరు? ఇనపగజ్జెల తల్లి. నిద్రాదేవత!"

" 'స్లీపింగ్ పిల్స్' వేసుకుంటేనేగాని నిద్ర పట్టక చస్తున్నారీ జనం. చీకూచింతా లేదు. అదృష్టవంతుడమ్మా."

"ఏమి అదృష్టమో ఏమిటోనండి. సంవత్సరం నుంచి రోడ్లు సర్వేచేస్తున్నారు. ఆ బట్టలు వుతకలేక నే చస్తున్నా"

"అదెలా అమ్మా?" అన్నాడు మాధవ్.

"ఆయన స్వంతంగా 'ఫాబ్రికేషన్స్ ఫాక్టరీ' పెట్టిన సంగతి మీకు తెల్సుకదా. కొంత ప్రభుత్వమిచ్చినా, తెచ్చిన పెట్టుబడికి వడ్డీ కట్టలేకపోయారు. అది అలా మూతపడింది.

షిప్ యార్డ్‌లో చిన్నచిన్న కాంట్రాక్టులు కొంతకాలం చేసారు. సంవత్సరం నుంచి అదీలేదు.

అపుడపుడు కూడబెట్టుకున్నది ఇపుడు మమ్మల్ని నెట్టుకొస్తుంది.

వచ్చినపని మర్చిపోయి అనవసరంగా లెక్చరిస్తున్నాను. ఈ సంవత్సరం 'మహిళా

# Heating up?

V. Vemuri, Pleasanton, CA

The other day I received a bowl of *chakkera pongali* after it was warmed up in a microwave oven. I placed a spoonful of it in my mouth and promptly jumped out of my seat as it seared my palate. The problem with microwave ovens, I am sure you will agree, is that they are unpredictable. Try warming up a cup of water, you end up proving the adage, "a watched pot never boils."

What is the problem? There is nothing wrong either with us or with the microwaves. The problem is in the items we heat. You see, some things take longer to heat up than others. Why this is so is not really known; even if it is known, it is hard to explain without throwing mouth-twisting words like quantum mechanics or molecular dynamics. The fact of the matter is that the heating speeds of things is entirely arbitrary; there is not much of a rule or rhyme.

Having admitted to that, let me assure you that we do know something though. (1) The more stuff there is, the longer it takes to heat. (2) The higher the *specific heat* of a substance, the harder it is to heat. The reason it takes so long to heat water is because it has just about the highest specific heat of any substance found on this planet Earth. That is why it takes so long to heat water, be it the water in your cup in the microwave oven, in the pot over the stove, or the water in your pool. It is much easier to heat oil and raise it to a much higher temperature than boiling water. (3) Things that are compact (dense) heat up much faster. No wonder my *chakkera pongali* got so hot so fast.

Finally, a couple of mystery factors. One mystery surrounds the molecular structure of water. Water molecules are arranged so nicely that they allow microwaves to go right through. That is, the molecules are agitated the least as microwaves go through them. Remember, what we think of as heat is nothing but agitated state of molecules in a substance. It is very much like our anger; when we are angry, we are agitated. The second mystery factor is due to "runaway heating," or "nonlinear effects," as scientists prefer to call it. Simply, this means that some things heat up faster the hotter they get. That is why some plastic containers are not "microwave safe." They "run" into your food if you do not watch out.

# ధనుర్మాస వ్రతం

ధనుర్మాసవ్రతాన్ని మార్గశీర్షవ్రతం, స్నానవ్రతం అనికూడ అంటారు. ఈ వ్రతంలో చేయవలసినది తెల్లవారుజామున స్నానం. ఇది అత్యంతప్రధానమైనది. ముప్పదిరోజులుసాగే ఈ వ్రతంలో అను దినం తెల్లవారేసరికల్లా స్నానంతోపాటు పూజ, పాశురపఠనం, నివేదన పూర్తి కావాలి. అతిసాధారణమైన ఈ వ్రతంవల్ల అసాధారణ మైనఫలాన్ని పొందవచ్చును. ఈ ధనుర్మాస వ్రతాన్ని, శ్రీగోదాదేవి చేసి, మనకు తరగని నిధిగా అందించినది.

శ్రీ గోదాదేవి అయోనిజ. జనకచక్ర వర్తికి యజ్ఞవాటికలో సీతాదేవివలె విష్ణు చిత్తులకు తులసివనంలో లభించిన కారణ జన్మురాలు. పెరియాళ్వారు, భట్టనాథులు అనే నామాంతరాలుగల ఈ విష్ణుచిత్తులు శ్రీవిల్లిపుత్తూరులో వెలసిన వటపత్రశాయికి మాలాసేవాకారుడు. మాలాకారుని బిడ్డ కనుక ఈమెయు మాలయే (కోదై) అని పిలువ బడినది. కోదై 'గోదా' అని వ్యవ హారం.

గోదాదేవినే ఆండాళు అంటారు. తాను ధరించి యిచ్చిన పుష్పమాలికాపాశంతో భగవంతుని తనవాడ్నిగా చేసుకొనిన భక్త జనశిఖామణి ఈమె. తాను ఇచ్చిన మాలి కను నిర్మాల్యంగా దేవుడు స్వీకరించడం వల్ల ఈమెకు "ఆముక్తమాల్యద" "చూడి కొడుత్తనాచ్చియార్" అనే పేర్లు ప్రసిద్ధాలైనవి.

ఆండాళు తన అభీష్టసిద్ధికి మార్గశీర్ష స్నానరూపమైన ఒక వ్రతాన్ని ఆచరించి, దానిని తరువాతివారికి ప్రబంధరూపంగా అందించిన భక్తిరస నిర్భరమైన అమృత కలశమే "తిరుప్పావు" 'శ్రీ వ్రదమైన వ్రత' మని దీని కర్థం. ఆ శ్రీ ఐహలౌకికం, పార లౌకికం" ఈ రెండూను.ఈ తిరుప్పావు ముప్పది పాటల (పాశురముల) భక్తిప్రణవ మైన వ్రతం.

పూర్వం గోపికలు శ్రీకృష్ణుని పొందు టకై గావించిన కాత్యాయనీ వ్రతం గోదా దేవి వ్రతానికి ఆలంబనమైనది. శ్రీవిల్లి పుత్తూరును నందవ్రజంగా, వటపత్రశాయి ఆలయాన్ని నందగోపుని భవనంగా, తన తోడి చెలులను గోపికలనుగా, వారిలో తాను కూడ ఒక గోపికగా తన్మయయై, వటపత్ర శాయిని శ్రీకృష్ణునిగా భావించి, ఈ వ్రత మాచరించి, శాశ్వత శ్రీకృష్ణసమాగమసౌఖ్య మందిన ఆండాళు శ్రీ వైష్ణవవనంలో తులసి మొక్కవలె అగ్రగణ్యయైనది.

అఖండమైన భావనాప్రకర్షతో ఈ వ్రత మొనరించి సాక్షాత్తు శ్రీకృష్ణునే తనభర్తగా పొందిన మహాభాగ్యవతీ భాగవతలలామ ఆండాళు.

ఈ వ్రతం ముప్పదిరోజులు మూడు దశల్లో సాగుతుంది. మొదటి అయిదు పాటలలోను వ్రతస్వరూపం, జ్ఞానరూప మైన దాని ఉపోద్ఘాతం; తరువాతి పది పాటలలో ఆయా ఇళ్ళల్లో ఉన్న గోపికలను మేల్కొలిపి తమతో కలుపుకొని సాగడం! మిగిలిన పాటలలో నందుని, యశోదను,



నీలాదేవిని, బలరాముని, కృష్ణుని మేల్కొల్పి శ్రీకృష్ణునితో తమ కోర్కెలను విన్నవించి, వానితో చేరడం ఇవి ఈ వ్రతంలో దశలు.

పైకి మాత్రం కేవలం పాటలుగా గోచ రించే ఈ 'తిరుప్పావు'లో అంతర్ని గూఢంగా భక్తితత్త్వం పొంగులువారి ప్రవహిస్తుంది. అతిసామాన్యులకు సహితం ఆచరణసాధ్యమై సర్వకామితార్థదాయక మైన వ్రతమిది. కట్టు, బొట్టు, రుచి, శుచి, ఇవేమీ తెలియని గోపికలు ఈవ్రతంచేసి కృష్ణుడ్ని సాధించారు. లౌకికంగా వర్షం కురిసి పాడిపంటలు కుప్పతిప్పలై నంద వ్రజం సిరిసంపదలతో తులతూగింది.

"మాసానాం మార్గశీర్షోఽహమ్." ని గీతాచార్యోక్తి. మార్గశీర్ష మనగా శ్రేష్ఠమగు ఉపాయం. భగవంతుని పొందుటకు కర్మ జ్ఞాన భక్తులు ఉపాయములు కావనియు, అవి భగవంతుని అనుగ్రహాన్ని మనపై ప్రసరింప జేయడానికి మాత్రమే ఉపక రిస్తాయి అనీ, సర్వశ్రేష్ఠమైన మార్గం ఆ భగవంతుడే అనీ తెలియజేయడానికి ఇది మార్గశీర్షవ్రతమైనది. ఆ మాసంలో తెల్లవారుజామున బ్రాహ్మీముహూర్తమున స్నానం సత్త్వగుణం రేకులు విచ్చేకాలం తెల్లవారుజాము - భగవదనుభూతికి అత్యం తం యోగ్యమైన తరుణం. ఇక వాచికంగా, కాయికంగా, మానసికంగా సకల వ్యాపా రములు భగవదర్పితములై ఉండడమే. ఇందు గోపికలు తొలిగా కాంక్షించిన వరం చివరి కాంక్షితం నిరంతరం భగవంతుని కూడి ఉండడం.

ఇట్లా భక్తి జ్ఞానదీపకళికలైన మన వ్యాఖ్యాతలీ తిరుప్పావులోని నిగూఢ రత్నాల నెన్నింటినో వెలికి తీశారు.

"ఎత్తైక్కు మేళేళు పిఱక్కుమ్ ఉన్దన్నో
డుత్తోమే యావో మునక్కే
నామాళ్ శెయ్‌వోమ్
మత్తైనజ్కామజ్గళ్ మత్తు"
— తిరు॥ ౨౦॥

"ఏనాటికి, ఏడేడు జన్మలకు నీతో వీడ రాని బంధుత్వం కలవారమే కావాలి. మాకు మరి ఏ కోర్కెలూ లేకుండా చేయి" — అని పరాత్పరుని ప్రార్థించడమే ఈ వ్రత సారాంశం. ఇది వేదసారం. ఉపనిషత్సా రం, రామాయణసారం, భాగవతసారం. తరచి తరచి ఈ పాశురాలలోని ప్రత్యక్షర పరమార్థాన్ని విశదపరచిన వ్యాఖ్యాతలు, ఆండాళు తల్లి భక్తులందరకు ఎంత సౌలభ్య మైన, ఎంత మహత్తరమైన వ్రతాన్ని అనుగ్రహించి పాటలుగా కట్టినదో అని ఆనందాశ్రువులు రాలుస్తారు.

తిరుప్పావు ద్రావిడగ్రంథం. అందుచేత తెలుగువారికి మరీ దగ్గరైనది. అయినా ఈ వ్రతాన్ని ఆచరించడానికి వర్ణాశ్రమ వయోలింగ భేదాలులేవు. ఇది చేయడానికి ఒక్కటే అధికారం ఉండాలి. అది ఈ వ్రతం చేయాలనే కోరిక.

ఈ వ్రతం చేయలేక పోయినా ముప్పై పాశురాలు విడువక భక్తిమీర చదువుకొనినా ఎల్లరకు సద్యః సత్ఫలితాలు కన్పిస్తాయి.

"పాతకంగళ్ తీర్కుమ్
పరమనడి కాట్టుమ్,
వేదమనైతుక్కుమ్ విత్తాగుమ్"

సకల పాతకములను తీర్చు వ్రత మిది. భగవంతుని పదపంకజములను దర్శింప చేసే వ్రత మిది. సకల వేదసారభూతమై అతిదుర్లభములైన విషయాలు పరమ సుగ మములుగా చేయబడి గణనకెక్కిన వ్రత మిది.

[ఈ వ్యాసరచనకు శ్రీమాన్ శ్రీభాష్యం అప్పలాచార్యులుగారు 'తిరుప్పావు' కు వ్రాసిన ఆంధ్ర వివరణ బృహద్గ్రంథము చాల ఉపకరించినది. వారికి నా కృతజ్ఞతా వందనములు.]

— డా॥ తెలువర్తి రాజగోపాలాచార్యులు

## పెసిమిస్ట్ (- ముగింపు)

సంవత్సరం'గా ప్రపంచమంతటా ప్రక టించారు. మీరేమీ అనుకోకూడదు. ఆడ వాళ్ళు యేంచేసినా యీ సంవత్సరంలో - మంచినీళ్ళక్కడ పెడుతున్నానని" గబగబా మెట్లుదిగి వెళ్ళిపోయింది సుమతి.

కాప్పేపు మెదడు మొద్దుబారిపోయింది మాధవ్‌కు.

* * *

మర్నాడు—

తొమ్మిదయింది—

"ఒరేయ్ మధూ! తొందరగా తెమ లరా. టాటానగర్ ఎక్స్‌ప్రెస్ రైమవు తుంది. నీ లేటు చూస్తుంటే కొంపతీసి నా కొంపలోనే తిష్ఠవేసేటట్టున్నావు." అని తొందరపెట్టి, స్కూటర్‌మీద స్టేషన్లో దింపాడు మాధవ్‌ని జగదీష్.

"ఒరేయ్ జగదీష్! ఒక్కటడగనా?"

"వెధవ, నువ్వేగనుక అల్లుడివైతే ఒక్కటే అడగమనేవాడివి. కాని స్నేహి తుడివి. ఒక్కటేమిటి వెయ్యి అడుగు" అన్నాడు జగదీష్ నవ్వుతూ.

"ఒరేయ్! నీవు యెలా వుండగల్గు తున్నావురా యిలా!"

"ఒరేయ్ మధూ! అటు చూడరా. వాడలా సంతోషంగా, ఉల్లాసంగా వుండగా లేంది నీకూ నాకూ యేం రోగంరా!" జగదీష్ చూడమన్న వైపు చూసాడు మాధవ్—

గుడ్డివాడు!

కాలొకటి లేదు!

తుంట చెయ్యి!

పక్కన చిన్నపిల్ల. సంతోషంతో పాటలు పాడుతూ ముష్టి అడుగుతున్నాడు. మధ్యమధ్యన పిల్లచెవిలో యేవో చెప్పి పకపకా నవ్వుతున్నాడు.

అంతే—

వడివడిగా అడుగులు వేసుకుంటూ కనీసం 'వస్తాన్రా' అని కూడా చెప్పకుండా లోపలికి వెళ్ళిపోతున్న మాధవ్ వంక విస్తు పోయి చూస్తున్నాడు జగదీష్! ★

దేశసౌభాగ్యం మన చేతుల్లో వుంది. మనం చేయవలసిం దల్లా అనవసరపు ఆలోచనలు మాని క్రమశిక్షణతో, కార్య దీక్షతో మన పని మనం చేసు కోవడం.

ఒక ధర్మకర్త ఎండోమెంట్స్ ఇనస్పెక్టరు ఇల్లు వెదుకుతూ, దారిలో ఒక వ్యక్తిని యిలా అడిగాడు:

'ఏమండీ గుళ్ళమీద ఇనస్పెక్టర్ ఇల్లు ఎక్కడో మీకు తెలుసా?'

'గుళ్ళమీద ఉండేది ఇనస్పెక్టరు కాదయ్యా!... పావురాలు.'

# పెళ్ళి ఫోటోలు

సీయస్సీ మురళి, Claremont, CA

కన్య బస్సు సీట్లో రెండ్రోజుల క్రితమూ యిలాగే కోరీ నుండి యింటికి పోతూ.... అప్పటి ఆలోచనలలో ఈమనిషి లేడు. ఈరోజొచ్చి దొంగాట ఆడుతున్నాడు.మొఖం గుర్తుకు రావడం లేదు. జుట్టు ఉంగరాలు. తలపైనుంచి చూస్తే జుట్టుకింద చర్మం తెల్లగా కనబడ్డం గుర్తుంది. ఫరవాలేదు అందగాడిలాగానే గుర్తున్నాడు.

మొన్న యిలాగే, కన్యగానే సీట్లో. ఈరోజు శ్రీమతి కన్యగా అదే సీట్లో కూర్చున్నట్లుంది. అదే బస్సేమోకూడాను.అవును అదే కండక్టరు. అదే డ్రయివరు. పదేళ్ళుగా అదేబస్సులో వెళ్తూవస్తుంది.

మొఖం గుర్తు రాదేం చెప్మా. విమానం ఎక్కేందుకు వెళ్ళేముందు చెయ్యి పట్టుకొని నొక్కేడు. ఏమన్నాడో కూడా గుర్తురావడం లేదు. తనేమంది? ఏమో. వీడ్కోలు చెప్పడానికొచ్చిన జనం హడావిడి. వాళ్ళవాళ్ళు తనవాళ్ళు ఒక్కొక్కళ్ళని పలకరించి వెళ్ళొస్తానంటే, వెళ్ళొస్తానంటూ చివరికి తన దగ్గిరకొచ్చాడు. ఏమన్నాడు? నవ్వినట్లు గుర్తుంది. చెయ్యినొక్కడం గుర్తుంది. అంతమంది అలా గుడి కట్టకపోతే ఏం చేసేవాడో? ఓ నాలుగు మాటలు చెప్పకొనే వాళ్ళేమో.

అబ్బాయి కుటుంబం మంచిదేనే తల్లీ. అందరూ అక్కడే ఉంటున్నారుట. ఇతను న్యూయార్కు లో పనిచేస్తున్నాడుట. నరసింహంగారని మీనాన్నగారి స్నేహితుడు వాషింగ్టన్ లో ఉంటారు తెలుసుగా, ఆయనకి ఫోను చేసి అబ్బాయి వాళ్ళిచ్చిన వివరాలు అవి ఆయనకి చెప్తే, ఆయిన దర్యాప్తుచేసి అన్నీ సరిగ్గానే ఉన్నాయన్నారుట. వాళ్ళ తాత తల్లి తండ్రి ఎప్పుడో నిడదవోలులో ప్లీడరీ చేసేకాలంలో మీనాన్నగారి బాబాయి ఒకాయనకు తెల్సుట. తర్వాతర్వాత ఒకొక్కళ్ళే అన్నదమ్ములు పిల్లలు అందరూ అక్కడికెళ్ళి స్థిరపడి పోయారుట. ఇతను ఆఖరి వాడుట. బాదరాబందీ లేదు. అమ్మ పెళ్ళికొడుకువైపు సేల్సుకబుర్లన్నీ గడగడా చెప్పేస్తుంటే కిమ్మనకుండా వింది కన్య.

'నీ మనస్సులో ఎవరన్నా ఉంటే చెప్పు... మీ నాన్నగారు అడగమన్నారు.'

నా మనస్సులోనా .. కన్య తన మనస్సు వెతుక్కుంది. తనతోపాటే మెడిసిన్ చదివే వాళ్ళల్లో నలుగురబ్బాయిలు చనువుగా ఉండేవారు. ఎవ్వరినీ తను మనస్సులోకి రానీలేదు. వాళ్ళు తన మనస్సకి అర్జీలు పారేసుకోలేదు. నామనస్సు ఖాళీగానే ఉందే అమ్మా అంది. తల్లి నవ్వింది. ఓసారి నెత్తిమీద మొట్టికాయ వేసీవెయ్యనట్లు వేసి రెండువేళ్ళమధ్య బుగ్గగిల్లింది.

'అమ్మా నాన్న లవ్‌చేసి పెళ్ళిచేసుకొన్నారట. ఇద్దరూ ఒకే కాలేజి లో చదివారట. తనూ కాలేజికి వెళ్ళినా, ఏమిటో మరి ఆ దారమ్మట పోలేదు. ఇంక ఆర్నెల్లలో నువ్వు డాక్టరువైపోతావు. ఇంక పెళ్ళికాగాల్సిన పని లేదు కదా అందమ్మ. కన్యకి తల్లి లాజిక్కుని తప్పు పట్టాల్సిన అవసరం తోచలేదు. అయితే మరి రేపోస్తారు వాళ్ళు. పొద్దున్న ఒకళ్ళకొకళ్ళు నచ్చితే రేపు రాత్రి ఒంటి గంటకు ఒక ముహూర్తం ఉందట. అబ్బాయి మళ్ళీ ఎల్లుండి పొద్దున్న ఎనిమిది గంటలకు వెళ్ళిపోవాలట. వెళ్తే రెండేళ్ళ వరకు రాట్ట. వచ్చి నెలరోజులయ్యిందట. ఎన్నో సంబంధాలుచూసినా ఒక్కటీ కుదరలేదట. తల్లీ తను ఇద్దరే వచ్చారట. బాబయ్య, పిన్నీ పీటలమీద కూర్చుంటార్ట. ఈ సంబంధం కుదరకపోతే యిహ వెళ్ళి పోవడమేనంటున్నారు.'

'పొద్దున్న చూస్కోవడం ఎలా కుదుర్తుందమ్మా. నాకు రేప్పొద్దున్న పరీక్ష, మూడు గంటల వరకు ఇంటికే రాను.'

'పొద్దున్నే ఆరుగంటలకొక్కసారి చూసుకోవచ్చుకదే.'

ఆరుగంటల నుంచి ఆరున్నరదాకా చూపులన్నారు. తల్లి కన్యను చూసింది. కన్య తల్లిని చూసింది. అతను తనని, నాన్నగారిని, అమ్మని, మధ్యలో ఉన్న టేబులుమీద పడి ఉన్న న్యూస్‌పేపర్ని, గోడని, గోడమీద బల్లిని చూసాడు. అమ్మ అతన్ని ఇడ్లీలు తిని కాఫీతాగమంది. నాన్నగారు అతన్ని ఎక్కడుంటారని, ఏంచేస్తున్నారని, ఎక్కడ చదువుకొన్నారని అడిగారు. పదేళ్ళ కిందట న్యూయార్కు వెళ్ళినప్పుడు చేసిన పన్లు, చూసినచోట్లు గురించి మాట్లాడుకొన్నారు. అతను ఏదో TRW అనే కంపెనీ లో పనిచేస్తున్నాడుట. నాన్నగారు అతనికెంతవస్తుందని అడిగారు. అతను నవ్వి ఊరుకున్నాడు. వాళ్ళమ్మగారు మావాడు మొన్ననే చిన్నఇల్లు ఒకటి కొనుక్కున్నాడని, కారు పదేళ్ళగా తోలుతున్నాడని, ఈమధ్యనే కొత్తకారు కొనుక్కున్నాడని చెప్పడం, దాంతోపాటు ఆవిడ తీసుకొచ్చిన ఆల్బంలో అతనికారుని చూపించిన బొమ్మా, ఇంటిని చూపించినబొమ్మా, ఇంటిముందు వాళ్ళకుటుంబం అందరూ కల్సి తీయించుకున్న బొమ్మా, వాళ్ళ పెరట్లో బాస్కెట్ బాల్ ఆడుతుండగా, వాళ్ళ లాస్ వేగాస్ వెళ్ళినప్పుడు, నయాగరా జలపాతంకి వెళ్ళినప్పుడు, టొరెంటో వెళ్ళినప్పుడు, నప్పుడు, చిన్నప్పుడు అతను పుట్టింరోజుకి నెత్తిమీదేదో చిన్న కాగితంకాపులు పెట్టుకుని అందరూ కలిసి తీయించుకున్న ఫోటోలనీ అందర్నీ చూపిస్తూంటే అమ్మా నాన్నా వాళ్ళమ్మా చాలా కలివిడిగా మాట్లాడుకోవడం జరిగిపోయింది. అతను అడపా దడపా తనకేసిచూడ్డం, తను అతనికేసిచూడ్డం, కాఫీకప్పు అతను కింద పెట్టేంతలో తను అందుకుని లోపలకి తీసుకెళ్ళడం, ఇలాంటివి తప్పితే అతను

'పెళ్ళంటే మీ ఉద్దేశ్యం ఏమిటి' అని తన్నడగడంగానీ, 'పెళ్ళాం ఎలాఉండాలని మీరనుకుంటున్నారు' అని తనతన్ని అడగడంగానీ జరగలేదు.

అరగంటన్నదల్లా గంటసేపు చూపులుజరిగాయి. తను హడావిడిగా పరీక్షకెళ్ళిపోయింది. మధ్యాహ్నం యింటికెళ్ళేసరికి అమ్మానాన్నగారూ, వాళ్ళ తరఫున ఒక పెద్దాయన కూర్చునిఉన్నారు. తను లోపలికెళ్ళగానే అమ్మ లోపలికొచ్చి,

'వాళ్ళకి నువ్వు నచ్చావుటే..'

'నచ్చానా .. ఎందుకో...'

'ఎందుకేమిటి నీ మొహం నువ్వు బంగారుతల్లివి కనుక' నవ్వుతూ మా అమ్మ 'నీ కతను నచ్చాడా' అంది.

'చూసినంతమట్టుకు నచ్చాడు. చూడనివిషయం గురించి చెప్పలేను.'

'బాగుంది తెలివి. నచ్చడం అనేది జీవితకాలంలో తెలియాల్సిన విషయం. మేం వాకాబు చేసినంతమటుకు కుటుంబంమంచిది. అబ్బాయి అమెరికాలోనే ఉన్నా మన సాంప్రదాయాన్ని కాదనడట. నువ్వు సుఖంగాఉండడం మాకు కావల్సింది. నువ్వా డాక్టరువి. అక్కడ డాక్టర్లు సంపాదనలో వెనక్కి చూసుకోనక్కర్లేదట. అతను ఆ కంపెనీలో సిస్టమ్సు మేనేజరట. బాగానే వస్తుందని అనుకోవాలి....'

'మీకు బాగా నచ్చితే అలాగే కానీండమ్మా'. పొద్దున్న ఆరుగంటలకి చూపులు, సరిగ్గా 21 గంటలతరవాత కన్య శ్రీమతి అయ్యింది.

తను కన్యా, శ్రీమతా అనుకుంది కన్య. కుమారి కన్య శ్రీమతి కన్య అయింది. కానీ తనకు గుర్తున్నంత వరకు శ్రీమతి అయినట్లు లేదు. పొద్దున్నే లేవడం, నిద్రమొహంతోనే ఎయిర్‌పోర్టు, తను కూడా బొంబే వెళితే బాగుండేదనుకొంది. కానీ తనకు మళ్ళీ ఆరోజు ఇంకో పరీక్ష, అతను పోనీ పరీక్షమానేసి రమ్మనలేదు. పరీక్ష రాయికపోతే మరో ఆరునెలలవరకు హౌస్‌సర్జన్‌గిరీ మొదలుకాదు.

'అతను వెళ్ళగానే నీకు కాగితాలు పంపుతానన్నాడమ్మా. రెండేళ్ళ

దాటకుండా నువ్వు అక్కడ ఉంటావని మీ అత్తగారు పదిసార్లు చెప్పింది.'

రెండేళ్ళు. ఆవిషయం అంతవరకు తనకెందుకు తెలియదు. ఎవ్వరూ చెప్పలేదు. తనూ అడగలేదు. అయినా తనకు అమెరికావెళ్ళిన డాక్టర్లు నలుగురైదుగురు తెలుసు. ఈవిషయం ఎందుకో ఎప్పుడూ ఎవరినీ అడగలేదు.

బస్సు కోఠీ బస్టాపు లో వచ్చిఆగింది.

కన్య బస్సు దిగి ఫొటోస్టూడియోవైపు వెళ్ళింది. స్టూడియోలోకి వెళ్ళి తన పేరు చెప్పి, వాడిచ్చిన ఫొటోల సంచులురెండు తన హేండుబ్యాగ్‌లో పెట్టుకొని డబ్బులిచ్చి గబగబా బయటికొచ్చి మళ్ళీ బస్టాపు చేరింది. సంచిలో ఉన్న ఫొటోలు బరువుగా అనిపించాయి. స్టుడియోలో తీసిచూడడానికి కొంచెం మొహమాటంగా అనిపించింది. బస్టాండులో జనం. పైకితీస్తే అందరూ తన్ని వింతగా చూస్తారేమో!. బస్సువస్తే మొత్తానికి ఎక్కి లోపలపడింది. సీటుకూడా దొరికింది. సీట్లో కూర్చున్నాక ఫొటోలు చూద్దామా అని అనిపించింది. కానీ చుట్టూవున్న కళ్ళన్నీ అప్పటికే గుచ్చుకుంటున్నాయి. ఫొటోలు తీసి చూసిందంటే అందరిముందు తన జీవితాన్ని న్యూసుపేపరులాగ విప్పేసినట్టయిపోతుందని మనసులోనే ఆత్రాన్ని నొక్కిపట్టింది.

అమెరికా అనే దేశం ఉందని కన్యకు తెలుసు. చాలాకాలంగానే తెలుసు. చిన్నప్పుడు జాగ్రఫీ పాఠాల్లో చదివింది. న్యూస్ పేపర్లలో చూస్తూనేఉంది. అప్పుడప్పుడు ఇంగ్లీషుసినిమాలలో అమెరికాలో కార్లు, రోడ్లు, ఇళ్ళు, అక్కడి అమ్మాయిలూ, అబ్బాయిలూ, గన్నులూ అన్నీ చూస్తోంది.

కొన్నాళ్ళ తరవాత తనుకూడా ఆదేశం వెళిపోతుందన్న ఆలోచన అప్పుడే మెదటసారిగా కలిగింది.

డాక్టరు చదువు చదువుతూ తనకి జబ్బులగురించి సంపాదించిన విజ్ఞానం తప్పితే మరో ఆలోచనే ఎప్పుడూ పట్టించుకోలేదు. ఏదన్నా విన్నా, చదివినా కూడా అక్కడికక్కడే ఆ సమాచారాన్ని మరపు అనే అగాధంలోకి తోసేసేది.

అమెరికాలో ఎలాఉంటుందో? అతను తనూ మాట్లాడుకోనుకూడా మాట్లాడుకోకుండా విడిపోయారు. అతను. అతను అనగానే పేరు, మొఖం గుర్తురాదే. మొఖం ఎలాఉంటుంది. కళ్ళుమూసుకొని మనసులోకి దృష్టికేంద్రీకరించింది జ్ఞాపకం తెచ్చుకోబోయింది. ఎంతసేపూ ఉంగరాల జుత్తు, దాంట్లోంచి కనిపించిన మాడూ తప్ప ఇంకేమీ గుర్తుకురావటంలేదు. కనుముక్కుతీరూ, నోరూ, మనిషి. ఆ రోజు కట్టుకున్న చొక్కారంగూ, మాట్లాడే పద్ధతి, కంఠస్వరం ఏమీ గుర్తుకురావటంలేదు. లక్ష్మణుడు సీతాదేవి పాదంతప్పితే చూడలేదని కథలోవింది. తను అతని జుట్టు, మాడు తప్పితే చూడకపోవడంకూడా అలాగే ఉంది.

అక్కడ వెళ్ళేక తను ఎలాఉండాలో, ఏంచెయ్యాలో, పరీక్షలేవో పాసవ్వాలని తన స్నేహితుల ద్వారా తెలుసు. కారు నడిపించాలని వాళ్ళే చెప్పారు. కారు నడిపించడం అంటే తనకి అస్సలు ఊహేలేదు. ఎప్పుడూ భయపడేది. సీట్లో కూర్చుంటే బానెట్‌తప్ప ఇంకేమీ కనిపించదు తనకి. మరి కారు ఎలా నడిపిస్తారో? చక్రాల క్రింద ఏవన్నా పడిపోతే. కన్య నవ్వుకుంది. కొన్ని లక్షలమంది కార్లు నడుపిస్తున్నారు. తనూ నడిపించొచ్చు. ఆ చక్రం ముందు కూర్చుంటే అదే వస్తుంది.

మనదేశంనుండి బోల్డుమంది డాక్టర్లు వెళ్ళేర్ర. వాళ్ళందరూ చేసినట్లే తనూ చేస్తుంది. తన స్నేహితురాళ్ళు చూపించిన ఫోటోల్లో చూసింది.- మనవాళ్ళు కొందరు అక్కడకెళ్ళిన వెంటనే జుట్లు కత్తిరించుకుంటార్ట. ఆమాటకొస్తే కొందరు యిక్కడా కత్తిరించు కుంటున్నారు. తనేం చెయ్యాలి. కత్తిరించుకోవాలా వద్దా. చూద్దాంలే. అతనేం అంటాడో. అతను...అతని పేరు కన్నా. కన్నా అని వాళ్ళమ్మ పిలవడం గుర్తుంది. కన్నా అంటే కృష్ణుడా. కృష్ణారావా, కృష్ణమూర్తా.. రావు కాకపోతే బావుండును. తనకు చిన్నప్పటినుండి రావు అంటే నచ్చేది కాదు. అస్సలు కృష్ణుడు కాదనుకుంటాను.

కన్యకు జ్ఞాపకం వచ్చింది. బస్సులోంచి బయటకు చూస్తుంటే కనకదుర్గ అనే పేరు కనబడింది ఏదో బోర్డుమీద. అతని పేరు కనక్‌సాయి. వాళ్ళింటి పేరేంటో. తను మళ్ళీ యింటిపేరు మార్చుకోవాలి. కన్య కనక్‌సాయి. ఛ! ఏం బాలేదు. ఏంటో కనక్‌సాయి అంటే కసాయి అన్నట్టుంది. కన్య సాయి... కన్య కనక్.... తనింటిపేరే ఉంచేసుకుంటే. తనింటిపేరు సూరి. కన్య సూరి. ఇదివరకెప్పుడూ యిలా పిలిపించుకోలేదు. రాసుకోలేదు. తనపేరు సూరి కన్యామణి. దాన్ని మార్చి సూరి ఎమ్. కన్య అని రాసుకుంటే? కానీ, అతనేం అనుకొంటాడో. వాళ్ళింటి పేరు ఏవిటి? తనెంత మెద్దు. పెళ్ళంటే ఎంత పెద్దఅడుగు. ఇలాంటి అడుగు తను ఎంత అనాలోచితంగా వేసేసింది. పూర్తి అపరిచయస్తుడితో జీవితం కలిపి వేయించుకుంది. అందరు మాత్రం చేసేదేమిటి? మనదేశంలో అంతేగా! అయినా తనూ డాక్టరు. చదువుకుంది. తనలాంటివాళ్ళు అలా చెయ్యకూడదని వాదించేవాళ్ళు తనకి బోల్డుమంది తెలుసు. కాని తనే... ఆ విషయంలో ఏ అభిప్రాయం ఏర్పరచుకోలేదు. అమ్మావాళ్ళు వాళ్ళది మంచి కుటుంబం అన్నారుగా. అతనూ అనాకారికాదు. కనక్ మంచివాళ్లాగే ఉన్నాడు. అతనికి మాత్రం తను అపరిచయస్తురాలు కాదూ? అతనూ తనలాగే తనపేరు గుర్తుకు తెచ్చుకోడానికి తికమకపడుతున్నాడో ఏమో? నా పేరు సూరి కన్యా మణి... మీ పేరు కనక్ సాయి. I am your wife. You are my husband...

బాగుంది సంభాషణ. వెరివెరీ గుడ్. అవును వాళ్ళింటిపేరు మద్ది. మద్ది ఏవిటో చద్దిలా వుంది. ఎక్కడనుంచొస్తాయో ఈ యింటిపేర్లు. కన్య ఎమ్. మద్ది. మద్ది కన్యామణి. మద్ది ఎమ్. కన్య. మద్దిని మణిని ఎమ్‌లో దాచి కన్య అని పిలిపించుకొంటే బాగుంటుంది కాబోలు. డాక్టర్ మద్ది, డాక్టర్ మద్ది అని తన్ని పిలుస్తారు కాబోలు. కన్య నవ్వుకుంది. పొట్టి జుట్టు. ఓ స్కర్ట్, బ్లౌజు వేసుకుని, ఓ తెల్లకోటు వేస్కుని. మెడచుట్టూ నాగులాగా చుట్టుకున్న స్టెత్ రొమ్ముకు తగుల్తుంటే డాక్టర్ మద్ది ఎవర్తోటో ఇంగ్లీషులో మాట్లాడుతూ, తెల్లగా, నీటుగా ఉన్న ఓ హాస్పిటల్ కారిడార్లో గబగబా నడుస్తోంది. మొన్నటివరకూ లేని ప్రపంచం కన్య మనసులోకి చొచ్చుకొస్తోంది. ఎలా ఉంటుందో ఏమిటో....

కన్య బస్టాపు వచ్చింది. హేండు బేగ్ గుండెలకి హత్తుకొని జనం మధ్యనుండి తోసుకుంటూ కిందికి దిగింది. దిగి ఇంటివేపు నడక ప్రారంభించింది....

అతను అక్కడకు వెళ్ళకముందే మద్రాసు కన్సులేట్ లో ఆ పేపర్లు సబ్‌మిట్ చేస్తే బావుండేది. అందరూ అలాగే చేస్తార్ట. తనకేమో పరీక్ష అడ్డం వచ్చింది. అతనికేమో మరోరోజు ఉండే అవకాశం లేకపాయ. పేపర్లు ఎప్పుడొస్తాయో....

పోయిన 15 ఏళ్ళుగా తనీ దారినే నడుస్తోంది బస్టాపుకి ఇంటికీ మధ్య. స్కూలుకెళ్ళినప్పుడూ అదే దారి. ఇప్పుడు మెడికల్ కాలేజీకి అదేదారి....

ఏదన్నా లైబ్రరీకి వెళ్ళి అమెరికా మీద ఓ రెండు పుస్తకాలు తెచ్చుకుంటే. ఇంతకుముందెప్పుడూ తను అమెరికామేపుకూడా సరిగ్గా పట్టించుకోలేదు. అసలక్కడ ఎలాఉంటుందో ఏమిటో?...

కన్య ఇల్లు చేరింది. గబగబా తను చదువుకునే టేబిల్ దగ్గరకెళ్ళి...తలుపు వారగా వేసి కూర్చుంది. అమ్మ లోపలెక్కడో ఉ ట్టుంది. తను రావడం గమనించినట్టులేదు. గబగబా సంచీలో ఫొటోలున్న కవర్లు రెండూ తీసి, టేబిల్ మీద గుమ్మరించింది. ఒక్కటొక్కటే సి ఆత్రంగా... ప్రక్కన పెట్టింది. ఒక్క ఫోటోకూడా సరిగ్గాలేదు. చీకట ఉండడమో, ఎర్ర గా కమ్ముకుపోయో, లేకపోతే లీలగా మసక మస ఉండడమో... పురోహితుడి వీపో ఏదో కాస్తంత కనబడ్డమో తప్పితే, కన పెళ్ళిఫొటోలన్నీ పాడయిపోయాయి. మబ్బయి పోయాయి.

కన్య మెహంమీద చేతులుకప్పుకుని, కుర్చీకి వీపాన్చి ట్టార్చింది.

శ్రీమతి కన్యకు కనక్‌సాయి మెహం జ్ఞాపకం రాలేదు ఎంత ప్రయత్నించినా!.....రంగు చిమ్మినట్టున్న ముఖాలు లేని గోలు మాత్రం వెక్కిరిస్తూ ఎదురుగా చెదిరి పడున్నాయ్.

## IBM Compatible Computers

For Home, School or Business



### Prices for typical configurations

| | 386SX/25MHz | 386/33MHz (64k cache) | 486/33MHz (64k cache) |
|---|---|---|---|
| RAM | 2MB | 4MB | 4MB |
| Floppy Drive | 1.2 or 1.44MB | 1.2 & 1.44MB | 1.2 & 1.44MB |
| Hard Drive | 40MB | 120MB | 120MB |
| Color VGA Mon. | 640X480 | 1024X768 | 1024X768 |
| VGA Card | 16 bit | 16bit/1MB | 16bit/1MB |
| Keyboard | 101 Key | 101 Key | 101 Key |
| I/O Ports | 2SP, 1PP | 2SP, 1PP | 2SP, 1PP |
| PRICE | $995 | $1550 | $1899 |

DOS 5.0, Windows 3.0, And Mouse - Add $100

Call for other configurations; other brand names - AST, Compaq, Toshiba: Desktops and Laptops

VLM Computer Electronics
10 Park Place, Morristown, NJ 07960
(201) 267-3268, (800) 338-3268
FAX (201) 539-8032

## *Investment Management*

**Ram Kolluri, CFP*** offers:

- Preservation of capital & excellent returns
- Two decades of experience
- References of many satisfied customers

**1-800-637-9955**

**Individual Asset Planning Corporation**
Financial Planning & Investment Advisors
103 Carnegie Center, Suite 100
Princeton, NJ 08540

* *A principal of IAPC*

## సాంస్కృతిక పోటీలు

డెలవేర్ వేలీ తెలుగు సమితి ఆధ్వర్యంలో మార్చి, 1993 లో ఉగాది సందర్భంగా ఉత్తర అమెరికా సాంస్కృతిక పోటీలు నిర్వహించబడును.

1) నాటిక 2) జానపద నృత్యం

<u>బహుమతులు:</u> నాటికల్లో నటుడు, నటి, హాస్య నటుడు, కేరెక్టర్ నటుడు డివిజన్లలో ప్రథమ, ద్వితీయ బహుమతులు. యివి కాక నాటిక మొత్తానికి, ప్రథమ, ద్వితీయ బహుమతులు. నృత్యాల్లో ఒకరు గానీ, గ్రూపు గానీ పాల్గొన వచ్చు. రెండు డివిజన్లలోనూ ప్రథమ, ద్వితీయ బహుమతులు.

<u>షరతులు:</u> 1) నాటిక 40 నిముషములకు మించరాదు. 2) PA సిస్టం, స్టేజి లైట్లు, స్పాటు లైట్లు యివ్వబడును. 3) పోటీలలో పాల్గొనే వారందరికీ ఆతిథ్యం ఏర్పాటులు జరుపబడును. 4) ప్రవేశ రుసుము లేదు. 5) పోటీలలో పాల్గొన దలచిన వారు జనవరి 31, 1993 లోగా రిజిస్టరు చేసుకోవలెను.

వివరములకు కోటపాటి సాంబశివ రావు (215) 822-9629 లేదా ఆనంద్ కూచిభొట్ల (215) 622-6060 వద్ద సంప్రదించండి.


## Livingston Pediatrics

(Limited to infants children & adolescents)

**RAMALAKSHMI YERRAMILLI M.D.**

By Appointment

345 Livingston Ave.
New Brunswick
NJ 08901
(908) 246-7171

85 Brunswick Wood Dr.
East Brunswick
NJ 08816
(908) 238-6644

**Weekend and Evening Hours Available**


## దయను చూపవేరా

<u>మోహన</u> ఆదితాళము

దయను చూపవేరా....నీ
దర్శనమీవేరా....నీ
దరిని చేర్చవేరా?.... /దయను/

నా స్థితి జూచీ నా మనసెరిగీ /దయను/

అంతటనుంటివె అన్నిటనుంటివె
అంతటి కన్నిటి కావల నుంటివ?
ఎంత వెదకినా కనరావేమీ?
పంతమ? నాపై ఒకింత నీ /దయను/

నామము రూపము గుణములు వర్ణము
లేనే లేవటగా!....ఓ బాబా...
నిన్నెటు పోల్తునురా....బాబా... /దయను/

నిన్నే నమ్మితి నీ స్మరణే మది
పాహి పాహి నీ చరణమె శరణము
పరమదయానిధీ! పతితోద్ధారా!
పోతన, త్యాగన, గోపన బ్రోచిన /దయను/

—మంత్రవాది శ్రీరామమూర్తి
*Edison, NJ*


# KAMALA

*Food & Spices of Asia*

251 FRENCH STREET (ROUTE 27)
NEW BRUNSWICK, NJ 08901

**(908) 246 - 8262**
**Y.S. MURTHY**

* Full line of Indo-Pak & West Indies Groceries
* Jewelry, Semi-Precious Stones, Crystals
* Full range of video movies in Telugu, Hindi, Tamil, Malayalam, Kannada and Bengali
* Fresh Vegetables on Tuesdays & Fridays

****************************************************

**Please bring this AD and get 10% of your bill donated to a temple of your choice.**

****************************************************

**Open Seven Days A Week**
**Rain or Shine**
**9:00 AM to 8.30 PM**

UPS Shipped on Mail Orders

## VIDEOTECH INTERNATIONAL

**19 RUTGERS LANE**
**PARSIPPANY, NJ 07054**
**201-882-2829 FAX 201-575-4482**

*COMPUTERIZED*
*DIGITAL VIDEO CONVERSION*
*NTSC TO PAL, PAL TO NTSC*
*OR TO ANY INTERNATIONAL VIDEO FORMAT.*

*YOUR SOURCE TAPE*
*MAY BE IN ANY OF THE FOLLOWING FORMATS*
*VHS, SUPER-VHS,VIDEO 8, SUPER VHS-C.*

*COMMERCIAL DUPLICATION WILL BE UNDERTAKEN.*

*CALL FOR COMPETITIVE PRICES.*

## JYOTHI SILKS & JEWELS

**19 RUTGERS LANE**
**PARSIPPANY, NJ 07054**
**201-882-2829 FAX 201-575-4482**

*IMPORTERS AND DIRECT MARKETEERS OF*
*PURE KANCHIPURAM SILK SAREES,*
*FINE CREPE SILK SAREES &*
*JADES & RICE PEARLS*
*22K GOLD JEWELRY.*

**EVERY SAREE IS ONE OF ITS KIND.**

## ALSO

WE TAKE ORDERS FOR CUSTOM MADE
**22K GOLD JEWELRY**
PURE SILVER ARTICLES, SILVER IDOLS & COINS
AS PER THE MODELS AVAILABLE WITH US OR
AS PER YOUR MODELS.

**SPECIAL PRICES FOR**
RELIGIOUS ORGANIZATIONS AND MARRIAGE PURCHASE.


**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**
(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
P. O. Box 11104, New Brunswick, NJ 08906.
తెలుగు కళా సమితి

Telugu Fine Arts Society

## MEMBERSHIP APPLICATION FORM

19___(New/Renewal)

MEMBER: ____________ Last ____________ First
(Dr./Mr./Mrs./Ms.)

SPOUSE: ____________ Last ____________ First
(Dr./Mr./Mrs./Ms.)

____________ Maiden Name

CHILDREN/: DATE OF BIRTH ____________ ____________
____________ ____________

ADDRESS: ____________ No. Street
____________ City State/Zip Code

PHONE: ____________ Home ____________ Office

OCCUPATION: ____________ Member's ____________ Spouse's

I do not have any objection to publish my name/spouse's name/ children's names/chilrdren's ages/dates of birth/address/phone number/my occupation/spouse's occupation/ in TFAS annual directory. (PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

SIGNATURE:____________________ DATE:__________

==========================================

MEMBERSHIP: ( ) LIFE $150 ( ) FAMILY $25/YR
( ) SINGLE $20/YR ( ) STUDENT $15/YR

==========================================

**Please make checks to TELUGU FINE ARTS SOCIETY and mail along with duly completed application form to:**
**TFAS, P.O. BOX 11104, NEW BRUNSWICK, NJ 08906.**

------------------------------------------

Children of the members automatically becomes members of the TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.

Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society by THIRD CLASS BULK MAIL. The US Postal Authorities told us that it normally takes one to three weeks to deliver. We cannot afford to send it by First Class Mail as it costs $0.98 per issue. **The Post Office will not redirect the Third Class Mail unless specific instructions are given to the mail person.** When the magazine is returned to TFAS, it is charged $0.30 - $0.45 for each such returned issue. **Therefore it is imperative on the part of the members to send in their CHANGES IN ADDRESSES.** Telugu Jyothi is the only Telugu Magazine published in the United States and distributed nationally to all members since 1984 without fail. Please help us to help you.

*******************************************

Change in Address:
Name:____________________
Address:____________________

City/State/Zip Code____________________
____________________

**MATRIMONIALS..DECEMBER 1992**

**F92104603:** South Indian Brahmin parents invite correspondence from Doctor/PhD for their daughter lawyer, 27 yrs, 5'4"

**F92104703:** Telugu Brahmin parents invite alliance from Brahmin boy with professional edn from US for their 22 yr old US raised engr. daughter. Interests include outdoor sports and performing arts.

**F92114802:** From Telugu Brahmin Professional Boys, non-Srivatsa for sister, fair, slim, good looking, 5'1", 24 yr. Dentist. Enquiries to Dr. Lalitha N. Kothuri, 655 S. Fair Oaks Av. #J113, Sunnyvale,CA 94086.

**F92124901:** Sister seeks alliance from Andhra Brahmin boys,US/India for sister, 28 yrs. M.Com., ICWAI in India. Pl.Cl.(908) 422-9136 or w.t. Lakshmi Mallela,322 Willowbrook Dr. No. Brunswick, NJ 08902.

**F92125001:**By parents for their daughter, aged 25, 5-5½", slim & beautiful, doing Ph.D. in microbiology in the US. Telugu Doctors and engineers US/India w.r.t following address.

******************************

Address for Correspondence: 1 Woodlake Drive, Piscataway, NJ 08854. When responding to this address please send us the particulars of the respondent to be sent to the advertiser. **Please note that TFAS, TJ or any of its members are not responsible for any consequences arising out of this column.**

******************************

For members of TFAS of good standing (for their immediate family like brothers, sisters daughters and sons) the matrimonial ad appears three consecutive times free of charge. If they would like to continue the ad for three times in a batch a written request has to be made. This is only to avoid repetition for a longer period of time. For non-members, the ad donation is $5 per insert. **We request the members not to insert on behalf of not-immediate family members. Please request them to become members.**

******************************

**Coding: 1st ltr. M or F. Next two digits: Month in which the ad appeared first. Next two digits: Serial Number, Next digit: No. of times appeared.**

******************************


Dr. Vijaya Radhakrishna, M.D., F.A.A.P.
announces with pleasure
the association of
Dr. Subramanyam Ganti, M.D., F.A.A.P.
in her Pediatric Practice
on July 6th, 1992

155 Stelton Rd.
Piscataway, NJ 08854
(908) 752-8442

Williamsburg Commons
Aver Court Bldg. 8B
East Brunswick, NJ 08816
(908) 390-7552






and no investment opportunities such as these, for NRIs.

Bank of Baroda offers you various investment opportunities with HIGH RETURNS and SECURITY.

FCNR Accounts
1. Deposit can be kept in currency of your choice i.e. US $, UK £, DM, Jap ¥
2. Deposit will be free from fluctuations in the rate of exchange.

NRE Accounts
1. Interest rate up to p.a. for deposits depending upon the period of deposit.
2. Various schemes available to suit individual needs.

• 'Loan/Overdraft facility can be availed of • Tax benefits available • No ceiling on investment amount • Deposit/Interest fully repatriable.

Bank of Baroda also offers portfolio management services to enable NRI's to make investments in India.

For further details please contact:
Bank of Baroda

## PREMIUM AUTO INC.

865 Georges Road
North Brunswick, NJ 08902
Phone: (908) 220-0812

Special Sale

Oil Change: $9.99
Brakes: $59.95 for two
Drum or Disc Brakes

**Come in for Other Specials**

**Y. Anjaneyulu (Mel)**
**Proprietor**

Corals, Pearls, Jade, Crystals
Turquoise and Costume Jewelry
AT DISCOUNT PRICES

## *NEETHA CORALS*

IMPORTER

Call: Neeta Acharya
34-36, 70th Street
Jackson Hts. NY 11372

* 4 Blocks from Sam & Raj
* 2 Miles from Hindu Temple via Northern Boulevard
* Open 7 days by appointment
* Mail Orders Welcomed

**(718) 779-2947**

తెలుగు వారికి ప్రత్యేకంగా
తెలుగులోనే సంప్రదింపులు

## TASNEEM, M.D.,

PEDIATRICS

Infants, Children and Adolescents

**Office Hours By Appointment**

**136-30 Sanford Avenue, Suite B**
**Flushing, NY 11355**

**(718) 358-3100**

### IBMకంప్యూటర్లో అందమైన తెలుగులిపి సాఫ్ట్‌వేర్

ఆరు సంపత్సరములు నిర్విరామంగా పరిశోధన సలిపి తెలుగులో, సర్వాంగసుందరంగా, మనోజ్ఞంగా, మనోహరంగా హైదరాబా–దులోని విజన్ లాబ్స్ వారు ఈ సాఫ్ట్‌వేర్‌ను సృష్టించారు. అమెరికాతెలుగువారి అవసరాలను దృష్టిలో ఉంచుకొని, అందరికీ అందుబాటులో ఉండేవిధంగా దీన్ని రూపొందించారు. *English and Telugu scripts could be simultaneously composed. Other languages like Tamil, Malayalam, Bengali, Hindi, Marathi, Kannada, Gujarathi are also available. This gives a tremendous opportunity to teach Telugu to your offspring.*

*Two versions :*

**Vision Personal:** **$149**
**Vision Professional:** **$499**

శ్రీ కిడాంబి రఘునాథ్, 1 ఉడ్‌లేక్ డ్రైవ్, పిస్కాటవే, న్యూ జెర్సీ, 08854 లేక
Phone: (908) 463-0876, Fax: (908) 463-1221

విజన్ లాబ్స్, 2 ఫ్లోర్, 4 మోతీలాల్ నెహ్రూ నగర్, బేగంపేట్ మైన్ రోడ్, హైదరాబాదు – 500 016
Phone: (842) 848084, Fax: (842) 845228
Attn: Vision Labs.

# Egg on her face cures a bad case of acne

Dear Ann Landers: In 1969, I started my first year as a university student. Soon after, I developed a severe case of acne, and I am sure stress had a lot to do with it. I went to three doctors and spent hundreds of dollars on medicine that did not work.

The summer of 1970, I went to lunch with a friend at the World Bank in Washington, D.C., and while in the ladies' room, a beautiful East Indian woman wearing a sari gave me a smile. When I responded, she touched my face and said, "Oh, no. Red ugly spots on pretty face. You fix with egg yolk." I said, "Are you serious? Do you think it would really help?"

She replied, "Yes, you put raw egg yolk on face and let dry for 10 minutes, then wash off. Do every day for one month and spots go away. You do again two times in every month for three months and again if trouble starts."

I was unconvinced but thanked her anyway. That night I decided I had very little to lose since the acne was terrible and nothing else had worked. Well, Ann, that woman knew what she was talking about. Since then, I've told several friends about the egg-yolk cure and the success rate has been phenomenal. Please tell your readers. They'll be forever grateful.—Silky Skin in Washington

*Dear Silky: I faxed your letter to Dr. Mary Ellen Brademas, a superb dermatologist in New York, and this is her response:*

For many years, topical applications of Vitamin A have been prescribed by physicians as a treatment for acne. Because egg yolks are an excellent source of Vitamin A, it is not surprising that raw egg yolks improve acne lesions. It is interesting that the writer's lesions appeared after periods of stress. Stress can make acne worse and can also worsen other conditions such as ulcers and psoriasis.

In any case, sometimes there is a simple scientific basis for success in home remedies.

* * *

# నారాయణుడి కోరిక

మా నారాయణ చాలా తెలివి కలవాడు. బుర్ర కలవాడు. పైసా పెట్టుబడి లేకుండా నెలకు కనీసం పదిహేనొందలు సంపాదించగల దిట్ట.

వాడి బుర్రనిండా అద్భుతమైన ఆలోచనలే. అటువంటి నారాయణ ఈ మధ్య అన్యమనస్కంగా వుంటున్నాడు. కారణం తెలియలేదు. 'వాడి కమీషన్ వ్యాపారం ఏమైనా దెబ్బతిందా?' అనే ఆలోచనా మాకు రాకపోలేదు. కారణమేమంటే పైసా అయినా ప్రోఫిట్ లేందే ఏ పనీ చేయడు మా నారాయణ. ఉదాహరణకి - "సినిమాకు రెండు టిక్కెట్లు కావాలి తెచ్చిపెట్టగలవా నారాయణా" అంటే అలాగేనని డబ్బు తీసుకొని సైకిలు వేసుకొని వెళ్ళిపోతాడు. టిక్కెట్లు ఎంత కష్టమయినా తెస్తాడు. కానీ మనం ఇచ్చిన డబ్బులకు లెక్కలో అతని కమీషన్ రానుపోను రిక్షా రూపాన వుంటుంది. "సైకిల్ తీసుకెళ్ళావ్?" అని అడిగితే "పంచరయ్యింది. షాపులో ఇచ్చి వచ్చేటప్పుడు తెచ్చుకున్నాను. నడిచివెళ్తే సినిమా టిక్కెట్లు రావు కదా!" అంటాడు. మనం "అద్దె సైకిల్ మీద వెళ్ళచ్చు కదా!" అని అడిగామనుకోండి. దానికి అరగంట ఉపన్యాసమిస్తాడు. "పీక్ అవర్‌లో అద్దె సైకిల్స్ ఎట్లా దొరుకుతాయను కొంటారు ... అయినా ఇంత నమ్మకం లేకపోతే టిక్కెట్లు తెమ్మన కూడదు ..." ఇలా ... ఇలా ... మనకు మనం పశ్చాత్తాపం చెందేటట్లు చేస్తాడు. అతనికి డబ్బు ఇచ్చి, కమీషనిచ్చి తిరిగి పశ్చాత్తాపం పొందే గుండె ధైర్యం మాకు లేదు. అతనికి డబ్బులిచ్చేటప్పుడు కమీషన్ ఏ రూపాన వుంటుందో కూడా కొన్ని కొన్ని సందర్భాలలో మేం పట్టుకోలేక పోయాం. అంతటి అఖండుడికి వచ్చిన 'మానసిక వ్యథ' ఏమిటబ్బా!?!

అదేమంటే - అతను రోజూ సైకిల్, రిక్షా, కారు, బస్సు, రైలు వీటి మీద ప్రయాణాలు చేస్తుంటాడు కమీషన్ల వేటకై. అదే అతని వ్యాపారం మరి. అటువంటి ప్రయాణాలు చేసే సందర్భాలలో అతని 'రసికత'ను ప్రదర్శిస్తుంటాడు. అందమైన ఆడవాళ్ళ పక్కన చేరి పోజు కొట్టడం, లుక్స్ ఇవ్వడం, బాగా రష్‌గా వుంటే ఆనుకొని నిలబడ్డం ... ఇలాంటి చిన్న చిన్న గొప్ప గొప్ప పనులు చేస్తుంటాడు. ఇటువంటి సందర్భాలలో అతను కొన్ని కొన్ని చిన్న చిన్న ఛాన్సులు కూడా ఎవైల్ చేసుకొన్నాడు. తృప్తి పడ్డాడు కూడా. కానీ, ఈమధ్య అనవసరంగా 'రిక్షావాళ్ళ' మీద కారాలు మిరియాలు నూరుతున్నాడు. వాళ్ళు రాస్కెల్స్, ఇడియట్స్, రోగ్స్ ఇలా అతనికి వచ్చిన బూతు సహస్రనామార్చన రిక్షావాళ్ళ మీద అర్పించాడు. అందుకే - నేనంటే కాస్త గౌరవం చూపిస్తాడు కాబట్టీ, లేదా నటిస్తాడు కాబట్టి "ఏం! నారాయణా! ఏం జరిగింది! ఎందుకు రిక్షావాళ్ళ మీద అలా... విరుచుకు పడ్తున్నావ్? అసలేం జరిగింది. చెప్పు చెప్పు ..." అని అడిగా.

దానికి నారాయణ ఇచ్చిన సమాధానం — "రిక్షావాడి అదృష్టమేమని చెప్పను! ఎప్పుడైతే మన స్త్రీ జాతి వాడి సీటు మీద కూర్చోవడం మొదలెట్టిందో ... వాడు ... వాడు ... పొందే ఆనందం ఇంతా అంతా కాదు. మనకి అడుగడుక్కీ గోతులు వుండే రోడ్లు తప్ప లేని రోడ్లు వస్తే కనపడవు కదా! ఇంక - వాడి అదృష్టమేమని చెప్పను గురూగారూ!" అన్నాడు.

వింటున్న మా అందరికీ అతని జవాబుతో తల కాయలు తిరిగాయి. "వాళ్ళకు లేని బాధ నీ కెందుకోయ్?" అన్నాను. "వాళ్ళకు బాధలేకపోవచ్చు, కాని వాడికి ఆనందమున్నది కదా?" అన్నాడు. "మరీ అంత శాడిస్ట్‌గా మాట్లాడకు. వాడికి ఆనందం వుంటే వుండనీ! వాళ్ళిద్దరికీ లేని చింత నీ కెందుకు నారాయణా!" అంటే -

"నేను ఇన్ని సంవత్సరాలుగా ఇంత కాలం ఎన్ని వేల కిలోమీటర్లు ప్రయాణం చేశాను. కానీ, నాకు వాడు పొందే ఆనందం దొరక లేదు. అటువంటి ఛాన్సు నా ప్రయాణాల్లో దొరకలేదు. దొరకదు. అందుకే ... నా వీక్‌నెస్‌కు ఒకటే మార్గముంది ... అది నా కోరిక కూడా!" అన్నాడు.

మేమంతా "ఏమా కోరిక?" అన్నాం.

"రిక్షా తొక్కడం!" అన్నాడు.

"ఈ ఊర్లో నీకంతా తెలుసు కదా! ఎట్లా తొక్కుతావ్?" అని అడిగాం చాలా ఆశ్చర్యం నుంచి తేరుకొని.

"మారు వేషంలో —" అనేసి సీరియస్‌గా వెళ్ళిపోయాడు. తర్వాత కొన్నాళ్ళకి కన్పడ్డాడు. చాలా ఆనందంగా వున్నాడు మరి. అతను అతని కోరిక కోసం రిక్షా తొక్కుతుంటే మరి అతని కమీషన్ రిక్షా ఎక్కే ఆడవారి డబ్బులా?

—ప్రసాద్రావ్

## కొన్ని చిట్కాలు

1. పంచదార పాకం కాగేటప్పుడు ఒక స్పూను పాలు పోస్తే, పంచదారలోని దుమ్ము, దూసరా ఒకచోటికి చేరుతాయి. స్పూనుతో తీసివేయవచ్చు.
2. వంటయింటి వాసనలు పోవాలంటే వెడల్పాటి మూకుడులో గ్లాసుడు నీళ్ళలో కాసింత వెనిగర్ వేసి పదినిముషాలు ఆవిర్లు వచ్చేలా మరగిస్తే సరి.
3. చింతపండు, మామిడికాయ, టొమేటోలాంటి పులుపు పదార్థాలు, ఉప్పు ఉడికేపదార్థాలను గట్టిపరచి ఉడకడం ఆలస్యం చేస్తాయి కాబట్టి, ఉడికేముందే కాకుండా, దింపేముందు కలపాలి.
4. ఫ్రిజ్‌లో కూరలు వండడానికి బయటకు తీసినప్పుడు బయట కాసేపు ఉంచాలి. అలాగే, సాంబారూ, చారూ, కూరలూ అవసరం అయినంత బయటకు తీసి వేడిచేసుకోండి. అంతా వేడిచేయనక్కరలేదు.
5. బిస్కట్ల డబ్బా అడుగున చిన్న బ్లాటింగ్ పేపరుముక్క వుంచితే మెత్తబడిపోవు.
6. వాడిన టీ ఆకులు జిడ్డు పాత్రలు కడగటానికి పనికివస్తాయి. గులాబీకి అవి మంచి టానిక్.
7. మెత్తపడ్డ టొమేటో కోయడం కష్టం. నిముషంపాటు చల్లటినీళ్ళలో వేస్తే గట్టిపడిపోతాయి.
8. రోజంతా పాదాలపై గడిపేవారికి, పాదాల నొప్పులు తగ్గాలంటే వేడినీళ్ళల్లో ఉప్పువేసి ఐదునిముషాలు పాదాలు ముంచి ఉంచాలి. బొటనవేలును వీలైనంతవరకు ప్రక్కగావంచి పది సెకండ్లేనా వుంచాలి.

(ఇంకా పై నెలలో) మూలం: రామలక్ష్మి, 'వనిత' సౌజన్యంతో

సేకరణ: శ్రీమతి ఏ. శ్రీలక్ష్మి, Union, NJ

# NEW YORK'S NEWEST LANDMARK

## ARE YOU MOVING ABROAD?
## LOOKING FOR 200 VOLTS APPLIANCES AND ELECTRONICS?

COME TO *Sam and Raj* WE ARE T.R. EXPERTS

**Big Selection of 110/220 volt appliances**
**Big Selection of Gift Items & Watches**

| | | | |
|---|---|---|---|
| T.V. | TYPEWRITERS | CARPHONES | HOUSEWARES |
| V.C.R. | TELEPHONES | CAMERA | LUGGAGES |
| CAMCORDERS | FASCIMILIES | COMPUTERS | MAJOR APPLIANCES |

The Friendly Guys

## Remember Their Names

## *SAM & RAJ*

**18 years of Experience, Reliability & Service**
**The Oldest Indian Establishment in the U.S.A.**

OPEN 7 DAYS

**37-08 74th STREET, JACKSON HEIGHTS, NEW YORK 11372**
**TEL: (718) 651-6969, (718) 466-1004, FAX: (718) 458-3771**

*Sam and Raj*

